WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 14 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 44
పేజీలు: 08 | వెల: రూ.2:00




## పదో తరగతి పరీక్షల్లో కీలకమార్పు

విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ సూచన
మార్చి 6నుంచి మార్చి 15వరక ప్రీఫైనల్
మార్చి 21నుంచి ఏప్రిల్ 4వరకు పబ్లిక్ పరీక్షలు

హైదరాబాద్,ఫిబ్రవరి13(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి వార్షిక పరీక్షల్లో కీలక మార్పు తీసుకురానున్నారు. పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్

మిగతా 2 లో..



## 19న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

కేసీఆర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు
ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించే అవకాశం

హైదరాబాద్,ఫిబ్రవరి13(సాక్ష్యం): ఈ నెల 19న భారత రాష్ట్ర సమితి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరుగనున్నది. తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్

మిగతా 2 లో..

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(సాక్ష్యం): బీజేపీ పాలిత రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చెయ్యడంతో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం నిర్ణయం తీసుకుంది.

మిగతా 3 లో..

## ఎలాన్ మస్క్‌తో ప్రధాని మోదీ భేటీ

- టెస్లా ఎంట్రీ, స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలపై చర్చ!
- పలువురు ప్రముఖులతో వరుస భేటీ
- ట్రంప్‌తో సమావేశం కానున్న ప్రధాని మోదీ
- అమెరికాలో మోదీకి ఘన స్వాగతం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(సాక్ష్యం): అమెరికా పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బిజీబిజీగా గడుపుతున్నారు. గురువారం పలువురు ప్రముఖులతో వరుసగా భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే.. ప్రధాని మోదీ .. ప్రపంచ కుబేరుడు, టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ భేటీ అయ్యారు.. ఈ బేటిలో మస్క్ తో ఆయన భార్య, ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. ప్రధాని మోదీ బస చేసిన బ్లెయిర్ హౌస్‌లో ఇరువురు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. ఎలాన్ మస్క్ భారత్‌లో టెస్లా ఎంట్రీ, స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలపై చర్చించినట్లు సమాచారం.. అంతకుముందు అమెరికా జాతీయ భద్రత సలహాదారు మైక్ వాల్జ్‌తో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. %చీూూ%తో ఫలవంతమైన సమావేశం జరిగిందని.. మైఖేల్‌వాల్జ్

మిగతా 2 లో..

"హైదరాబాద్‌తో మైక్రోసాఫ్ట్ సంస్థకు సుదీర్ఘ అనుబంధం ఉంది. మైక్రోసాఫ్ట్ విస్తరణ ద్వారా తెలంగాణలో యువతకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయి. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుంది. ఏఐ మౌలిక సదుపాయాలను మైక్రోసాఫ్ట్ కేంద్రం అభివృద్ధి చేస్తుంది."- రేవంత్ రెడ్డి, సీఎం

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే భవిష్యత్తు

## సాంకేతికరంగంలో సత్తాచాటాలి

- మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం
- హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి
- మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- హైదరాబాద్‌లో ఏఐ కేంద్రం ఏర్పాటు ఎంవోయూ
- హైదరాబాద్‌లో గూగుల్ ఏఐ కేంద్రం
- తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం
- ఏఐ హబ్‌గా మారనున్న హైదరాబాద్





హైదరాబాద్,ఫిబ్రవరి13(సాక్ష్యం): భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. హైదరాబాద్ లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం మనందరికీ గర్వకారణమన్నారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయిగా వర్ణించారు. మైక్రోసాఫ్ట్-హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందన్నారు ముఖ్యమంత్రి. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందన్నారు. మీరు హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేశారని తెలిపారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని వివరించారు. మైక్రోసాఫ్ట్ నూతన భవనం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నట్లు తెలిపారు సీఎం. ఈ భాగస్వామ్యంతో తెలంగాణలో మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉ పయోగించనున్నాయని తెలిపారు. ఈ పెట్టుబడి మా స్టార్టప్ ఎకో సిస్టమ్ బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్వర్క్ యాక్సెస్ ను

మిగతా 3 లో..

## పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి నోటీసులు

నాలుగు రోజుల్లో తమ ముందు హాజరుకావాలని వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి13(సాక్ష్యం): కోడిపందేల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొయినాబాద్ పోలీసులు గురువారం నోటీసులు ఇచ్చారు. కోడి పందాలు జరిగిన ల్యాండ్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. మొయినాబాద్ తోల్కట్ట గ్రామం సర్వే నెంబర్ 165/ఏలో ఈ ఫార్మ్‌హౌస్ ఉందని పోలీసులు తెలిపారు. నాలుగు రోజుల్లో ఆధారాలతో తమ ముందు పోచంపల్లి

మిగతా 3 లో..

# మిగులు రాష్ట్రాన్ని అప్పలకుప్పగా చేశారు

## తెలంగాణ అప్పులపై రాజ్యసభలో నిర్మల ప్రస్తావన

### తెలంగాణకు చేసిన అభివృద్ధిపై ఏకరువు పెట్టిన మంత్రి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(సాక్ష్యం): ఎపి విబజన సమయంలో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అప్పుల కుప్పగా మారిందని రాజ్యసభలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావించారు. ఏపీ విభజన సమయంలో తెలంగాణ మిగులు రాష్ట్రంగా ఉందన్నారు. కానీ ఇప్పుడు అది అప్పుల కుప్పగా తయారైందని తెలిపారు. 'నేను ఏ పార్టీని తప్పు పట్టడం లేదు. ఇందిరాగాంధీ గెలిచిన మెదక్ నియోజకవర్గంలో తొలుత రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసింది మోడీ ప్రభుత్వమేనని అన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించింది నరేంద్ర మోడీ ప్రభుత్వమే. ఎరువుల ఉత్పత్తిలో రికార్డు స్థాయిలో 12.7 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని పెంచాం అని అన్నారు. నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన ఘనత నరేంద్ర మోడీదే. అత్యద్భుతమైన పసుపు పండే ప్రాంతం నిజామాబాద్.

మిగతా 2 లో..

## వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

పార్లమెంట్ ముందుకు కొత్త ఐటీ చట్టం
నిరసన మధ్యే ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్
విపక్షాల వాకౌట్.. లోక్‌సభ మార్చి 10కి వాయిదా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(సాక్ష్యం): 'వక్ఫ్ సవరణ బిల్లు-2024'పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)

మిగతా 2 లో..



# తీర్పులకు, భేటీలకు సంబంధం ఉండదు

## వ్యవస్థల ఆధారంగానే పనితీరు ఉంటుంది

### తీర్పుల్లో రాజకీయ జోక్యాలపై మాజీ సీజేఐ ఖండన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(సాక్ష్యం): సుప్రీంకోర్టు తీర్పుల విషయంలో రాజకీయ జోక్యం ఉంటుందన్న ఆరోపణలను మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్రంగా ఖండించారు. చట్ట ప్రకారమే రాజకీయ పార్టీల నేతలకు, కార్యకర్తలకు బెయిల్ ఇచ్చామని, గతేడాది 21,300 బెయిల్ పిటిషన్లు కొట్టేశామని గుర్తుచేశారు. మెజార్టీ వ్యక్తులకు అనుకూలంగా తీర్పులు ఉ ంటాయన్న ఆరోపణలను ఆయన ఖండించారు. గణపతి పూజ సందర్భంగా తమ ఇంటికి ప్రధాని మోదీ రావడంపై మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ మరోసారి స్పందించారు. భారత న్యాయ వ్యవస్థపై ప్రజలకు అచంచలమైన విశ్వాసం ఉందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ స్పష్టం చేశారు. బీబీసీ నిర్వహించే హార్డ్ టాక్ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధి స్టీఫెన్ సకూర్ అడిగిన పలు ప్రశ్నలకు జస్టిస్ డీవై చంద్రచూడ్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. అందులో ఆర్టికల్ 370 రద్దు నుంచి ఆయన ఇంట గణేష్ చతుర్థి వేడుకల్లో

మిగతా 3 లో..




# సంపాదకీయం

## ఉచిత పథకాలపై కనువిప్పు కలిగేనా ?

ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరిక, ప్రజలకు ముఖ్యంగా రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలతో ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. లక్షల కోట్లు అప్పులు చేసి, వడ్డీలు కట్టలేక, జీతాలు చెల్లించలేక, కనీసం ఓ రోడ్డు కూడా సక్రమంగా వేయలేక చతికిల పడుతున్నాయి. దీనికితోడు ప్రభుత్వాలు కూడా దుబారా తగ్గించుకోవాలి. ఈ విషయంలో జాతీయస్థాయి చర్చ సాగాలి. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తున్నారు. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించింది. ఇది పాటిస్తారా లేదా అన్నది చూడాలి. అయితే ఇలా ఎంతకాలం ఇస్తారన్నది ప్రజలు కూడా ఆలోచన చేయాలి. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ , ఉచితంగా బస్సు ప్రయాణం.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా ప్రజలు తమను తాము రాజకీయ నాయకులకు ఓట్లుగా అమ్ముకోబడుతున్నారు. ఇది ప్రజలకు మంచిది కాదు. రాజకీయ నాయకులు ఉచిత పథకాలను నిలదీయగలగాలి. రాజ్యాంగ పరంగా ఇలాంటి వాటిపైనా ఆంక్షలు ఉండాలి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఉచిత పథకాల పందేరాన్ని ఆపాలి. సంక్షేమం పేరుతో ప్రజలను చేష్టలుడిగేలా చేయడం సరికాదు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవాలి. ప్రజలకు స్వీట్ల మాదిరి ఉచితాలను పంచిపెడుతూ పోతే ఆధునిక భారత దేశం అంధకార యుగంలోకి జారిపోతుందని గతంలో ఓమారు ప్రధాని మోడీ సెలవిచ్చారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేం అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 జూలై 16న యూపీలో బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ప్రారంభిస్తూ హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేకులు విమర్శించారు. మోడీకి సంక్షేమం పట్ల శ్రద్ధ లేదన్నారు. అయితే మోడీ ఇలా చెప్పినప్పుడు పాటించివుంటే బాగుండేది. కానీ ఆ తర్వాత ఏడాదే మధ్యప్రదేశ్‌లో లాడ్లీ బెహనా పథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని బీజేపీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథకాన్నే ప్రకటించారు. మధ్యప్రదేశ్‌లోనే కాదు, ఆ తర్వాత ప్రతి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఉచితాల మీద ఉచితాలను ప్రకటిస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందింది. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కనీవినీ ఎరుగని స్థాయిలో ఉచితాల హామీలను ప్రకటించింది. దీన్నిబట్టి చూస్తే మోడీయేనా ఉచితాలను వ్యతిరేకించింది అని ఆశ్చర్యం కలుగక మానదు. ఉచిత పథకాలు వద్దనుకున్నప్పుడు అందుకు కార్యాచరణ చేయాలి. ప్రజలను ఉచిత ఊబిలో పడకుండా చేయాలి. అభివృద్ధితో వారిని ముందుకు తీసుకుని వెళ్లాలి. ఉచిత పథకాల సంస్కృతి కారణంగా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖజానాపై విపరీతంగా భారం పడుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇది తెలిసినా ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను ప్రకటించేందుకు వెనుకాడడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 43 ఏళ్ల క్రితం ప్రారంభం అయిన కిలో రెండు రూపాయాల బియ్యం పథకాన్ని ఇప్పుడు కిలో రూపాయికే ఇవ్వడం వెనక సామాజిక ఉద్దరణ, పేదరిక నిర్మూలనకన్నా ఓట్ల బేరమే దాగివుంది. కిలో బియ్యం పథకం పెద్ద మాఫియాగా మారినా విజినరీ చంద్రబాబు చర్యలు తీసుకోవడం లేదు. ఉచితాలను సమర్థంగా అమలు చేస్తే అధికారంలోకి తప్పకుండా రాగలం అన్న నమ్మకంతో ఆమ్ ఆద్మీ పార్టీ రాజకీయ మొదలు పెట్టింది. మంచినీరు, విద్యుత్, ఆరోగ్యం, విద్య, మహిళలకు బస్సు ప్రయాణం, వృద్ధులకు తీర్థ యాత్ర.. ఇలా ప్రతి రంగంలోనూ ఉచితాలను ప్రవేశపెట్టి అమలు చేయడం ద్వారా 2013 నుంచి ఇప్పటి వరకూ ఆప్‌కు ఎన్నికల్లో తిరుగులేకుండా పోయింది. అంతకు మించి బిజెపి హామీలు ఇవ్వడంతో ఇప్పుడు ఢిల్లీలో కొట్టుకు పోయింది. ఎపిలో జగన్ సర్కార్ అన్నీ ఉచితాలే ప్రకటించింది. ప్రతిరోజూ ఏదో రూపంలో బటన్ నొక్కడమే పనిగా పెట్టుకున్నారు. అయినా ప్రజా తీర్పులో కొట్టుకు పోయారు. అయనేమీ నష్టపోలేదు. ఎపిని 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. తెలంగాణలో కెసిఆర్ కూడా దాదాపు ఇలాగే పథకాలు ప్రకటించి తనకు తిరుగులేదని నిరూపించుకున్నారు. ఆయనా కొట్టుకుపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఉచిత బస్సు మొదలు అనేక పథకాలను కొనసాగి స్తోంది. ఆదాయం వడ్డీలకే సరిపోవడం లేదని రేవంత్ ప్రభుత్వం వాపోతోంది. అయినా సమీక్షించుకునే ధైర్యం చేయడం లేదు. నగదు బదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయిత నిరుత్పాదక వ్యయం వల్ల జరిగే నష్టాలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలకు చేతినిండా పని కల్పించలేని ప్రభుత్వాల అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థకు ఎంత మేరకు నష్టం జరుగుతుందో, దాని వల్ల సమాజంలో జరిగే నష్టాలు ఎన్నో కూడా ఊహించవచ్చు. కొందరికి లభించే ఉచితాల కోసం జిఎస్టీ లాంటి పన్నుల రూపంలో మరికొందరు చెల్లించాల్సి వస్తుంది. వేలకోట్లు బ్యాంకులకు అప్పులు బాకీపడిన, విదేశాలకు పరారైన, కోట్ల రూపాయలు పన్నులు ఎగ్గొట్టిన, రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చిన సంపన్నులు మాత్రం ఈ ఉచితాలను భరించడం లేదన్నది మాత్రం వాస్తవం. ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలే తప్ప సోమరులను కాదన్న రీతిలో వ్యాఖ్యానించింది. ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా అయినా ప్రధాని మోడీ ఉచిత పథకాలకు అడ్డుకట్ట వేసేలా ముందుకు రావాలి. ఎక్కడో ఒకచోట్ దీనికి ముగింపు పలికితే మంచిది.



# మిగులు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేశారు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణకు చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం జహీరాబాద్లో పారిశ్రామిక కారిడార్ను ఏర్పాటు చేసినందుకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని ఆమె వెల్లడించారు. వరంగల్లో పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేశామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి గుర్తు చేశారు. 'సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశాం. బీబీనగర్ లో ఎయిమ్స్ ఏర్పాటు చేశాం. 2605 కిలోమీటర్ల జాతీయ రహదారులను వేశాం. భారత్ మాల కింద నాలుగు గ్రీన్ కారిడార్లు ఏర్పాటు చేశాం. 5337 కోట్ల రూపాయల బ్జడెట్ను రైల్వేల అభివృద్ధి కోసం తెలంగాణకు కేటాయించాం. ఏరుపాలెం నంబూరు మధ్య , మల్కాన్ గిరి పాండురంగాపురం మధ్య 753 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్ నిర్మించాం. ఐదు కొత్త వందేభారత్ ట్రైన్లను తెలంగాణకు ఇచ్చాం. 40 రైల్వే స్టేషన్స్ రీడెవలప్ చేసాం. పీఎం ఆవాస్ అర్బన్ కింద రెండు లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయింది. 31 లక్షల టాయిలెట్లను స్వచ్ఛ భారత్ మిషన్ కింద నిర్మించాం. జల్జీవన్ మిషన్ కింద 38 లక్షల నల్ల కనెక్షన్ ఇచ్చాం. 82 లక్షల ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను ఇచ్చాం. 199 జనఔషది కేంద్రాలను ఏర్పాటు చేశాం.' అని నిర్మాల సీతారామన్ తెలిపారు.

## వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

రూపొందించిన నివేదికను కేంద్ర ప్రభుత్వం గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టింది. జేపీసీకి చైర్మన్‌గా వ్యవహరించిన జగదంబికా పాల్, బిజెపి ఎంపీ సంజరు తదితరులు ఈ ముసాయిదా బిల్లుపై తమ నివేదికను హిందీ, ఇంగ్లీష్ భాషల్లో సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ బిల్లుపై నివేదికను రాజ్యసభ ఎంపీ మేధా కులకర్ణి సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం నెలకొంది. నివేదికపై ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. తాము సమర్పించిన డిస్సెంట్ (అసమ్మతి) నోట్‌ను తొలగించారంటూ నిరసనకు దిగారు. సభలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభను చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ 20 నిమిషాల పాటు వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ఈ నిరసనల మధ్యే ఈ నివేదికకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. కాగా, జనవరి 29న ముసాయిదా నివేదికను జెపిసి ఆమోదించిన విషయం తెలిసిందే. బీజేపీ సభ్యులు సూచించిన 14 సవరణలను కమిటీ ఆమోదించింది. అయితే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఆప్, శివసేన(యూబీటీ), ఏఐఎంఐఎంతోసహా ప్రతిపక్ష సభ్యులు సూచించిన ప్రతి మార్పును కమిటీ తిరస్కరించింది. ఈ సవరణలతో వక్ఫ్‌బోర్డులలో ముస్లిమేతరులు కూడా సభ్యులుగా ఉంటారు. ఈ బిల్లుపై ముస్లింలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టి త్వరితగతిన ఆమోదింపజేసుకుంది. ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) నూతన బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల మధ్యే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు బిల్లును తీసుకుని వచ్చారు. అయితే విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుకు నిరసనగా వాకౌట్ చేయడం గమనార్హం. అనంతరం కాసేపటికే లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు. ఈ చట్టాన్ని సమీక్షించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. చట్ట సమీక్షకు 22 ప్రత్యేక సబ్ కమిటీలనూ ఏర్పాటు చేశారు. మొత్తం మీద కొత్త చట్టం సమీక్ష నిమిత్తం 6500 సలహాలను ఆదాయ పన్ను విభాగం అందుకుంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, కొత్త బిల్లు తీసుకొచ్చారు. మొన్నటి బడ్జెట్‌లో కూడా ఆదాయపు పన్న విషయంలో సరళీకరణ చేపట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా కొట్ట ఐటి చట్టానికి ఇటీవలే కేబినేట్ ఆమోదించింది. దానికి చట్టబద్ధత కల్పించేందుకు పార్లమెంటు ముందుకు తీసుకుని వచ్చారు.

## ఎలాన్ మస్క్‌తో ప్రధాని మోదీ భేటీ



మొదటిపేజీ తరువాయి..

ఎల్లప్పుడూ భారతదేశానికి గొప్ప స్నేహితుడంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. రక్షణ, సాంకేతికత, భద్రత.. భారతదేశం–యుఎస్ఎ సంబంధాలలో ముఖ్యమైన ఈ అంశాలపై తాము అద్భుతమైన చర్చలు జరిపామన్నారు. %ూ×%, సెమీకండక్టర్లు, అంతరిక్షం, మరిన్ని రంగాలలో సహకారానికి బలమైన అవకాశం ఉందని ప్రధాని ఎక్స్ లో షేర్ చేశారు. అయితే ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాణిజ్య యుద్ధం ప్రారంభించారు. తన మన తేడా లేకుండా దాదాపు అన్ని దేశాలను సుంకాలతో బెదిరిస్తున్నారు. చైనా ఉత్పత్తులపై 10 శాతం అదనపు సుంకాలు విధించినట్లే.. అమెరికాలో దిగుమతి అయ్యే స్టీల్, అల్యూమినియంపై 25 శాతం సుంకాలు విధించారు. భారత్ కూడా అమెరికాకు అల్యూమినియం, స్టీల్ ఎగుమతి చేస్తోంది కాబట్టి.. ఈ సుంకాల ప్రభావం భారత్‌పై కూడా ఉంటుందని మాజీ దౌత్యవేత్తలు అభిప్రాయపడుతున్నారు. అలాగే, ఇరాన్‌లోని చాబహార్ పోర్టుపై అమెరికా విధించిన ఆంక్షల ప్రస్తావన కూడా మోదీ–ట్రంప్ మధ్య చర్చల్లో జరుగుతుందని భావిస్తున్నారు. "స్టీల్, అల్యూమినియం దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకాలు విధించారు. భారత్ కూడా ఈ రెండు వస్తువులను అమెరికాకు ఎగుమతి చేస్తోంది. అలాగే, ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు చాబహార్ పోర్టుపై ఆంక్షలు విధించడం భారత్‌కు ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. మధ్యఆసియా, అఫ్గానిస్థాన్‌తో భారత్‌కు కనెక్టివిటీ కల్పించడంలో చాబహార్ పోర్టు కీలక పాత్ర పోషిస్తుంది. ఈ అంశాలు మోదీ–ట్రంప్ మధ్య చర్చల్లో భాగమవుతాయని నేను భావిస్తున్నాను." అని మాజీ దౌత్యవేత్త అనిల్ త్రిగుణాయత్ అభిప్రాయపడ్డారు. భారత్–అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు ఈ సమావేశంలో ప్రధాన అంశంగా ఉండనున్నాయి. గతంలో, అమెరికా ఉత్పత్తులపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ట్రంప్ ఆరోపించారు. అయితే, మోదీ అమెరికా పర్యటనకు వెళ్లే ముందే అమెరికా నుంచి దిగుమతి అయ్యే లగ్జరీ కార్లు, మోటార్ సైకిళ్లు వంటి కొన్ని దిగుమతులపై టారిఫ్‌లు తగ్గించారు."ఇండియా నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై ట్రంప్ మరిన్ని సుంకాలు విధిస్తానని పదే పదే చెబుతున్నారు. ఇది వాణిజ్య లోటును తగ్గించడానికి కాదు, అమెరికాకు ఆదాయాన్ని సృష్టించడానికి, సరిహద్దు పన్ను ద్వారా తమకు ఆదాయాన్ని పెంచుకోవడానికి అని వాదిస్తున్నారు. మరోవైపు అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ తన పరిశ్రమలను రక్షించుకోవాలి. ఇది సహజం. భారత్ ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల ప్రకారం మాత్రమే నడుచుకుంటోంది." అని అనిల్ సూచించారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో భద్రత, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంపై కూడా మోదీ–ట్రంప్ మధ్య చర్చలు జరగనున్నాయి. అమెరికా తన రక్షణ ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తోంది. భారత్‌కు %ఖీ%–35 యుద్ధ విమానాలను అమ్మాలని అమెరికా యోచిస్తోంది. ఇదే సమయంలో, సంయుక్త సైనిక విన్యాసాలను (మిలిటరీ డ్రిల్స్) మరింత విస్తరించాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. సాంకేతికత బదిలీ (టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్) ఒప్పందాలపై కూడా చర్చలు జరగనున్నాయి. చైనా నుంచి వచ్చే ముప్పును దృష్టిలో ఉంచుకుని, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఇరు దేశాలు యోచిస్తున్నాయి. "ట్రంప్ ఒప్పందాలు కుదుర్చుకోవడంలో నేర్పరి. అతని ప్రధాన లక్ష్యం సుంకాల ద్వారా భారత్‌పై ఒత్తిడి తీసుకురావడం, అమెరికా రక్షణ పరికరాలను భారత్ కొనుగోలు చేయడం. రాబోయే ఆరు నుంచి ఎనిమిది నెలల్లో భారత్–అమెరికా మధ్య పెద్ద రక్షణ ఒప్పందాలు జరగనున్నాయని నేను భావిస్తున్నాను." అని మరో మాజీ దౌత్యవేత్త భాస్వతి ముఖర్జీ చెప్పారు. కాగా రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాకు చేరుకున్నారు. ఈసందర్భంగా అక్కడి భారత సంతతి ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. 'చల్లని వాతావరణం ఉన్నప్పటికీ, వాషింగ్టన్ డీసీలో తనకు ప్రత్యేకంగా స్వాగతం పలికినందుకు ప్రవాస భారతీయులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అంతే కాకుండా అమెరికాకు చేరుకున్న తర్వాత ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్‌తో భేటీ అయినట్లు తెలిపారు. ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహ సంబంధాలపై ఆమెతో చర్చలు జరిపినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇక, అమెరికాతో ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతమయ్యేందుకు తన పర్యటన దోహదపడుతుందని ఫ్రాన్స్, అమెరికా పర్యటనలకు బయలుదేరి వెళ్లే ముందు మోదీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, వాణిజ్యం, రక్షణ, ఇంధన సరఫరా రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని సుదృఢం చేయడానికి తన పర్యటన ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇరువురు నేతలు తొలిసారి భేటీ కానున్నారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్యం, సుంకాల రాయితీ, అక్రమ వలసదారులు తదితర అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది.

## పదో తరగతి పరీక్షల్లో కీలకమార్పు

మొదటిపేజీ తరువాయి..

పత్రంలో వివరాలను నింపడం నుంచి తదితర అంశాలను కొత్తగా చేర్చనున్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లోనే నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో టెన్త్ విద్యార్థులందరికీ ఓఎంఆర్ పత్రాలను అందించనున్నారు. విద్యార్థులకు అందించే ఈ ఓఎమ్ఆర్ పత్రాల్లో ప్రతి విద్యార్థి తనకు ఇచ్చిన ఆన్సర్ బుక్‌లెట్ సంఖ్యను రాయాల్సి ఉంటుంది. అలాగే దానిపై సంతకం కూడా చేయాలి. విద్యార్థికి సంబంధించిన ఇతర వివరాలు కూడా అందులో ముందుగానే ముద్రించి ఉంటాయి. వాటిని విద్యార్థులు సరిచూసుకోవాలి. వివరాల్లో తప్పులున్నా.. ఆ ఓఎంఆర్ తనది కాకపోయినా.. విద్యార్థులు వెంటనే ఇన్విజిలేటర్‌కు చెప్పాల్సి ఉంటుంది. అలాగే వారిచ్చే ఇతర నామినల్ రోల్ పత్రంలో సరైన వివరాలను రాయాల్సి ఉంటుంది. ఇక ఈ పరీక్షలు ముగిసిన తర్వాత మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల్లో ప్రతిరోజూ ఓఎంఆర్ పత్రాలను విద్యార్థులకు అందిస్తారు. నేరుగా పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రాలను ఇవ్వడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. అందువల్ల కొందరు విద్యార్థులు తప్పులు చేసే అవకాశం ఉంది. మరికొందరికి సమయం వృథా అయ్యే ఛాన్స్ ఉంది. దీన్ని నివారించేందుకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. దీనివల్ల విద్యార్థులకు కొంత సాధన అవుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. అలాగే గత ఏడాది వరకు 4 పేజీల మెయిన్ బుక్‌లెట్ తొలుత జారీ చేసి.. అది సరిపోకపోతే అదనపు షీట్లను ఇచ్చేవారు. దీంతో అదనపు షీట్ల సంఖ్యను కూడా ఓఎంఆర్ పత్రంపై రాసేవారు. అయితే ఈసారి మాత్రం ఇంటర్మీడియట్ తరహాలో 24 పేజీల బుక్‌లెట్‌ను పదో తరగతి విద్యార్థులకు కూడా ఇస్తున్నారు. దీనివల్ల బుక్‌లెట్‌పై అదనపు పత్రాల సంఖ్య రాయవల్సిన అవసరం ఉండదు. ఇలాంటి మార్పులన్నింటి దృష్ట్యా ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని విద్యాశాఖ భావిస్తుంది.

## 19న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

మొదటిపేజీ తరువాయి..

పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశాం జరుగనుంది. త్వరలోనే పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుక జరుగనున్నది. ఈ క్రమంలో నే విస్తృత స్థాయి కార్యవర్గాన్ని సమావేశ పరచాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు భేటీ నిర్వాహణకు సంబంధించి పార్టీ కార్యవర్గ నిర్వహణ అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం, నిర్మాణాత్మక అంశాలపై చర్చించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలలపై చర్చించడంతో పాటు వాటిని ఎండగట్టేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించి.. ప్రజలను చైతన్యం చేసేందుకు అనుసరించాల్సిన విధానాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ, ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు.. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు హాజరవుతారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలమీద ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణపై సమగ్ర చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించుకుంటూ, తమ హక్కులను తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం అనుసరించాల్సిన వ్యూహాలు విధానాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. సమగ్ర చర్చ జరిపి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే కీలక సమావేశం కాబట్టి ఆహ్వానితులందరూ రావాలని కేటీఆర్ స్పష్టం చేశారు.

## అనుమతి లేని హోర్డింగ్‌లపైనా హైడ్రా కన్ను

### కోమటికుంటలో అక్రమ కట్టడాల తొలగింపు

హైదరాబాద్,ఫిబ్రవరి13(సాక్ష్యం): ఆక్రమణలకు గురైన చెరువులను పునరుద్ధరించేందుకు కీలకంగా వ్యవహరిస్తోన్న హైడ్రా.. అనుమతిలేని హోర్డింగ్‌లపై దృష్టి సారించింది. శివారు మున్సిపాలిటీలైన శంషాబాద్, కొత్వాల్‌గూడ, నార్సింగి, తొండుపల్లి, గొల్లపల్లి రోడ్డు, తెల్లాపూర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటి వరకు 53 భారీ హోర్డింగ్‌లను హైడ్రా సిబ్బంది తొలగించారు. మరో వైపు యాడ్ ఏజెన్సీ ప్రతినిధులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశమయ్యారు. అనుమతిలేని హోర్డింగ్‌లను తొలగిస్తామని హెచ్చరించారు. ఇదిలావుంటే తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజల్ గ్రామంలోని కోమటి కుంటలో గురువారం హైడ్రా అక్రమ కట్టడాలను తొలగించింది. కోమటికుంట ఎఫ్‌టీఎల్ లో నిర్మాణాలపై హైడ్రాకు స్థానికులు ఫిర్యాదులు చేశారు. హైడ్రా ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులతో పూర్తి స్థాయి విచారణ చేపట్టింది. కోమటి కుంట చెరువు పరిధిలో నిర్మించిన ప్రకృతి రిసార్ట్స్, ప్రకృతి కన్వెన్షన్ కు ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవని వెల్లడింది.. అలాగే చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఈ నిర్మాణాలు జరిగినట్టు విచారణలో తేలడంతో కూల్చివేతలకు ఆదేశించింది. హైడ్రా నోటీసులపై ప్రకృతి రిసార్ట్స్, ప్రకృతి కన్మెన్షన్ ప్రతినిధులు హైకోర్టును ఆశ్రయించారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన వాటిని కూల్చివేయాలంటూ హైకోర్టు తీర్పు ఇచ్చింది.. తామే తొలగిస్తామని.. 30 రోజుల సమయం కావాలని హైకోర్టును ప్రకృతి రిసార్ట్స్ నిర్వాహకులు కోరారు.. 30 రోజులు దాటినా వాటిని తొలగించకపోవడంతో..నేరుగా రంగంలోకి దిగి కూల్చివేతలు చేపపట్టారు.


## 'బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఊరుకోం

**మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం**

**'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే**

**కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్**

హైదరాబాద్,ఫిబ్రవరి13(సాక్ష్యం): మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిసి జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వమని విమర్శించారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేదనేది తేట తెల్లమైందన్నారు. బిసిల్లో ముస్లింలను చేర్చడం వల్ల బిసిలకు రిజర్వేషన్లు తగ్గుతాయని చెప్పారు. బిసిలకు కాంగ్రెస్ మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే బిసి జాబితా నుంచి ముస్లింలను తొలగించాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం కాంగ్రెస్ కు లేదని దుయ్యబట్టారు. ఎన్నికలు నిర్వహించకపోతే ఆర్థిక సంఘం నిధులు రావని, నిధులు రావని తెలిసినా



స్థానిక సంస్థల ఎన్నికలను ఎందుకు జాప్యం చేస్తున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ? 'బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వం. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని తేటతెల్లమైంది. బీసీల్లో ముస్లింలను చేర్చడంవల్ల బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా పోతాయి. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోంది. ముస్లింలను బీసీల్లో కలిపితే హిందూ సమాజమంతా తిరగబడటం ఖాయం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడం తథ్యం. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీ జాబితాలో నుండి ముస్లింలను తొలగించాల్సిందే. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందే' అని అన్నారు. 'ఇచ్చిన మాట తప్పుతూ బీసీలను నిండా ముంచుతున్న పార్టీ కాంగ్రెస్. బీసీలంతా కాంగ్రెస్ మోసాలను గుర్తించాలని కోరుతున్నా. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేదు. మార్చిలోపు స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే తెలంగాణకు నష్టమని తెలీదా?. 15వ గ్రాంట్స్ కమిషన్ నిధులు ఆగిపోతాయని తెలిసి కూడా జాప్యం చేస్తారా?. ఇప్పటికే రెండు దఫాలుగా నిధులు రాలేదు.
73, 74వ రాజ్యాంగ సవరణలను ఉల్లంఘిస్తున్నారు. స్థానిక సంస్థలకు ఐదేళ్లకోసారి తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం చెబుతోంది. మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా.
రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరగడం కాదు.. రాజ్యాంగాన్ని అమలయ్యేలా చూడాలి. సర్పంచ్ లేకుంటే గ్రామ సభలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగేదెలా?. గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నా పట్టించుకోరా?. ఓడిపోతామనే భయానికే స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు.

## ఫాస్టాగ్ కొత్త నిబంధనలు అమలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(సాక్ష్యం): టోల్ రహదారులపై టోల్ వసూలు కోసం ఉద్దేశించిన ఫాస్టాగ్ లావాదేవీలకు సంబంధించి నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ముఖ్యంగా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఫాస్టాగ్ వినియోగదారులకు కొత్తగా '70 నిమిషాల' వ్యవధిని నిర్దేశించింది. నిర్దేశిత సమయంలో బ్లాక్‌లిస్ట్‌లోంచి వైదొలగడంలో విఫలమైతే డబుల్ ఫీజు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు ఫిబ్రవరి 17 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు జనవరి 28నే ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఫాస్టాగ్‌లో తగిన బ్యాలెన్స్ లేకపోతే ఆ ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళుతుంది. టోల్‌ప్లాజా రీడర్ వద్దకు చేరుకునే సమయానికి 60 నిమిషాల కంటే ఎక్కువ సేపు ఫాస్టాగ్ ఇన్‌యాక్టివ్‌లో ఉంటే కోడ్ 176 ఎర్రర్‌ను చూపి లావాదేవీని తిరస్కరిస్తారు. అలాగే, స్కాన్ చేసిన 10 నిమిషాల తర్వాత ఇన్‌యాక్టివ్‌లోకి వెళ్లినా ఇదే కారణంతో లావాదేవీని తిరస్కరిస్తారు. ఇలాంటి సందర్భంలో పెనాల్టీ కింద రెట్టింపు టోల్ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క బ్యాలెన్స్ మాత్రమే కాదు.. కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేయకపోవడం, ఛాసిస్ నంబర్‌కు, వెహికల్ నంబర్‌కు మధ్య పొంతన లేకపోవడం వంటి కారణాలతో ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళుతుంది. ఈ నిబంధన గురించి వాహనదారులు తెలుసుకోవడం ముఖ్యం. ఫాస్టాగ్‌ను చివరి నిమిషంలో రీఛార్జి చేసే అలవాటు ఉన్న వారు దీన్ని దృష్టిలో పెట్టుకుని ముందుగానే రీఛార్జి చేసుకోవడం మంచిది.

## స్వరాష్ట్రంలో రైతులకు వేధింపులు

- లోన్ కట్టకపోతే గేటును ఎత్తుకెళ్తారా..?
- రుణమాఫీ చేయని సీఎంను మరీ ఏంచేస్తారు..?
- బ్యాంకు సిబ్బందిపై తీరుపై కేటీఆర్ మండిపాటు

హైదరాబాద్,ఫిబ్రవరి13(సాక్ష్యం): రైతులపై బ్యాంకు సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు సరైందికాదని, కొన్ని సంఘటనలు చూస్తే మనసు చలిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని..కష్టాల్లో ఉన్న పాడి రైతు లోన్ కట్టలేదని.. ఏకంగా ఆ ఇంటికి ఉన్న గేటును బ్యాంక్ సిబ్బంది ఎత్తుకెళ్లారని.. మరి రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని.. మాటతప్పిన ముఖ్యమంత్రిపై చర్య తీసుకునే ధైర్యముందా అని ప్రశ్నించారు. రుణం తీర్చలేదని రైతుపై చూపిన ప్రతాపాన్ని.. రుణమాఫీ చేయని సీఎం రేవంత్ రెడ్డిపై చూపించగలరా.. అని అన్నారు. పేద రైతు కు ఒక న్యాయం.. పదవిలో ఉన్న వారికి మరో న్యాయమా.. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు గుర్తు పెట్టుకోవాలని, రైతులు అంతా గమనిస్తున్నారని.. ఇలాంటి ఘోరాలను చూస్తూ ఊరుకోరని.. కాంగ్రెస్ నేతల్ని ఇంటి గేటు కూడా తొక్కనియ్యరని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాగా బ్యాంకులో తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని బ్యాంకు అధికారులు ఇంటి గేట్లు ఎత్తుకెళ్లిన ఘటన జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడునూతులలో తండా మంజుల, మద్దెబోయిన ప్రేమలతలకు పాడిగేదెల కోసం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉన్న డీసీసీబీ రూ.8.72 లక్షల రుణం 2021 అక్టోబరులో ఇచ్చింది. ఒక్కో గ్రూపునకు ఐదుగురు చొప్పున రెండు గ్రూపుల్లో మొత్తం 10మంది తలా ఒక పాడిగేదె కొన్నారు. అయితే కొంత అప్పు కట్టినా రెండు గ్రూపులు కలిపి మొత్తం రూ.7 లక్షల బాకీ చెల్లించలేదు. వాస్తవానికి 2023లోనే ఈ రుణ వాయిదాలు పూర్తి కావాల్సి ఉంది. దీంతో బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు 2023 అక్టోబరులో లీగల్ నోటీసులు పంపారు. ఎలాంటి స్పందన లేకపోవడంతో బుధవారం లబ్ధిదారుల ఇంటికి బ్యాంకు సిబ్బంది లీగల్ నోటీసులు ఇవ్వడానికి వెళ్లారు. ఈ సందర్భంగా గట్టిగా అడగడంతో రూ.3 లక్షలు చెల్లించారు. అయితే రెండు రోజుల్లో మొత్తం చెల్లిస్తామన్నా వినకుండా బ్యాంకు సిబ్బంది తమ ఇంటి గేట్లు తీసుకెళ్లారని మద్దెబోయిన ప్రేమలత ఆరోపించారు. అయితే వారే తమ గేట్లు తీసుకెళ్లమన్నారని డీసీసీబీ కొడకండ్ల బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి తెలిపారు.

## సినిమా థియేటర్లలోకి పిల్లల ప్రవేశం

### సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టులో సవాల్

హైదరాబాద్,ఫిబ్రవరి13(సాక్ష్యం): సినిమా థియేటర్లలోకి పిల్లల ప్రవేశంపై తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం పిటిషన్ దాఖలు చేసింది. పదహారేళ్లలోపు పిల్లల్ని రాత్రి 11గంటల నుంచి ఉదయం 11 గంటల్లోపు థియేటర్లలోకి అనుమతించవద్దని ఇటీవల హైకోర్టు ఆదేశించింది. దీనిపై అన్ని వర్గాలతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ మల్టీప్లెక్స్ యాజమాన్యాల సంఘం అప్పీలు దాఖలు చేసింది. ఈ నిర్ణయం వల్ల మల్టీప్లెక్స్ థియేటర్ల యాజమాన్యం తీవ్రంగా నష్టపోతుందని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సింగిల్ బెంచ్ వద్ద పిటిషన్ పెండింగ్‌లో ఉండగా.. అప్పీలుపై జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్ వద్ద ఉన్న పెండింగ్ పిటిషన్‌లో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయాలని సూచించింది. దీనికి పిటిషనర్లు అంగీకరించడంతో అప్పీల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

## బీఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

- క్యాసినో జూదానికి కేంద్రంగా చేశారు
- కేటీఆర్, సంతోష్ కనుసన్నల్లో ఫామ్‌హౌజ్ దందాలు
- టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపణలు

హైదరాబాద్,ఫిబ్రవరి13(సాక్ష్యం): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌజ్ కోళ్ళపందాల ఘటన దుమారం రేగుతోంది. బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్, సంతోష్ కనుసన్న ల్లోనే పోచంపల్లి ఫాంహౌజ్ దందా నడిచిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో యువతను మత్తు లో ముంచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్యాసినో హబ్ గా కేటీఆర్ మార్చారని విమర్శించారు. బీఆర్ ఎస్ హయాంలో రాష్ట్రంలో రాక్షసపాలన సాగింది. కేటీఆర్ డ్రగ్స్ తో తెలంగాణను నాశనం చేశారు.. బినామీలకు క్యాసినో, కోళ్ల పందాలు అప్పగించారని అన్నారు. కేటీఆర్, సంతోష్ కుమార్ లకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. బీఆర్ ఎస్ హయాంలో సన్ బర్న్ పార్టీలో పేరుతో హైదరాబాద్ లో పాశ్చాత్య సంస్కృతిని తీసుకొచ్చిన చరిత్ర బీఆర్ ఎస్ నేతలదని విమర్శించారు. జన్వాడ ఫాం హౌ జ్ కేసులో డ్రగ్స్ ఇచ్చిన కేసులో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి లిందని అనుమానాలు వ్యక్తం చేశారు. అన్నారు. ఫాంహౌజ్ లలో క్యాసినో, పేకాట, కోళ్ల పందేలు ఆడి స్తూ తెలంగాణ సమాజాన్ని జూదం వైపు మళ్లిస్తున్నారని అన్నారు. కేటార్ అండతోనే ఇలాంటి పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ లో జరిగే అన్ని రకాల జూదాలకు కేటిఆరే నాయకుడు. బీఆర్ ఎష్ నేతలు ఏదో అవినీతిలో భాగస్వాములే అన్నారు. అందరిపైనా విచారణ జరిపి తెలంగాణ యువతను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై చేతులు దులుపుకుంటే కుదరదు

### అసెంబ్లీలో అందుకు అనుగుణంగా బిల్లులు పెట్టాలి
### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్

జనగామ,ఫిబ్రవరి13(సాక్ష్యం): మోసాలు చేయడంలో ఆరితేరిన గుణం కాంగ్రెస్ పార్టీదని, మాటలు చెప్పి మోసం చేయడం ఆ పార్టీకి అలవాటేనని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. అదో దాఖాబాజ్ పార్టీ అని అన్నారు. జనగామ జిల్లా పర్యటనలో బీసీ బిల్లుపై కవిత స్పందించారు. బీసీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపి చేతులు దులుపుకుంటే కుదరదన్నారు. అసెంబ్లీలో ఒక్క బిల్లు కాకుండా.. మూడు వేర్వేరు బిల్లులు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యలో 46 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు తేవాలని.. ఉద్యోగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు మరొక బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని.. ఈ మేరకు బీసీలకు రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు తేవాలన్నారు. బిల్లు పెట్టిన వెంటనే నోటిఫికేషన్ జారీ చేస్తేను ఎన్నికల్లో రిజర్వేషన్లు సాధ్యమవుతాయన్నారు.కానీ, జాప్యం చేసి ఇతరులు కోర్టుకు వెళ్లే అవకాశం ఇచ్చి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తున్నట్లుగా నిర్దిష్టమైన సమాచారం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన ఉద్యమాలకు దిగొచ్చిన ప్రభుత్వం బీసీ బిల్లు పెడుతామని ప్రకటించిందని.. ఇదే బీసీలందరి తొలి విజయమన్నారు. మళ్లీ కుల సర్వేకు అవకాశం ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని.. 15 రోజుల కాకుండా నెల రోజుల పాటు సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో 60శాతం మంది తమ ఇళ్లకు సర్వే చేసే వారు రాలేదని అంటున్నారని.. రీ సర్వేపై ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రభుత్వాని సూచించారు. టోల్ ఫ్రీ నంబర్లను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.



# తీర్పులకు, భేటీలకు సంబంధం ఉండదు

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని మోదీ పాల్గొనడం వరకు అడిగిన అన్ని ప్రశ్నలకు జస్టిస్ చంద్రచూడ్ చాలా హుందాగా సమాధానమిచ్చారు. ప్రధాని మీకు బాగా సన్నిహతమా అని ఓ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు ఆయన స్పష్టమైన సమాధానం ఇచ్చారు. తమ వ్యవస్థ పరిణతితో వ్యవహరిస్తుందని బదులిచ్చారు. రాజ్యాంగపరం గా ఉన్నత పదవుల్లో ఉన్న ఇద్దరు వ్యక్తుల మధ్య మర్యాదపూర్వక భేటీని అతిగా చూడొద్దని సలహా ఇచ్చారు.. కేసుల తీర్పునకు ఇలాంటి మర్యాదలకు మధ్య సంబంధం లేదని అర్థం చేసుకొనే పరిణతి మా వ్యవస్థలో ఉందని మాజీ సీజేఐ వెల్లడించారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన విషయాన్ని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన తీర్పులను ఆయన ప్రస్తావించారు. ఆర్టికల్ 370 రద్దుకు అనుకూలంగా తీర్పు ఇవ్వడాన్ని సమర్థించు కున్నారు. రాజ్యాంగం అసలు ఉద్దేశానికి అనుగుణంగా ఆ తీర్పు ఉందన్నారు. ఈసందర్భంగా క[illegible]శ్[illegible]ర్ ఎన్నికల అంశాన్ని ఉదహరించారు. 'జమ్మూకశ్మీర్‌కు సెప్టెంబరు 30, 2024లోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించింది. ఇప్పుడు అక్కడ ప్రజాస్వామ్య యుతంగా ఎన్నుకొన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికార మార్పిడి కూడా శాంతియుతంగా జరిగిందని అంటూ సమాధానమిచ్చారు. ఇదిలాఉంటే, జస్టిస్ డీవై చంద్రచూడ్ సీజేఐగా ఉన్న సమయంలో ఆయన నివాసంలో నిర్వహించిన గణపతి పూజలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న విషయం తెలిసిందే. మహారాష్ట్ర సంప్రదాయ టోపీ ధరించి పూజలో పాల్గొన్న ఫొటోలను ప్రధాని సామాజిక మాధ్యమ ఖాతాలో అప్పట్లో పోస్ట్ చేయడంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. దీనిపై గతంలో జస్టిస్ డీవై చంద్రచూడ్ మాట్లాడారు. ప్రధానమంత్రి రావడంలో తప్పులేదన్న ఆయన.. అది బహిరంగ భేటీయేనని, వ్యక్తిగత సమావేశం కాదన్నారు. అధికార విభజన అంటే న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు సమావేశం కావద్దని, చర్చించవద్దని అర్థం కాదన్నారు. భారత న్యాయవ్యవస్థ.. ఉన్నత వర్గాలు, హిందూ అగ్రవర్ణ పురుషుల ఆధిపత్యంలో ఉందా.. అని స్టీఫెన్ సకూర్ ప్రశ్నకు జస్టిస్ చంద్రచూడ్ ఏకీభవించలేదు. దేశ న్యాయ వ్యవస్థకు మూలాధారమైన జిల్లా న్యాయ వ్యవస్థను ఓ సారి పరిశీలిస్తే.. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో చేరే వారిలో 50 శాతానికి పైగా మహిళలు ఉన్నారన్నారు. అంతేకాదు.. దేశంలో 60 నుంచి 70 శాతం మేర.. మహిళలు చేరుతోన్నారని ఆయన వివరించారు. దేశంలో మహిళలకు సైతం న్యాయ విద్య చేరువైందని చెప్పారు. జిల్లా స్థాయి న్యాయ వ్యవస్థలో మహిళ సంఖ్య పెరుగుతోందన్నారు. అలాగే మహిళలు సైతంపైకి ఎదుగుతోన్నారని తెలిపారు. అదీకాక తన తండ్రి వైవీ చంద్రచూడ్.. తాను భారత ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నంత కాలం న్యాయస్థానంలో అడుగు పెట్టవద్దని తనతో చెప్పే వారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అందుకే తాను హార్వర్డ్ లా స్కూల్‌లో మూడు సంవత్సరాలు చదువుకొన్నానని తెలిపారు. అలా తన తండ్రి పదవీ విరమణ చేసిన అనంతరం తొలిసారిగా తాను కోర్టులో ప్రవేశించానని వివరించారు. దేశ న్యాయ వ్యవస్థను ఓ సారి పరిశీలిస్తే.. చాలా మంది న్యాయవాదులు, న్యాయమూర్తులు.. ఈ వృత్తిలోని తొలిసారి ప్రవేశించిన వారేరన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వ హయాంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా మీరేమైనా రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కోవలసి వచ్చిందా? అంటూ అధికార బీజేపీ తన సొంత రక్షణ కోసం కోర్టుపై మొగ్గు చూపిందంటూ న్యూయార్క్ టైమ్స్ సంపాదకీయాన్ని బీబీసీ ప్రతినిధి సకూర్ ప్రశ్నించగా.. డీవై చంద్రచూడ్ సమాధాన మిస్తూ.. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో.. భారత్‌లో ఏకపక్షంగా ఉంటాయనే అపోహను తొలగించాయని చెప్పారు. ఆ క్రమంలో దేశంలోని రాష్ట్రాలను పరిశీలిస్తే.. చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్నారు. అవి ఈ ఎన్నికల్లో ప్రభావం చూపాయి. అవి రాష్ట్రాలను సైతం పాలిస్తున్నాయని సోదాహరణగా వివరించారు. పరువు నష్టం కేసులో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి శిక్ష విధించడంపై ప్రశ్నించగా.. సుప్రీంకోర్టు తీర్పును ఆ తర్వాత పాజ్ చేసిందని

## పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

ఆధారాలతో తమ ముందు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ కేసులో పోచంపల్లిని నిందితుడిగా మొయినాబాద్ పోలీసులు చేర్చారు. సెక్షన్ 3 అండ్ 4 గేమింగ్ యాక్ట్ కింద్ కేసు నమోదు చేశారు. సెక్షన్ 11 యానిమల్ యాక్ట్ కింద మరో కేసు నమోదు చేశారు. ఫార్మ్ హౌస్‌లో బెట్టింగ్స్ చేస్తూ పందాలు ఆడిస్తున్నట్లు మొయినాబాద్ పోలీసులు గుర్తించారు. శ్రీనివాస్ రెడ్డి ఫార్మ్‌హౌస్‌ను సబ్ లీజుకు భూపతి రాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ తీసుకున్నారు. ఫార్మ్‌హౌస్‌లో భారీ సెటప్‌తో కోడి పందాలను గబ్బర్ నిర్వహించాడు. అయితే కోడిపందాలకు సంబంధించి మరి కొంతమందిని విచారించే అవకాశాలు ఉన్నాయి. కాగా.. మూడు రోజుల క్రితం నగర శివారులో భారీ క్యాసినోను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటన కలకలం రేపింది. మొయినాబాద్‌లోని ఫామ్ హౌస్‌పై దాడి చేసిన రాజేంద్రనగర్ పోలీసులు.. కోళ్ల పందాలతోపాటు క్యాసినో నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు. ఈ ఘటనలో 64 మందిని అరెస్టు చేశారు. రూ. 30 లక్షల నగదుతోపాటు 55 కార్లు, 86 కోళ్లు స్వాధీనం పరుచుకున్నారు. పెద్ద మొత్తంలో బెట్టింగ్ కాయిన్స్ కూడా సీజ్ చేశారు. పట్టుబడినవారిలో ఏపీ, తెలంగాణకు చెందినవారు ఉన్నట్లు సమాచారం. నగరానికి చెందిన పలువురు ప్రముఖులు కలిసి క్యాసినో, కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే భవిష్యత్తు



మొదటిపేజీ తరువాయి..

ఇస్తుందన్నారు. ఇదే రోజు మైక్రోసాఫ్ట్ నూతన భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐ సెంటర్ ఏర్పాటుకు ఆ సంస్థతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. కొత్త మైక్రోసాఫ్ట్




ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయిగా అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని తెలిపారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. "హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయి. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను." అని రేవంత్ కామెంట్స్ చేశారు. ఈ పెట్టుబడి స్టార్టప్ ఎకోసిస్టమ్ బలోపేతం చేయడంతోపాటు మెంటార్‌షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్వర్క్ యాక్సెస్ ఇస్తుందన్నారు సీఎం. మా ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని గర్వంగా చెబుతున్నా అని అన్నారు. ఇప్పుడు ప్రారంభించిన సెంటర్ ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు సీఎం. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హైదర్బాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో మైక్రోసాఫ్ట్ సహకారాన్ని సీఎం కొనియాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు సంస్థ ప్రతినిధులతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది .అంతర్జాతీయ స్థాయి కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్‌లు ఏఐ సిటీలో కృత్రిమ మేథ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావడంతో వాటిని ఆదర్శంగా తీసుకొన్ని అంకుర పరిశ్రమలతో పాటు ఇతర పెద్ద కంపెనీలు పెట్టుబడులకు ముందుకు వస్తాయని ప్రభుత్వం ఆశాభావంతో ఉంది. ఐటీ పరంగా అభివృద్ధి చెందిన హైదరాబాద్ త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లోనూ దూసుకుపోనుంది. రాబోయే రోజుల్లో ఎంతో కీలకం కానున్న ఏఐ సాంకేతికను అభివృద్ధి పరిచే విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి రెండు అంతర్జాతీయ సంస్థలు తమ సహకారం అందించేందుకు ముందుకు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే ఏఐ సిటీలో భాగస్వామ్యం కావడానికి రెండు ప్రతిష్టాత్మక సంస్థలు ముందుకొచ్చాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. టెక్ దిగ్గజాలైన మైక్రోసాఫ్ట్, గూగుల్ సంస్థలు హైదరాబాద్‌లో తమ ఏఐ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో గూగుల్, మైక్రోసాఫ్ట్ ప్రతినిధుల బృందం వేర్వేరుగా ఎంఓయూలు కుదుర్చుకున్నాయి.హైదరాబాద్ సిటీలో ఏఐ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు గూగుల్ ప్రకటించింది. ఈ మేరకు ఆ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. టీహబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో గూగుల్ ప్రతినిధులు ఎంఓయూ కుదుర్చుకున్నారు. కృత్రిమ మేధ అంకుర పరిశ్రమలకు గూగుల్ తోడ్పాటునందించనుంది. విద్య, వ్యవసాయం, రవాణా రంగం, ప్రభుత్వ డిజిటల్ కార్యకలాపాలకు గూగుల్ ఏఐ కేంద్రం సహకరిస్తుందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

మొదటిపేజీ తరువాయి..

మైతేయి, కుకీ తెగల మధ్య జరుగుతున్న ఘర్షణల కారణంగా మణిపూర్ అట్టుడు కుతోంది. ఈ క్రమంలో సీఎం రాజీనామా చేశారు. మణిపూర్ అల్లర్ల సందర్భంగా సీఎం బీరేన్ సింగ్ ఒక వర్గానికి కొమ్ము కాస్తున్నారని, ఒక వర్గాన్ని కావాలనే రెచ్చగొట్టి అల్లర్లకు మద్దతు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో సొంత పార్టీ నేతలే ఆయనపై విమర్శలకు దిగారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే విశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉండటం.. సొంత పార్టీ నేతలు విప్ ధిక్కరించి వ్యతిరేకంగా ఓటు వేసే పరిస్థితులు ఉన్నందున.. పార్టీ అధిష్టానం సీఎం బీరేన్ సింగ్ తో రాజీనామా చేయించింది. మణిపూర్ లో మే 2023 నుంచి అల్లర్లు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. అల్లర్లను నివారించడంలో విఫలమయ్యారనే విమర్శల నడుమ.. ఆదివారం (ఫిబ్రవరి 9 సీఎం రాజీనామా చేశారు. దీంతో తాజాగా రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. మే 2023 నుంచి మణిపూర్?లో తీవ్రమైన హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. నవంబర్ 7న జిరిబామ్‌లోని జైరాన్ గ్రామంలో హ్మార్ తెగకు చెందిన ఒక మహిళ, ముగ్గురు పిల్లలను మైతేయి మిలిటెంట్లు హత్య చేయడంతో మణిపూర్?లో మరోసారి అల్లర్లు తీవ్రరూపం దాల్చాయి.

## కులగణనలో ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

### సర్వేలో పాల్గొనని వారికోసం మరో ఛాన్స్
### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

కరీంనగర్,ఫిబ్రవరి13(సాక్ష్యం): తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రాష్ట్రాలన్నింటికీ మార్గదర్శకంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొంత మంది సర్వేలో పాల్గొనకుండా తమ సమాచారాన్ని ఇవ్వకపోవడంతో ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగించినట్లు చెప్పారు. భారాస నేతలు చెబుతున్నట్లు ఇది రీసర్వే కాదని పొన్నం స్పష్టం చేశారు. సర్వేలో పాల్గొనని భారాస నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉంటే భారాస అగ్ర నేతలు సర్వేలో పాల్గొని తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. 'భాజపా వ్యాపారులస్తుల అనుకూల పార్టీ. కులగణన, బీసీ, ఎస్సీ వర్గీకరణ ఆ పార్టీకి ఇష్టం లేదు. ప్రజల అకాంక్షలకి అనుగుణంగా తెలంగాణలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి. సర్వే పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. సామాజిక మార్పు కలిగించే నిర్ణయం ఇది. రాజకీయ విమర్శల కొసమే భాజపా నేతలు బీసీలు, ముస్లింలపై విమర్శలు చేస్తున్నారు. ముస్లిం కమ్యూనిటీలోని పేద ముస్లింలు బీసీలోనే కొనసాగుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తాం. బలహీన వర్గాలపై చిత్తశుద్ధి ఉంటే శాసనసభలో బిల్లును అడ్డుకొవద్దు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



## హిమాయత్‌నగర్ చోరీ కేసు ఛేదించిన పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి13(సాక్ష్యం): హిమాయత్ నగర్ దోపిడీ కేసును తెలంగాణ పోలీసులు ఛేదించారు. తక్కువ సమయంలో కేసును ఛేదించి శభాష్ అనిపించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దోపిడీ జరిగిన వెంటనే అన్ని డిపార్ట్‌మెంట్స్ అప్రమత్తమయ్యి నిందితులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు.. మూడు కోట్ల రూపాయల సొత్తు దొంగిలించారని.. సొత్తు విలువ బహిరంగ మార్కెట్ విలువ అయిదు కోట్లు పైనే ఉంటుందన్నారు.. 11 తేదీన రోహిత్ కేడియా కూతురు వివాహం కోసం దుబాయ్ వెళ్లారని.. వీరి కుటుంబం ఆయిల్ బిజినెస్ చేస్తుంటారన్నారు.. ఉదయం వీరు కూతురు పెళ్ళికి దుబాయ్ వెళ్లారని చెప్పారు.. మొలహు ముఖ్య , సుశీల్ ముఖ్య , బసంతిలు ఈ చోరీ చేసినట్లు తెలిపారు. నిందితులు గతంలో మర్డర్ కేసులో ఉన్నట్లు వెల్లడించారు.. స్నేహలత అనే మహిళను హత్య చేసిన కేసులో కోటీ రూపాయలు దోచుకున్నట్లు తెలిపారు.. మర్డర్ కేస్ నిందితులు ములుహు ముఖ్య, సుశీల్ ముఖ్యలు పరారీలో ఉన్నారని.. వీరు బీహార్ కు చెందిన వారన్నారు.. నమ్మకంగా కేడియా ఇంట్లో నమ్మకంగా పని చేస్తున్నట్టు నటించినట్లు వివరిచారు.. కేడియా కుటుంబం దుబాయ్ వెళ్ళగానే సొత్తు మొత్తం దోచుకుని వెళ్లారని.. సీసీ ఫుటేజ్ ల ద్వారా ట్రాక్ చేస్తే సికిందరాబాద్ నుంచి తెలంగాణ ట్రైన్ ద్వారా వెళ్లి నట్లు చెప్పారు. భూపాల్, నాగ్ పూర్, పాట్న ప్రాంతాల్లో టీమ్స్ పంపామని.. నిందితులు నాగ్ పూర్ వెళ్లే సరికి మా టీమ్స్ అక్కడ చెక్ చేసి 11 వ తేదీ సాయంత్రం పట్టుకున్నట్లు వెల్లడించారు.

Bank of India
Relationship beyond banking

సుల్తాన్ బజార్ బ్రాంచ్
చిరునామా: #4-3-161, గ్రౌండ్ ఫ్లోర్, హనుమాన్ టెక్డి, సుల్తాన్ బజార్, హైదరాబాద్ 500 001

తేది: 30-01-2025

టు, శ్రీ కె సంతోష్ కుమార్ తండ్రి దివంగత కె శంకర్రావు 11-60, చింతల్ కుంట లెనిన్ నగర్ బాలాపూర్ ఎక్స్ రోడ్ మీర్‌పేట్ కె వి రంగారెడ్డి హైదరాబాద్ - 500097 9391149566
డియర్ సర్,
కె సంతోష్ కుమార్ పేరు మీద ఉన్న లోన్ అకౌంట్ నంబర్ 860760510000192 లో ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ కింద అమ్మకానికి నోటీసు
30.7.2024 నుండి నెలవారీ ఖర్చులు + జరిమానా వడ్డీ + హైపోథెకేటెడ్ ఆస్తిని అమ్మకానికి తీసుకురావడానికి అయ్యే ఖర్చులపై మొత్తం రూ. 4,66,957/- + వడ్డీ @ 9.30% చెల్లించాలని 18-09-2024 డిమాండ్ నోటీస్ జారీ చేయడం జరిగింది. పైన పేర్కొన్న మొత్తాన్ని నోటీసు అందిన 10 రోజుల్లోపు చెల్లించాలని కోరుతున్నాము.
పైన పేర్కొన్న మొత్తాలను మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, మేము బ్యాంక్ ఆఫ్ ఇండియా సుల్తాన్ బజార్ బ్రాంచ్‌లో హైపోథెకేటెడ్ సెక్యూరిటీని 24.02.2025న విక్రయించాలని ప్రతిపాదిస్తున్నాము. ఆ తేదీకి ముందు మీరు పైన పేర్కొన్న విధంగా మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి మరియు స్వాధీనం చేసుకున్న వాహనం/సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి తీసుకోవడానికి అర్హులు. లేకపోతే మీరు బకాయిలను చెల్లించడం ద్వారా సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందే హక్కును కోల్పోతారు.
పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, బకాయిలను క్లియర్ చేయడానికి మరియు క్యాప్చర్ చేయబడిన లోన్ ఖాతాను మూసివేయడానికి ఈరోజు నుండి 10 (పది) రోజులలోపు అంటే 10.02.2025న లేదా అంతకు ముందు మేము విక్రయానికి సంబంధించిన తుది నోటీసును జారీ చేస్తాము.
హైపోథెకేటెడ్ ఆస్తుల అమ్మకపు ఆదాయం రుణ ఖాతాలోని బకాయిలను క్లియర్ చేయడానికి సరిపోకపోతే, అమలులో ఉన్న చట్టాల ప్రకారం రుణదాతగా దాని హక్కులను వినియోగించుకోవడం ద్వారా బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందే హక్కు బ్యాంకుకు ఉందని దయచేసి గమనించండి.
అమ్మకపు స్థలం: బ్యాంక్ ఆఫ్ ఇండియా సుల్తాన్ బజార్ అమ్మకపు విధానం: పబ్లిక్ వేలం ద్వారా
అమ్మకపు తేదీ: 24-02-2025 అమ్మకపు సమయం: ఉ॥ 11 గం॥ నుండి సా॥ 4.30 గం॥ వరకు
రిజర్వ్ ధర: రూ. 5.00 లక్షలు (ఐదు లక్షలు)

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179 యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్ అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400093

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

అయితే, దిగువ సంతకందారు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MAHOFIN) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ *[యాక్ట్], 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) మరియు రూల్ 9 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మరియు దానిపై వర్తించే వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, కింద సంతకందారు పైన పేర్కొన్న *[యాక్ట్] నియమాలలోని నిబంధన 9తో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించి, ఇక్కడ వివరించిన ఆస్తిని వాస్తవ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న విధంగా సంబంధిత ఆస్తులకు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి:

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నంబర్ / బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | కొండెపూడి క్రాంతి, ఆశలత కొండెపూడి & వేలంగి నవీన్‌కుమార్ /NLAP0116012460/ కోరుకొండ రోడ్ రాజమండ్రి | సర్వే నం. 293, డి.నం.8-29 దగ్గర, బ్లాక్ నం.7, రామవరం గ్రామం, జగ్గంపేట తాలూక, తూర్పు గోదావరి జిల్లా, పి.ఓ రామవరం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్, పిన్: 533435 | 18-06-2024 & రూ. 2,90,552/- | 12-02-2025 |

తేది :14-ఫిబ్రవరి-2025, ప్రదేశం : కోరుకొండ రోడ్ రాజమండ్రి
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## తారా కళాశాలలో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్



సంగారెడ్డి జిల్లా(సాక్ష్యం న్యూస్): సంగారెడ్డి తారా ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు.నేటి సమాజంలో యువత వివిధ అంశాలకు సంబంధించి నైపుణ్యాలను కలిగి ఉన్నప్పుడే రాణించగలుగుతారని, ప్రతి ఒక్కరూ ఆయా అంశాలకు సంబంధించి నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపినారు. యువతలో వివిధ అంశాలపై నైపుణ్యాలను పెంపొందించడానికి మరియు విద్యార్థులలో ఆలోచనలను పెంపొందింపజేసి వారు సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబడడానికి రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమమే యూత్ ఫోర్ సోషల్ ఇంపాక్ట్. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను గ్రూపులుగా విభజించి, వారికి వివిధ అంశాలపై అవగాహన వచ్చేటట్లు కార్యక్రమాలను నిర్వహించడం, వాటి ద్వారా విద్యార్థులలో అవగాహన నైపుణ్యాలను పెంపొందించి వారు సమాజంలో ఉన్నత స్థాయిలో రాణించేటట్లు చేయడమే ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపల్ తెలిపినారు. ఇందులో భాగంగా కళాశాలలోని మొదటి, ద్వితీయ మరియు తృతీయ సంవత్సర విద్యార్థులను వివిధ గ్రూపులుగా విభజించడం జరిగిందని, వారికి వివిధ కార్యక్రమాల ద్వారా వివిధ అంశాలపై నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయకుమార్ మరియు డాక్టర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా..





* శేరిపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

సాక్ష్యం న్యూస్ టేక్మాల్, ఫిబ్రవరి 13: స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించారు. గురువారం టేక్మాల్ మండలం శేరిపల్లి ఎలకుర్తి ప్రాథమిక పాఠశాలలో స్వయం స్వపరి పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ ఓ గా ఆకాష్, ఏం ఈ ఓ గా అశ్విత, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా తేజశ్విని, ఉపాధ్యాయులుగా గౌండ్ల రిషిక గౌడ్, అదిబా హుస్నా, పల్లవి, లు ఒకరోజు తోటి విద్యార్థులకు పాఠాలు బోదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. బాల్య మాట్లాడుతు... పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాటలు బోధించడం జరిగిందన్నారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. విద్యార్థులకు వారి పై చదువులకు తొలిమెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు మరియు వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరు బాగా చదవాలని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు కే బాల్య, ఉపాధ్యాయులు రాజశేఖర్, నరేష్, కుర్తీ మాలతీ,లు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన సంగారెడ్డి జిల్లా గ్రంథాలయం చైర్మన్



నారాయణఖేడ్ ఫిబ్రవరి 13(సాక్ష్యం న్యూస్ ) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని తహసిల్దార్ గ్రౌండ్ పక్కన ఉన్న గ్రంథాలయాన్ని ఈరోజు సంగారెడ్డి జిల్లా చైర్మన్ శ్రీ అంజయ్య మరియు శ్రీ పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి సందర్శించారు అనంతరం వారు గ్రంథాలయానికి చదవడానికి వచ్చిన విద్యార్థులతో ముచ్చటించి గ్రంథాలయంలో అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా అని ఒకవేళ లేకపోతే అందుబాటులో లేని పుస్తకాలను తీసుకొని రావాలని గ్రంథాలయ అబ్జర్వర్ గారికి చెప్పడం జరిగింది మా ప్రభుత్వం తరపున గ్రంథాలయానికి ఏలాంటి సౌకర్యాలు కావాలన్నా ప్రభుత్వం దృష్టికి మరియు నారాయణఖేడ్ శాసనస భ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రంథాలయం అభివృద్ధి చేస్తాం అని వారు విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వారితోపాటు నర్సింలు రైకోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జగదీశ్వర్, సిద్ధారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



ప్రారంభించిన ఎస్సై అనిల్ రెడ్డి.

కోదాడ ఫిబ్రవరి 13 (సాక్ష్యం) మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామ పరిధిలో లింగమంతుల జాతర సందర్భంగా రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి క్రికెట్ ఆడుతూ అందరిని అలరించారు. ఆటలు ఆడడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. ఇటువంటి టోర్నమెంట్ లు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యరమాల బెంజిమెన్, మేకల కోటేశ్వరరావు, కునుగుంట్ల రవికుమార్, కోళ్లూరి రామారావు, బోయిళ్ళ ఈశ్వర్, నారాయణ, భిక్షు యాదవ్, పెద్దబ్బాయి, పాల సైదులు, యరమాల శ్రీను, మోరు గోపి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో ప్రత్యేక పూజలు,అన్నదానం



కోదాడ ఫిబ్రవరి 13 (సాక్ష్యం): మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామ పరిధిలో రామాపురం క్రాస్ రోడ్ వద్ద, సాయి మందిరంలో ఐతవెంకప్ప నాయుడు అనూష దంపతుల కుమారుడు కుషాల్ చౌదరి జన్మదిన వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కుశాల్ చౌదరి తల్లిదండ్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అక్క జాన్వీ చౌదరి, కంచర్ల లక్ష్మి, మహేందర్, దేవాలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, అర్చకులు సాయి శర్మ, శోభన్ ,రమాదేవి భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా మోసం

* అవకాశవాది కడియం శ్రీహరిని ప్రజలు క్షమించరు
* తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు , ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా మోసం అని కేసీఆర్ హయాంలో గ్రామాల్లో నీళ్లు పారాయి నిధులు పారాయి అని తెలంగాణ జాగ్రుతి అధ్యక్షురాలు , ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం కవిత జనగామ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తల పై అక్రమ కేసుల గురించి తీవ్రంగా స్పందించారు. తాము పింక్ బుక్ లో అన్ని రాసుకుంటున్నామని ,తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి చెల్లిస్తాం అని లెక్కలు ఎలా రాయాలో మాకూ తెలుసు మీ లెక్కలు తీస్తాం అని ఫైర్ అయ్యారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి భయపడి 2001 లో ఆఘమేఘాలపై దేవాదుల ప్రాజెక్టుకు చంద్రబాబు శంకుస్థానప చేశారని అన్నారు. కానీ ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రాజెక్టు ముందుకు సాగలేదని తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టు పనులను చేయించారని 95శాతం పూర్తయిన సమ్మక్క సారక్క బ్యారేజీ పనులను పూర్తి చేయలేని చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం అని దుయ్యాబట్టారు. కేవలం 5 శాతం పనులను పూర్తి చేయలేని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వానిదని, స్టేషన్ గణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. అవకాశవాదం కోసం కడియం శ్రీ హరి పార్టీ మారారని కడియం శ్రీహరిని ప్రజలు క్షమించే ప్రసక్తే లేదన్నారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిందని గుర్తు చేశారు. న్యాయ వ్యవస్థపై మాకు సంపూర్ణ విశ్వాసం ఉందని పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ కు అనుకూలమైన తీర్పు వస్తుందన్న తమకున్నదని ఉప ఎన్నిక వస్తే అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తుందని ఆమె తెలిపారు, ఈ సమావేశంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నియోజకవర్గ నాయకులు మహేందర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పది సంవత్సరాల నుండి గాడిద పళ్ళుతోమిన బీఆర్ఎస్ నాయకులు



నారాయణఖేడ్, ఫిబ్రవరి 13(సాక్ష్యం న్యూస్): మాజీ శాసనసభ్యులు చేసిన దొంగ ధర్నాకు ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజల ప్రెస్ మీట్ పెట్టి సమాధానం ఇవ్వడం జరిగింది. గతంలో బంద్రాన్ పల్లి, అనంతసాగర్,సత్యగామ, చందాపూర్, జుకల్ గ్రామల నుండి నారాయణఖేడ్ పట్టణం వరకు అసలు రోడ్డు సౌకర్యం లేకుండే కానీ గత మాజీ శాసనసభ్యులు గౌరవ పట్లోళ్ల కిష్ట రెడ్డి కృషితో రోడ్డును ఏర్పాటు చేయడం జరిగింది.గత పది సంవత్సరాల నుండి ఆ రోడ్డుకు కనీసం గుంతలను పూడ్చడం చతగలేదు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వానికి పది సంవత్సరాల నుండి గాడిద పళ్ళు తోమినార భూపాల్ రెడ్డి రోడ్డును వేయకుండా గతంలో మాజీ శాసనసభ్యులు గౌరవ పట్లోళ్ల కిష్టారెడ్డి సహకారంతో గ్రామానికి రోడ్డు మరియు బస్సు సౌకర్యం కల్పించిన ఘనత పట్లోళ్ల కిష్టారెడ్డి కీ దక్కుతుంది. పది సంవత్సరాల నుండి మీకు అభివృద్ధి చేయడానికి చేతకాక ఇప్పుడు నారాయణఖేడ్ నియోజకవర్గం వర్గాన్ని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అభివృద్ధి బాటలు తీసుకుపోతున్నందుకు గాను బిఆర్ఎస్ నాయకులకు గాని మాజీ శాసనసభ్యులకు మింగుడు పడతలేదు అధికారం పోయిన మత్తులో ఏం మాట్లాడుతున్నారో మాజీ శాసనసభ్యులు కి అర్థమైతలేదు. బిఆర్ఎస్ నాయకులే అంటున్నారు భూపాల్ రెడ్డి ఏం మాట్లాడుతున్నారో ఏమో ఈయన వెంట ఉంటే గ్రామాల్లోనీ ప్రజలు మనల్ని రాళ్లతో కొడతారని అందుకని ఎంతో మంది బిఆర్ఎస్ నాయకులు ఎన్ఆర్ఐ గుర్రపు మచ్చేందర్ గారి వెంట వెళ్తున్నారు ఇవన్నీ తట్టుకోలేక ఏం చేయాలో తెలియక ఏదో ఒక ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ పార్టీ విమర్శించడం ఎమ్మెల్యే మరియు యంపి ని విమర్శించడం ప్రజలను రెచ్చగొట్టడం చేస్తున్నారు మీరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మిమ్మల్ని నమ్మరు నీకు ఇంకోసారి అధికారం ఇవ్వరు అది ఏదో అదృష్టం కొద్ది ఎమ్మెల్యే అయినవు కానీ నీకు ఆ అర్హత కూడా లేదు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టం వచ్చినట్టు నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని దోచుకొని తిన్నావు భూ కబ్జాలు కానీ, కాంట్రాక్టర్ల వద్ద కమిషన్లు గానీ, జర్నలిస్టుల వద్ద ఇండ్ల స్థలాల కోసం లంచాలు గానీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం లంచం గాని, ఎన్నో ఏళ్ల నుండి బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు కూడా డబ్బులు ఇస్తేనే పదవి ఇస్తానని నీచపు రాజకీయం చేయలేదా భూపాల్ రెడ్డి, గ్రామాలలో మీ బిఆర్ఎస్ నాయకులు అంటున్నారు గతంలో మన మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అని తెలుస్తే చాలు కళ్యాణ లక్ష్మి మరియు సిఎంఆర్ చెక్కులను ఆపేవారు కానీ ఇప్పుడున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క పేదవాడికి కళ్యాణ లక్ష్మి మరియు సీఎంఆర్ చెక్కులను అందిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాలనను ఎంతగానో మెచ్చుకుంటున్నరు.ఈ రోడ్డు సంగతి తర్వాత ఎలాగైనా త్వరలోనే ప్రభుత్వ సహకారంతో మేము రోడ్డును వేయిస్తాం, కానీ అనంతసాగర్ గ్రామంలో సిసి రోడ్డు వేయకుండానే ఐదు లక్షల రూపాయలను గత మాజీ సర్పంచ్ మరియు బిఆర్ఎస్ నాయకులు కలిసి దోచుకున్నారు ముందు వారితో చెప్పి ఆ రోడ్డును వేయించు నీ పక్కనే దొంగలను పెట్టుకొని వేరే వారిని దొంగ దొంగ అనడం ఎంతవరకు సమంజసం భూపాల్ రెడ్డి మీకు దమ్ముంటే ప్రజల పట్ల ప్రేమ ఉంటే ఆ గ్రామంలో సీసీ రోడ్డు వేయించు, పది సంవత్సరాల నుండి రోడ్డు వేయకుండా ఎన్నికల సమయం రాగానే ప్రతి గ్రామానికి రోడ్డు వేస్తామని ప్రతి గ్రామానికి రోడ్డు శాంక్షన్ అయిందని ప్రజలను మభ్యపెట్టం గత పది సంవత్సరాల నుండి రోడ్లను వేయకుండా ఏం చేసినవ్ భూపాల్ రెడ్డి మీకు రోడ్లు వేయడం చేతకాక ఇప్పుడు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎలాగైనా ప్రభుత్వంతో ఒప్పించి ప్రతి గ్రామానికి ఎలాగైనా రోడ్డు వేస్తామని తెలిసి ఏదో మేము ధర్నా చేస్తేనే రోడ్డు వేశారు అని చెప్పుకోవడానికి తప్ప ఈ ధర్నా దేనికి పనికిరాదని మేము గంటపదంగా చెప్తున్నాము ముందుగా మీ కుమారుడు అయినా రోషన్ రెడ్డి మరియు మీ యొక్క కంపెనీ అయినా జె బి ఆర్ ఇన్ఫ్రా కాంస్ట్రాక్షన్ ద్వారా టెండర్ చేసుకున్న రోడ్లు మరియు పూర్తి చేయని రోడ్డులను ముందుగా పూర్తి చేయండి.కావున ఇప్పటినుండి అయినా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన గాని ఎమ్మెల్యే మరియు ఎంపీ గారి పైన గాని తప్పుడు ప్రచారం చేస్తే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో రమేష్ చౌహాన్, సంగన్న న్యాయవాది,పండరి రెడ్డి, మాణిక్యం, మాజీ ఎంపీటీసీలు,నాగబుషన్ రెడ్డి,శివ రెడ్డి,అశోక్ రెడ్డి, వినయ్ మాజీ సర్పంచ్,అంజి రెడ్డి, సంగమేశ్వర్ పాటిల్,శంకర్ మేస్త్రి,మరియు బంద్రంపల్లి, అనంతసాగర్, సత్యగామ, చందాపూర్,జూకల్, గ్రామాల ప్రజలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమం



సాక్ష్యం న్యూస్ .సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి తారా ప్రభుత్వ కళాశాలలో గణిత శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినకేఎల్ విశ్వవిద్యాలయము గ్లోబల్ బిజినెస్ స్కూల్ కు చెందిన పి శరత్ సింహ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలపై పూర్తి అవగాహనను కలిగినప్పుడే వాటిలో విజయాన్ని సాధిస్తారని, ప్రధానంగా జామ్, ఐఐటి, ఇతర ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన పోటీ పరీక్షల కు విద్యార్థులు హాజరయ్యేటప్పుడు ఆయా పరీక్షలకు సంబంధించి పూర్తి పరిజ్ఞానాన్ని కలిగి ఉండడమే కాకుండా పూర్తిగా సంసిద్ధం కావాలని అప్పుడే విజయం సాధ్యమవుతుందని తెలిపినారు. విద్యార్థులకు ఐసెట్ మేనేజ్మెంట్ మరియు ఐఐటి పరీక్షల విధానాన్ని తెలపడమే కాకుండా ఏ విధంగా ఆ పరీక్షలను వ్రాయాలో, ఎటువంటి పుస్తకాలను చదవాలో వివరంగా తెలపడం జరిగింది. సీనియర్ మార్కెటింగ్ మేనేజర్లైన సునీల్ మరియు ప్రవీణ్ లు పోటీ పరీక్షల విధానాన్ని వివరంగా వివరించడం జరిగింది. అనంతరం గణిత శాస్త్ర విభాగానికి సంబంధించి నాలుగవ సెమిస్టర్ లో అత్యధిక మార్పులను సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు మరియు మెమొంటోలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గణితశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సుజాత మాట్లాడుతూ తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి పూర్తిగా సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ మరియు ఇక్కడికి వచ్చి అనేక విషయాలను విద్యార్థులకు విభజించిన రిసోర్స్ పర్సన్ కు టేకర్తజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకు బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటా భగవాన్ నామ సంకీర్తన




చిట్యాల ఫిబ్రవరి 13 (సాక్ష్యం); చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో శ్రీ భావన ఋషి కళానికేతన్ ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా ఇంటింటా భగవాన్ నామ సంకీర్తన సుధా స్రవంతి కార్యక్రమం లో భాగంగా సుంకనపల్లి గ్రామంలో విశ్వకర్మ మనిమయ సంఘం చౌటుప్పల్ అధ్యక్షులు పంతంగి మదనాచారి ఇంటిలో భక్తి కీర్తనగాననీరాజనాలు నిర్వహించారు శ్రీ భావనా ఋషి ఈ సందర్భంగా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ధర్మ నిరసన ధర్మం ప్రచారాన్ని చేశారు కళానికేతన్ ఆధ్వర్యంలో ఇంటింటా భగవాన్నమ సంకీర్తన నిర్వహించడం జరిగింది శ్రీ భవన ఋషి కళానికేతన్ సభ్యులు మాట్లాడుతూ భగవానుడు చంద్రుడి పౌర్ణమి రోజున అనంత ఆకాశం నుండి భూమికి తన వెన్నెల ద్వారా ఆశీ రామృతం ప్రసరించునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడుగు శ్రీరాములు, పోలోజు రాజు,బడుగు బాలరాజు, బడుగు సావిత్రి,కోణం వినోద, ముశం ప్రమీల,పోలోజు వెంకటాచారి,గంజి మార్కండేయులు,గట్టు రవి, పోలోజు కృష్ణ చారి,మార సంగమేశ్వర్,దార హరికుమార్, తిరుమలేష్,సింహాచలం,జ్యోతిష్య శిరోమణి కూరెళ్ళ నరసింహ చారి, పోలోజు నాగ తదితరులు పాల్గొన్నారు.

## షేక్ మహబూబ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



దేవరకొండ: కొండమల్లేపల్లి; ఫిబ్రవరి 13. (సాక్ష్యం) కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాజా మొహిద్దిన్ గారి తండ్రి షేక్ మహబూబ్ గారు మరణించిన విషయం తెలుసుకొని నేడు గుమ్మడవెల్లి గ్రామంలోని వారి స్వగృహంలో షేక్ మహబూబ్ భౌతిక కాయాన్ని నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, పి ఏ సి ఎస్ చైర్మన్ డాక్టర్ వెణుధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బచ్చన బోయిన శ్రీనివాస్ యాదవ్. ఆదిరాల రమేష్ ఎం ఆర్.పి .ఎస్. మైనార్టీ నాయకులు ,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే



దేవరకొండ: ఫిబ్రవరి 13 (సాక్ష్యం) దేవరకొండలో విల్సన్ ఫాస్ట్ ఫుడ్ కొండమల్లేపల్లి మండల కేంద్రంలోనీ ఎస్ వి ఆర్ ఫుడ్ కోర్ట్ చాయి షాప్ ప్రారంభించి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఫుడ్ కోర్ట్, యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్అనంతరం ఎమ్మెల్యే గారిని షాప్ యజమాని శాలువాతో సత్కరించారు.తదనంతరం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి, అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలం పల్లి నరసింహ మాజి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పి పిఏ సిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, జడ్పీటిసి సలహాదారుడు యుగంధర్ రెడ్డి,మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,గ్రామ శాఖ అధ్యక్షులు కైసర్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి

చిట్యాల ఫిబ్రవరి 13(సాక్ష్యం); భారత స్వాతంత్ర్య సమర యోధురాలు, ప్రముఖ ఆంగ్ల కవి, నైటింగేల్ ఆఫ్ ఇండియా గా పిలవబడే సరోజినీ నాయుడు జయంతి కార్యక్రమాన్ని స్థానిక ఆక్సఫర్డ్ స్కూల్లో గురువారం నిర్వహించారు. సరోజినీ చిత్ర పటానికి పూల మాలను వేసి నివాళులు అర్పించారు. ఆమె జయంతి రోజును ఆంగ్ల భాషా దినోత్సవం గా జరుపుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు స్కూల్ లో ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియజేసి శాలువాలతో సత్కరించడం జరిగింది. దేశానికి సరోజినీ నాయుడు చేసిన సేవలను, సాహితీ రంగం పట్ల ఆమెకు గల మక్కువను వక్తలు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. నివాళులు అర్పించిన వారిలో ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయ బృందం బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నమ్ముల ఆనంద కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీం, ఎం ధనలక్ష్మి, ఎస్ జ్యోతి, పి స్వాతి, పి రమాదేవి, ఎన్ మాధవి, జుబేదా, కే మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్ కీర్తి, బి స్వప్న, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు 24 గంటలు వైద్య సేవలు అందించాలి



జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు.ముందుగా సదరం క్యాంప్ నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలిం చారు. డాక్టర్ లతో రోగులతో మాట్లాడారు. రోగులను క్రమ పద్ధతిలో వారికి కేటాయించిన సీట్లలోనే కూర్చోబెట్టి పిలవాలని సదరం నిర్వాహకులకు సూచించారు. చర్మ వ్యాధి సోకిన సంవత్సరంన్నర పాప శంకరపల్లి రన్విత ను కలెక్టర్ పలకరించారు. మెరుగైన వైద్యం అందిస్తామన్నారు.ఆసుపత్రిని ఎల్ల వేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమ త్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనురాధ తో కలిసి వివిధ రకాల సర్జరీలుచేయించుకున్న స్త్రీ పురుషుల వార్డులను కలెక్టర్ సందర్శించి రోగుల ను పలకరించారు.ఎలా ఉన్నారు, ఎక్కడినుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, లేదా డాక్టర్ లు వస్తున్నారా రోజులో ఎన్ని సార్లు వస్తున్నారు టిఫిన్ భోజనం ఇస్తున్నారా అని రోగుల ప్రశ్నలు అడుగుతూ జవాబులు రాబట్టారు. అలాగే కె షీట్ ను పరిశీలించారు. కంటి వైద్య విభాగాన్ని సందర్శించి పరిశీలించారు.సిటీ స్కాన్ ను లిఫ్ట్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.

ఈ పరిశీ లనలో కలెక్టర్ వెంట డాక్టర్ లు కేశవ నాథ్ అశోక్ కంటి వైద్య డాక్టర్ సృజన్ కుమార్ సిబ్బం ది ఖాజా ఫాష తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

దుగ్గొండి సీఐ సాయి రమణ



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):** ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే వారి పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని దుగ్గొండి సిఐ సాయి రమణ హెచ్చరిం చారు.వరంగల్ జిల్లా దుగ్గొండి సర్కిల్ పరిధిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ మాట్లాడుతూ దుగ్గొండి సర్కిల్ పరిధిలో వివిధ గ్రామాలలో ఎక్కడైనా ఎవరైన అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఆ వివరాలను 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యతగా ఉంచుతామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా వల్ల వాగుల చుట్టూ ఉండే పొలాల రైతులు భూగర్భ జలాలు అడుగంటి తీవ్ర నీటి ఎద్దడితో వేసవిలో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. అక్రమ ఇసుక రవాణా దారులు చాలా వరకు ఇసుకను రాత్రి వేళల్లో రవాణా చేస్తున్నట్లయితే మాకు సమాచారం అందించాలని కోరారు. ఇప్పటి నుండి ఎవరైనా అక్రమం గా ఇసుకను రవాణా చేసినట్లు రుజువైతే వివిధ రకాల సెక్షన్లతో కేసులు ఫైల్ చేసి సదరు వాహనా లను సైతం సీజ్ చేయడం జరుగు తుందని అన్నారు. దుగ్గొండి సర్కిల్ పరిధిలోని ఖానాపురం నల్లబెల్లి దుగ్గొండి మండలంలోని వాగులు కాలువలు నుండి ముందస్తు అనుమతులు లేకుండా ఇసుక తరలించడం చట్ట విరుద్ధమని దీనిని అతిక్రమించి ఎవరైన వ్యవహరించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అక్రమ ఇసుక రవాణాను నిరోదించేందుకు పోలీస్ వారితో ప్రజలు కూడా ఏకమై అందరు సహకరించాలన్నారు. అక్రమంగా ఇసుక తరలించేందుకు ఎవరు ప్రయత్నించవద్దని కోరారు.

## స్టేజ్ -02 అధికారుల పాత్ర కీలకం



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సాక్ష్యం (మెదక్ ప్రతినిది)** గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జడ్పిటిసి ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి.స్టేజ్-02 రిటర్నింగ్ ఆఫీసర్స్ శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని గ్రామ పంచాయతీ ఎన్నికలలో స్టేజ్ -02 అధికారులు కీలకంగా వ్యవహరించాలని ఈయనే కౌంటింగ్ చేసి ఫలితాలు ప్రకటించే అధికారిగా ఉంటారన్నారు.. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కౌంటింగ్ రోజు నిబద్ధతతో పని చేయాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించుకోవాలని,పోలింగ్ కేంద్రాలను పరిశీలించుకుని మౌలిక వసతులు సరిగా ఉన్నాయా లేదా లేకపోతే సంబంధిత ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళ్లి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. రెండో రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లతో విధులు నిర్వహించే వారితో వెళ్లి పోలింగ్ కేంద్రాల్లో ఉండి మరుసటి రోజు ఎన్నికల నిర్వహించుకుని వార్డ్ వైజ్ , కౌంటింగ్, సర్పంచ్ కౌంటింగ్ చేసి ఉపసర్పంచిని ఎన్నిక చేసుకోవాల్సి ఉంటుంది అన్నారు, ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ వార్డ్ మెంబర్స్, సర్పంచ్ ఎంపికలో ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా పక్కా ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, విద్యాశాఖ అధికారి రాధా కిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి,సంబంధిత స్టేజ్-02అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన కొండా సురేఖ..



27కు విచారణ వాయిదా

**నాంపల్లి :** సినీ నటుడు అక్కినేని నాగార్జున, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వేర్వేరుగా దాఖలు చేసిన పరువు నష్టం క్రిమినల్ కేసుల్లో ఎట్టకేలకు మంత్రి కొండా సురేఖ గురువారం కోర్టుకు హాజరయ్యారు. ప్రజాప్రతినిధుల కోర్టు జడ్జి శ్రీదేవి ఇటీవల జారీ చేసిన ఆదేశాల మేరకు రెండు కేసుల్లోనూ ఆమె ముద్దాయి కావడంతో తప్పనిసరిగా కోర్టుకు హాజరుకావాలనే నింబంధనలను పాటిస్తూ కోర్టుకు హాజరయ్యారు.గతేడాది గాంధీ జయంతి సందర్భంగా లంగర్‌హౌజ్‌లోని బాపూ ఘాట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె చేసిన అనుచిత వ్యాఖ్యలపై వేర్వేరుగా పిటిషన్లను దాఖలు చేశారు. సాక్షుల వాంగ్మూలాల్ని, సాక్షాధారాల్ని కోర్టుకు సమర్పించిన తర్వాత వేర్వేరుగా రెండు కేసుల్ని నమోదు చేసింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల కోర్టుకు హాజరుకాలేకపోయినట్టు ఆమె తరపున న్యాయవాది ఇప్పటివరకు గైర్హాజరు పిటిషన్లను కోర్టుకు దాఖలు చేశారు. తప్పనిసరిగా కోర్టుకు హాజరుకావాలని కోర్టు నిబంధన విధించడంతో ఆమె కోర్టుకు తప్పనిసరిగా హాజరు కావాల్సి వచ్చింది. కోర్టు ఎదుట హాజరైన పిదప విచారణను ఈ నెల 27కు వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పలు టీవీ ఛానళ్లు, పత్రికలు ఆమె చేసిన వ్యాఖ్యల్ని ప్రసారం చేశాయని, నాగార్జున, కేటీఆర్‌లపై వారి పరువుకు భంగం కల్గించేవిధంగా తీవ్ర వ్యాఖ్యలు చేసినట్టు ఆమె చేసిన ప్రసంగానికి సంబంధించిన వీడియో, ఆడియోలను నిక్షిప్తం చేసిన పెన్‌డ్రైవ్‌ను, ప్రముఖ పత్రికల్లో ప్రచురితమైన క్లిప్పింగ్‌లను సాక్షాధారాలుగా కోర్టుకు సమర్పించారు. సాక్షుల, సాక్షాధారలను పరిగణలోకి తీసుకుని విచారణ చేపట్టనుంది.

# ముదిరాజుల కులదేవత పెద్దమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టాపన



ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్

**సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి13 దంతాలపల్లి ప్రతినిధి:** దంతాలపల్లి మండలంలోని దాట్ల గ్రామములో ముదిరాజుల కుల దైవమైనటువంటి శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ కార్యక్రమంలో పాల్గొని ముదిరాలను ముదిరాజుల కులదేవత శ్రీ పెద్దమ్మ తల్లి గురించి మాట్లాడడం జరిగింది.తెలంగాణలో ముదిరాజులు బీసీ సామాజిక వర్గంలో మొదటి స్థానాల్లో ఉండికూడా వారు ఎంతో పేదరికంలో జీవిస్తున్నారు, వారిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు గత కొన్ని సంవత్సరాలుగా ముదిరాజులు వారి వారి గ్రామంలో వారి యొక్క కులాదైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి ఇది ముదిరాజుల ఆత్మగౌరవం వారి యొక్క కుల దేవతలను కొలుసుకోవడం జిల్లాలో ఇప్పటికే చాలా గ్రామాల్లో ముదిరాజులు శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయాలు నిర్మించుకొని వారు ఆరాధించడం జరుగుతుంది శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో వారి కుటుంబాలు పిల్లలు వారి యొక్క అభివృద్ధి దినదిన అభివృద్ధి చెందాలని వారు అందరూ చల్లగా ఉండాలని ఆ యొక్క దేవతను కోలవడం జరుగుతుంది ముదిరాజుల కొరకు ఒక ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేసి నేటికీ ఇలాంటి ఖర్చు లేకుండా ఉండడం చాలా బాధాకరమైన విషయం అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా 1000కోట్లు బడ్జెట్ పెట్టి ముదిరాజులను పేదరికం నుంచి వారిని అభివృద్ధివైపు పయనించే విధంగా తోడ్పడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఇటీవల అకాల వర్షంతో చెరువులు తెగి చెరువుల ఉప్పొంగే చాపలన్నీ కూడా వెళ్లిపోవడం ఎంతో ఆర్థిక నష్టం వాటిల్లందున రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సొసైటీకి నష్ట పరియరం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి నీళ్లం దుర్గేష్ ముదిరాజ్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బండి సతీష్ ముదిరాజ్ మహబూబాబాద్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చిల్లా సహదేవ్ ముదిరాజ్ డి.ఎఫ్.సి.ఎస్ చీఫ్ ప్రమోటార్ కొత్తూరు రమేష్ ముదిరాజ్ మహబూబాబాద్ నియోజ కవర్గం ఇంచార్జి గుండా వెంకన్న ముదిరాజ్ హై కోర్టు అడ్వొకేట్ జెట్టి చంద్రశేఖర్ ముదిరాజ్ జిల్లా ప్రమోటార్స్ పిట్టల ధనుంజయ్ ముదిరాజ్ లింగాల పిచ్చయ్య ముదిరాజ్ మారబోయిన వెంకటేశ్వర్లు జిల్లా యూత్ నాయకులు జిన్నే కృష్ణ ముదిరాజ్ దాట్ల సొసైటీ అధ్యక్షు లు పంజా వెంకన్న ముదిరాజ్ పంజా జనార్దన్ ముదిరాజ్ బాతెం వెంకటయ్య ముదిరాజ్ మరిపెడ అధ్యక్షులు బయ్యా ఉపేందర్ ముదిరాజ్ ఇనుగుర్తి అధ్యక్షులు మల్లం యాకయ్య ముదిరాజ్ పెద్ద వంగర ఇంచార్జి దయాకర్ ముదిరాజ్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గంగారాబోయిన రమేష్ ముదిరాజ్ దంతలపల్లి ప్రధాన కార్యదర్శి సాదు రాములు ముదిరాజ్ బాధ నర్సయ్య ముదిరాజ్ పంజా నరేష బత్తామ్ దేవేందర్ నెల్లికుదురు యూత్ నాయకులు దుస్సా యాక య్య రెడ్యాల సొసైటీ నాయకులు రవీందర్ వెంకన్న, యాక య్య,సూరయ్య వివిధ గ్రామాల ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

## ఏడుపాయల జాతరలో పార్కింగ్ నిర్వహణ పక్కా ప్రణాళికతో జరగాలి



కలెక్టర్ రాహుల్ రాజ్

**సాక్ష్యం (మెదక్ ప్రతినిది)** గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పార్కింగ్ ప్రణాళికపై సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, దేవాదాయ, పోలీస్, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జాతరలో పార్కింగ్ ఏర్పాట్ల ప్రణాళికపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా జాతర నిర్వహణ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా మూడు రోజులు పార్కింగ్ నిర్వహణ పకడ్బందీగా జాతర చర్యలు చేపడుతున్నామన్నారు. జాతరలో సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయడానికి గ్రామపంచాయతీ ద్వారా. చర్యలు తీసుకుంటున్నామన్నారు . క్షేత్రస్థాయిలో ఏడుపాయల జాతర నిర్వహణ ప్రదేశాలను అధికారులు పరిశీలించుకుని లోటు పాట్లను సవరించుకొని, పగడ్బందీగా జాతర నిర్వహించాలన్నారు.అనంతరం వనదుర్గ అమ్మవారి జాతర నిర్వహణ వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఏడుపాయల టెంపుల్ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సంబంధిత పోలీస్, దేవాదాయ , పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజేతకు అభినందన



**కోదాడ ఫిబ్రవరి 13 (సాక్ష్యం)** 2025 జేఈఈ మెయిన్స్ లో 95.37% మార్కులు సాధించిన గణపవరం గ్రామానికి చెందిన మెకానిక్ కొల్లిశెట్టి వెంకన్న కుమారుడు కొల్లిశెట్టి వంశీ ఇంకా ఎన్నో విజయాలు అందుకొని గ్రామానికి వారి తల్లిదండ్రులకీ మంచి గౌరవాన్ని తేవాలని కోరుకుంటూ మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## హైదరాబాద్‌లోని కేఎల్ యూనివర్సిటీలో మాస్టర్ క్లాస్ సెమినార్ నిర్వహణ



హైదరాబాద్ అజీజ్ నగర్‌లోని కేఎల్ విశ్వవిద్యాలయం లో గురువారం మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసెస్ సాధించడం ఎలా- యుపిఎస్సీ మాస్టర్ క్లాస్ అనే అంశం పైన సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని 21ఎస్టీ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ విద్యార్థులతో మాట్లాడుతూ..మీరు సమాజం పట్ల అంకితభావం మరియు ఇష్టం తో పనిచేసినప్పుడు; ప్రకృతి కూడా మీ మంచి పనికి మద్దతు ఇస్తుందని, యుపిఎస్సీలో అర్హత సాధించడం ద్వారా సమాజానికి మంచి చేయడం సాధ్యమవుతుంది అని ఆయన అన్నారు.తన వ్యక్తిగత నిధులు మరియు ప్రజా సహకారాలను ఉపయోగించి మణిపూర్‌లోని మారుమూల ప్రాంతంలో 100 కిలోమీటర్ల రహదారి నిర్మించిన మిరాకిల్ మ్యాన్‌గా ప్రసిద్ధి చెందిన శ్రీ ఆర్మ్‌స్ట్రాంగ్ పేమ్, ఐఏఎస్ యొక్క స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని ఉదాహరణగా చెబుతూ కృష్ణ ప్రదీప్ ప్రతి విద్యార్థి ఆయనలా ఆలోచించాలి అన్నారు.21st సెంచరీ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ డిగ్రీతో పాటు యుపిఎస్సీ కోసం ఎలా ప్రిపేర్ కావాలి , దీని ఎలా బాలన్స్ చేసుకోవాలో విద్యార్థులకు చెప్పారు.ఉన్నత విద్యాసంస్థల విద్యార్థులు మాత్రమే యుపిఎస్సీలో విజయం సాధిస్తారనే అపోహను ఆయన తోసిపుచ్చారు. క్రమశిక్షణా తో చదివితే ఎవరికైనా సివిల్స్ సాధించడం తేలిక అని అన్నారు.ఈ సదస్సు లో , 21st సెంచరీ అకాడమీ రచించిన పుస్తకాలను ఆవి ష్కరించి విశ్వవిద్యాలయ లైబ్రరీలో అందుబాటులో ఉంచారు. మూడ వ సంవత్సరం విద్యార్థులు ప్రవళిక మరియు షహ్నా విద్యార్థులకు స్వాగతం పలికారు.

స్టూడెంట్ ప్రోగ్రెషన్ అండ్ ట్రైనింగ్ అసోసియేట్ డీన్ డాక్టర్ బి. రవి, స్టూడెంట్ ప్రోగ్రెషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ & కోఆర్డినేటర్ డాక్టర్ సుభ్రాంగీనీ దాస్, వింగ్స్ మీడియా మరియు జీ-5 మీడియా నుండి శ్రీ గిరి ప్రకాష్ మరియు శ్రీ గణేష్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఆపద్బాంధవ చెక్కుల పంపిణీ

* దంతాలపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ చేతులమీదుగా



**సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి13 దంతాలపల్లి ప్రతినిధి** ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డా,, రాంచంద్రునాయక్ సహకారంతో దంతాలపల్లి మండలంలోని వేములపల్లి గ్రామం పంతులు తండాకి చెందిన బానోత్ లక్ష్మికి ముప్పైతొమ్మిది వేలరూపాయల సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును అందచేసిన ఏఎంసి వైస్ చైర్మన్ దంతాలపల్లి మండల అధ్యక్షులు భట్టు నాయక్. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండగాని సైదులు దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న,సందు లింగయ్య,బర్పాటి రామనర్సు,బానోత్ హెమ్లా, గుమ్మడవెల్లి సతీష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్‌హౌస్‌లో కోడిపందేలు..

ఫామ్‌హౌస్‌లో పోలీసులు
స్వాధీనం చేసుకున్న నగదు



**హైదరాబాద్:** నగరశివారులోని మొయినాబాద్ మండలం తొల్కట్టలో జరిగిన ఘటనతో తనకు సంబంధం లేదని భారాస ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పోలీసుల నోటీసులకు పూర్తి వివరణ ఇస్తానని, విచారణకు సహకరిస్తానని చెప్పారు. జరిగిన ఘటన, పోలీసుల నోటీసుల నేపథ్యంలో ఆయన ప్రకటన జారీ చేశారు.''2018లో కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన అన్ని వ్యవహారాలను నా మేనల్లుడు జ్ఞాన్‌దేవ్ రెడ్డి చూసుకుంటున్నారు. అక్కడ ఫామ్ హౌస్, గెస్ట్ హౌస్ లేవు. కేవలం మామిడి, కొబ్బరి తోట, పనివారి కోసం రెండు గదులు మాత్రమే ఉన్నాయి. నా ప్రమేయం లేకుండానే తోటను వర్రా రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి కౌలుకు ఇచ్చినట్లు నిన్నటి ఘటన తర్వాత జ్ఞాన్‌దేవ్ రెడ్డి నుంచి తెలిసింది. వర్రా రమేష్ కుమార్ రెడ్డి కూడా ఆ తోటను ఎం.వెంకటపతి రాజుకు కౌలుకు ఇచ్చారని.. నిన్నటి వరకు నా దృష్టికి రాలేదు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని నిన్నే పోలీసులకు ఫిర్యాదు చేశా. మీడియాలో వస్తున్నట్లు ఆ తోటలో ఏమైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగి ఉంటే వాటికి, నాకు ఎలాంటి సంబంధం లేదు. ఘటన జరిగిన రోజు నేను హైదరాబాద్‌లో లేను. వరంగల్‌లో ఎల్లమ్మ పండుగ కార్యక్రమంలో ఉన్నా. కేవలం రాజకీయంగా నన్ను ఇబ్బంది పెట్టడానికే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క చిన్న కేసు కూడా లేకుండా ప్రజా సేవకే అంకితమయ్యా. చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోను. భూమి యజమానిగా పోలీసులు నాకు నోటీసు ఇచ్చారు.. దానికి పూర్తి వివరణ ఇస్తా. సామాజిక మాధ్యమాల్లో నాపై దుష్ప్రచారం చేస్తున్న వ్యక్తులకు లీగల్ నోటీసులు పంపిస్తా'' అని ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.తొల్కట్ట ఫామ్‌హౌస్‌లో మంగళవారం పొద్దుపోయాక పోలీసులు నిర్వహించిన దాడుల్లో మొత్తం 61 మంది చిక్కిన విషయం తెలిసిందే. వారి వద్ద రూ.30 లక్షల నగదు, జూదక్రీడలో ఉపయోగించే రూ.కోటి విలువైన బెట్టింగ్ కాయిన్లు దొరికాయి. పోలీసులు 50 కార్లు, 80 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఎక్కువ మంది వ్యాపారులే. అందరికీ నోటీసులిచ్చి వదిలేశారు. పోలీసులు వస్తున్న విషయం తెలుసుకుని కొందరు పరారయ్యారు. దాంతో పరారైన వ్యక్తులెవరనే దానిపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు.



# తడిపై జుట్టు దువ్వితే ఏం జరుగుతుందో తెలుసా?

కొంత మంది రోజూ స్నానం చేసే క్రమంలో తలస్నానం చేస్తుంటారు. మరికొందరికి జుట్టు కాస్త డల్‌గా, రఫ్‌గా కనిపించిన వెంటనే తలస్నానం చేయడం అలవాటు ఉంటుంది. మరి, ఇలా చేయడం మంచిదేనా? అసలు ఎన్ని రోజులకోసారి తలస్నానం చేయాలి? తలస్నానం చేసే ముందు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? లాంటి ప్రశ్నలకు సమాధానాలు ఇప్పుడు తెలుసుకుందాం.

ఎన్ని రోజులకోసారి చేస్తున్నారు?

వాతావరణ కాలుష్యం, దుమ్ము, ధూళి, పొగ లాంటి రకరకాల కారణాల వల్ల జుట్టు తొందరగా రఫ్‌గా, డల్‌గా మారిపోతుంది. దీంతో జుట్టు తిరిగి మృదువుగా, ఆరోగ్యంగా కనిపించాలని వెంటనే తలస్నానం చేసేస్తుంటాం. కానీ, అలా ఎన్నిరోజులకోసారి చేస్తున్నారో ఎప్పుడైనా గమనించారా? జుట్టు జిడ్డుగా ఉంటే నిపుణుల సలహా మేరకు రెండు రోజులకోసారి తలస్నానం చేయాలని.. ఒకవేళ మీది సాధారణ, పొడి జుట్టు అయితే వారానికి రెండుసార్లు మాత్రమే తలస్నానం చేయాల్సి ఉంటుందంటున్నారు. ఇలా ఎప్పుడు, ఎన్నిసార్లు చేసినా గాఢత తక్కువగా ఉండే షాంపూనే ఉపయోగించాలని సూచిస్తున్నారు.

తలస్నానానికీ పద్ధతుంది

తలస్నానం చేయాలనుకునే ముందుగా జుట్టు చిక్కులు తీసి బాగా దువ్వుకోవాలి. ఫలితంగా తలస్నానం చేసేటప్పుడు జుట్టు రాలడం కొంతవరకు తగ్గించుకోవచ్చు. అలాగే బిరుసుగా ఉన్న వెంట్రుకలు కూడా తెగిపోకుండా ఉంటాయి. ముందుగా నీళ్లతో జుట్టుని బాగా తడపాలని నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు నీళ్లలో షాంపూను కలిపి.. ఈ మిశ్రమాన్ని తలపై పోసుకొని.. కుదుళ్లను రెండు నిమిషాల పాటు గుండ్రంగా రుద్దుతూ మసాజ్ చేయాలని తెలిపారు. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల కుదుళ్లు బాగా శుభ్రపడి రక్తప్రసరణ బాగా జరుగుతుంది. జుట్టు రాలిపోయే సమస్య కూడా తగ్గుముఖం పడుతుందని చెబుతున్నారు.

గోరువెచ్చని నీరే!

ముఖ్యంగా తలస్నానం చేసేటప్పుడు మరీ చల్లని లేదా బాగా వేడిగా ఉండే నీళ్లను ఉపయోగించకూడదని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేస్తే కుదుళ్ల లోపల ఉండే సెబేషియస్ గ్రంథులు దెబ్బతింటాయని అంటున్నారు. ఫలితంగా ఆ ప్రాంతంలో జుట్టు పల్చగా అయిపోయి, తేమను కూడా కోల్పోతుందని తెలిపారు. అందుకే తలస్నానానికి ఉపయోగించే నీళ్లు మరీ చల్లగా కాకుండా, మరీ వేడిగా కాకుండా గోరు వెచ్చగా ఉండేలా చూసుకోవడం ఉత్తమమని సూచిస్తున్నారు.

కండిషనర్‌తో ఫినిషింగ్ టచ్

మనలో చాలామంది తలస్నానం చేసి పని పూర్తైపోయిందనుకుంటారు. కానీ, తలస్నానం చేశాక జుట్టుకి కండిషనర్ రాసుకోవడం అన్నింటికంటే ముఖ్యమైందని అంటున్నారు. కండిషనర్ రాసుకోవడం వల్ల చివర్లు చిట్లకుండా జాగ్రత్తపడచ్చని సూచిస్తున్నారు. అలాగే జుట్టు మృదువుగా, పట్టుకుచ్చులా మారడమే కాకుండా.. కండిషనర్ జుట్టు తేమను కోల్పోకుండా చేస్తుందని వివరిస్తున్నారు.

తడి తలను దువ్వకండి

తలస్నానం చేసి రాగానే చాలా మంది దువ్వుతుంటారు. అయితే, తల స్నానం చేసిన తర్వాత కుదుళ్లు బాగా మెత్తబడి ఉంటాయి. ఇలాంటి సమయంలో తల దువ్వితే ఎక్కువగా జుట్టు రాలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు అంటున్నారు. అందుకే ఎప్పుడూ తడి తలను దువ్వే ప్రయత్నం చేయకూడదని సూచిస్తున్నారు. ముందు జుట్టును బాగా ఆరబెట్టుకుని, ఆ తర్వాతే దువ్వుకోవాలని సలహా ఇస్తున్నారు. అలాగే తడిగా ఉన్న తల తొందరగా ఆరిపోవాలని టవల్ పెట్టి తెగ తుడిచేస్తూ ఉంటారని.. కానీ అలా చేయకూడదని తెలిపారు. ఇలా చేస్తే జుట్టు నిర్జీవంగా మారిపోతుందని.. అందుకే వీలైనంత వరకు జుట్టుని సహజంగానే ఆరనివ్వాలని సలహా ఇస్తున్నారు. అలాగే తలను ఆరబెట్టుకోవడానికి డ్రయర్స్, బ్లోయర్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం కూడా వీలైనంత తగ్గించేయడం మంచిదని.. వీటివల్ల జుట్టు సహజసిద్ధమైన తేమను కోల్పోతుందని వివరిస్తున్నారు.

# ఇలా చేస్తే దాంపత్య జీవితం సూపర్!

- దంపతులిద్దరూ ఇలా చేస్తే బంధం మరింత దృఢం!
- కాస్త రోమాన్స్ జోడించాలని నిపుణులు సూచన!

మీ భాగస్వామికి ఎప్పుడైనా ఐ లవ్ యూ చెప్పారా? కనీసం హగ్, కిస్ అయినా ఇచ్చారా? ఇవన్నీ ప్రేమికులు చేసుకుంటారు పెళ్లి అయ్యి పిల్లలు ఉన్నారు మనకెందుకు అనుకుంటున్నారా? కానీ, ఇలా అనుకోకుండా భార్యాభర్తలిద్దరూ అప్పుడప్పుడూ ఇలా గడిపితే వారిద్దరి మధ్య బంధం మరింత బలపడుతుందంటున్నారు నిపుణులు. ఇంకా, కేవలం ప్రేమను పంచుకోవడమే కాకుండా.. ఒకరి అభిరుచుల్ని మరొకరు గౌరవించుకోవడం, ఓదార్పునివ్వడం, సర్‌ప్రైజ్ చేసుకోవాలని అంటున్నారు. అయితే వీటికి కాస్త రొమాన్స్ కూడా జోడిస్తే ఆ బంధంలోని మధురానుభూతి మరింత పెరుగుతుందని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఇందుకోసం ఏం చేయాలో నిపుణులు చెబుతున్నారు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఐ లవ్యూ చెబుతున్నారా?

ఐ లవ్యూ అంటే ప్రేమికులే చెప్పుకుంటారని అనుకుంటుంటారు చాలా మంది. కానీ, భార్యాభర్తలు కూడా ఈ మాట చెప్పుకోవాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇలా చెప్పుకోకపోతే ప్రేమ లేదని కాదు.. అలాగని రోజూ చెప్పినా బోర్ కొడుతుందంటున్నారు. అందుకే అప్పుడప్పుడూ విభిన్న రీతుల్లో, వేర్వేరు భాషల్లో ఐలవ్యూ చెప్పడానికి ప్రయత్నించాలని సూచిస్తున్నారు. ఇది ఇద్దరికీ సరదానూ పంచుతుందట. ఇక వాలెంటైన్స్ డే, పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేక సందర్భాల్లో మీ భాగస్వామికి నచ్చిన మంచి కానుక కొని దాన్ని ఇస్తూ ఈ మాట చెబితే మరింత సర్‌ప్రైజింగ్‌గా ఉంటుందని సలహా ఇస్తున్నారు.

### కాసేపైనా నవ్వుకోండి

హాయిగా నవ్వుకోవడం వల్ల జీవితంలోని బాధల్ని మరిచిపోతాం. అందుకే భార్యాభర్తలు కలిసి నవ్వుకోవడం వల్ల వారి మనసుల్ని కూడా మరింత దగ్గర చేస్తుంది. కాబట్టి ఖాళీ సమయాల్లో దంపతులిద్దరూ కలిసినప్పుడు అనవసర విషయాలతో కాలక్షేపం చేయకుండా జోక్స్, నవ్వు తెప్పించే చిన్నప్పటి సంగతులు వంటివి పంచుకోవాలని సూచిస్తున్నారు. అలాగే ఉదయం లేదా సాయంత్రం ఇద్దరూ కలిసి చేతిలో చెయ్యేసి కాసేపు అలా నడుస్తూ రొమాంటిక్ వాక్ చేయడం మంచిదని చెబుతున్నారు. అలాగే సమయం దొరికినప్పుడైనా ఇద్దరూ కలిసి తమకు నచ్చిన కామెడీ, రొమాంటిక్ సినిమాలు చూస్తుండాలి. ఇలా వీలైనప్పుడల్లా దంపతులిద్దరూ కలిసి రొమాంటిక్‌గా గడపడం వల్ల వారి మధ్య సాన్నిహిత్యం మరింతగా పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు వివరిస్తున్నారు.

### నచ్చేలా.. మెచ్చేలా!

అయితే, దంపతులిద్దరూ రోజూ ఎవరి పనులతో వారు బిజీగా గడుపుతుంటారు. ఫలితంగా ఒకరినొకరు పట్టించుకునే సమయం దొరక్కపోవచ్చు. అయితే కనీసం సెలవు రోజునో, అలా బయటకు వెళ్లినప్పుడో, లేదంటే ఏవైనా పండగలు, ప్రత్యేక సందర్భాలప్పుడో ఒకరికొకరు ఆకర్షణీయంగా కనిపించేలా అందంగా రెడీ కావాలని చెబుతున్నారు. అక్కడితో ఆగిపోకుండా ఆ క్షణం మీ భాగస్వామిపై మీకున్న ఫీలింగ్‌ని వారితో చెప్పేయాలని అంటున్నారు. దగ్గరికి తీసుకొని లేదంటే నుదుటిపై ఓ ముద్దు పెడుతూ, ప్రేమగా హత్తుకుంటూ రొమాంటిక్‌గా మీ మనసులోని భావాల్ని వ్యక్తం చేయాలని సూచిస్తున్నారు. ఇంకా నువ్వు ఈ చీరలో చాలా బాగున్నావ్! నీ వల్ల చీరకే అందం వచ్చింది తెలుసా..,

మీరు ఈ డ్రస్సులో మన్మథుడిలా ఉన్నారు ఇలాంటివి చెబితే ఎదుటివారు ఎంతో హ్యాపీగా ఫీలవుతారట. ఇలా చెప్పడం వల్ల ఇద్దరి మధ్య ప్రేమ హద్దులు దాటుతుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు నిపుణులు.



# రోజూ ఆఫీసుకు విమానంలో వెళ్లి వస్తోంది!



అడిగితే డబ్బు సేవ్ చేస్తున్నా అంటోంది! విమాన ప్రయాణం చేయడం అంటే చిన్న పిల్లలు దగ్గరి నుంచి పెద్దల వరకు అందరూ ఇష్టపడుతుంటారు. తక్కువ సమయంలో ఎక్కువ దూరం, సౌకర్యవంతమైన ప్రయాణం కావడం వల్ల చాలా మంది ఫ్లైట్ జర్నీ వైపు మొగ్గు చూపుతారు. అయితే విమాన ప్రయాణం అనేది ఒకటి, రెండు రోజులైతే ఎక్కువ ఇబ్బంది అనిపించదు. కానీ, డైలీ ప్రయాణం చేయాలంటే కాస్త ఆలోచించాల్సిన విషయమే. కానీ ఓ మహిళ మాత్రం రోజూ 700 కిలోమీటర్లు ప్రయాణించి మరీ ఆఫీసుకు వెళుతోంది. పైగా ఇలా రోజూ విమానంలో ఆఫీసుకి వెళ్లడం వల్ల అటు కుటుంబాన్ని, ఇటు తన వృత్తి జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకుంటున్నానంటోంది. అందుకే ఆమెను సూపర్ కమ్యూటర్ అంటుంటారు అందరూ. ఇంతకీ ఆ మహిళ ఎవరు? అలా వెళ్లడానికి కారణం ఏంటి? అనే తదితర వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.సూపర్ కమ్యూటర్‌గా పిలువబడే ఆ మహిళే, మలేషియాలో ఉండే భారత సంతతికి చెందిన రాచెల్ కౌర్. రాచెల్ వాళ్లది మలేషియాలో స్థిరపడిన భారతీయ కుటుంబం. వాళ్లు పెనాంగ్‌లో నివసిస్తున్నారు. రాచెల్‌కు ఇద్దరు పిల్లలు కాగా, అందులో అబ్బాయికి 12 ఏళ్లు, పాపకు 11 సంవత్సరాలు. కౌర్ చదువు పూర్తయిన తర్వాత అక్కడి ఎయిర్ ఆసియా విమానయాన సంస్థలో జాబ్ వచ్చింది. కానీ, ఆఫీస్ 354 కిలోమీటర్ల దూరంలోని కౌలాలంపూర్‌లో ఉంది. దీంతో రోజూ అంత దూరం వెళ్లి రావడం సాధ్యమయ్యే పని కాదు. అలాగని ఉద్యోగం మానేయలేదు. అందుకే కొంచెం ఇబ్బంది అనిపించినా ఆఫీస్‌కు దగ్గర్లోనే సింగిల్‌గా అద్దెకు ఉండేది. ఈ క్రమంలో పిల్లల్ని మిస్సయ్యేది. దీంతో వారాంతాల్లో ఇంటికి వచ్చేసేది. కానీ, ఇప్పుడు బాబు, అమ్మాయి స్కూల్‌కు వెళుతున్నారు. పరీక్షల ఒత్తిడీ ఉంటుంది. అందుకే వాళ్లతో రోజూ కాసేపు గడపడం ఎంతో ముఖ్యమనిపించి గతేడాది ఓ నిర్ణయం తీసుకుంది. అదే ఆఫీసుకి డైలీ విమానంలో వెళ్లి రావడం. కేవలం నిర్ణయం తోటి సరిపెట్టలేదు. అందుకు తగ్గట్టుగా ప్రణాళిక వేసుకుంది.

ఫలితం ఈ ఫ్లైట్ జర్నీతో ప్రయాణ సమయం కలిసిరావడంతో పాటు దానికి తోడు కుటుంబంతో ఉంటున్నందుకు చాలా సంతోషంగా ఉంటుంది.

# ఇంట్లో వైర్లు, బోర్డులు బయటకు కనిపిస్తున్నాయా?

ఇలా చేస్తే రూమ్ అందంగా కనిపిస్తుందట!ప్రస్తుత ఆధునిక యుగంలో చాలా వస్తువులు వైర్‌లెస్‌గానే వస్తున్నాయి. కానీ, కొంత మంది ఇళ్లలో టీవీ, వైఫై లాంటి ఎలక్ట్రానిక్ పరికరాల కేబుల్స్, బాక్సులు బయటకు కనిపిస్తూ గది అందాన్ని చెడగొడుతుంటాయి. ఒకవేళ మీ సొంత ఇళ్లు అయితే, ఇష్టారీతిన మార్పులు చేసుకోవచ్చు. కానీ అద్దె ఇంట్లో ఉంటే ఈ పని అంత ఈజీగా జరగదు. డ్రిల్స్, గోడలకు మేకులు కూడా కొట్టనీయకుండా అడ్డు చెబుతుంటారు ఓనర్స్. దీంతో వైర్లు, కరెంట్ బోర్డులు బయటకు కనిపించినా ఏం చేయలేక ఇబ్బంది పడుతుంటారు. కానీ, ఈ టిప్స్ పాటిస్తే గోడకు ఎలాంటి డ్రిల్స్ లేకుండానే వీటిని కనిపించకుండా చేయచ్చంటున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఫర్నీచర్ వెనుక:**

ఫర్నీచర్ వెనుక భాగంలో కేబుల్స్ కనిపించకుండా పెట్టడం చాలా సులభమైన మార్గం. గమ్‌తో కూడిన క్లిప్పుల్ని ఉపయోగించి ఫర్నీచర్ కాళ్లు, వెనుక భాగంలో వైర్లను పెట్టి అతికించాలి. ఇలా చేయడం వల్ల గోడను కనీసం టచ్ కూడా చేయకుండానే వైర్లు కనిపించకుండా చేయవచ్చు. ఇంకా ఈ క్లిప్పులను ఏ సమయంలోనైనా సులభంగా తీసి కొత్త ప్రదేశంలోకి కూడా మార్చుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.


కేబుల్ మేనేజ్‌మెంట్ బాక్సులు: సాధారణంగా టీవీ ఉండే ప్రదేశంలో వైఫైతో పాటు ఇతర రకాల వైర్లు ఉంటాయి. ఇవన్నీ ఒకే చోట ఉండి గందరగోళంగా కనిపిస్తుంటాయి. అయితే, ఇలాంటి సమస్యకు కేబుల్ మేనేజ్‌మెంట్ బాక్సులతో చక్కటి పరిష్కారం ఉందని నిపుణులు అంటున్నారు. ఇంకా ప్రస్తుతం మార్కెట్లో రకరకాల బాక్సులు లభిస్తున్నాయని.. వీటిని ఉపయోగించి చాలా అందంగా చేసుకోవచ్చంటున్నారు.

**కేబుల్ కవర్స్:** కొంతమందికి ఇంట్లో చాలా దూరం పాటు వైర్లను వేయాల్సిన అవసరం ఉంటుంది. ఇలాంటి వారు ఎలాంటి డ్రిల్ వేయకుండానే వాడే కేబుల్ కవర్సును ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటిలో వైర్లను పెట్టి ఒకసారి రంగు వేస్తే గోడలోనే కలిసిపోతుందని వివరిస్తున్నారు. ఫలితంగా గోడకు ఎలాంటి ఇబ్బంది కలగదని సలహా ఇస్తున్నారు.

**వాల్ ప్యానెల్స్:** ఇవే కాకుండా ఇంకా మీకు ఓపిక ఉంటే వెయిన్స్కోటింగ్ పద్ధతితో క్లాసిక్ లుక్ వచ్చేలా చేసుకోవచ్చని సూచిస్తున్నారు. దీనికి డ్రిల్స్ వేయడం, మేకులు కొట్టడం, గోడను కట్ చేయాల్సిన అవసరం ఉండదని చెబుతున్నారు. దీనిని గోడకు ఒక ఇంచు బయటకు వచ్చేలా పెట్టుకుని.. వైర్లను అందులో తిప్పాలని సలహా ఇస్తున్నారు.

**యాక్సెంట్ ప్యానెల్స్:** టీవి, డెస్క్ ఎక్కడైనా సరే వైర్లు కనిపించకుండా ఈ యాక్సెంట్ పాన్యెల్స్ ఉపయోగించుకోవచ్చని సూచిస్తున్నారు. వీటిని వాడడం వల్ల ఎలాంటి గందరగోళం లేకుండా అందంగా కనిపిస్తుందని వివరిస్తున్నారు. వీటిని చెక్క, టైల్స్తో కూడా చేసుకోవచ్చని చెబుతున్నారు.

**డెకరేషన్:** ఇవేవీ కాకుండా చాలా సులభంగా, చౌకగా అయిపోయే మరో మార్గం డెకరేషన్. మీ ఇంట్లోని వైర్లు కళావిహీనంగా కనిపించకుండా దానిపై చక్కగా డెకరేషన్ చేసుకుంటే సరిపోతుందని అంటున్నారు. కేబుల్స్ కనిపించకుండా పూల మొక్కలు, పుస్తకాలను అందంగా అమర్చుకోవచ్చు. ఎలాంటి డ్రిల్లింగ్ అవసరం లేకుండా వైర్లు కనిపించకుండా ఉండేందుకు ఒక షెల్ఫ్ లాగా ఏర్పాటు చేసి వాటిలో ఏదైనా వస్తువులను అమర్చినా సరిపోతుంది.



# మీ జుట్టు రాలుతోందా? చుండ్రు వేధిస్తోందా?



కాకరకాయ రసంతో ఈ సమస్యలకు చెక్! కాకరకాయను ఆహారంగా తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం మెరుగుపడుతుందని చాలా మందికి తెలుసు. కానీ, కాకరకాయ రసం కురుల అందాన్నీ ఇనుమడిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇంకా ఈ కాకర రసం తరచూ కుదుళ్లు, జుట్టుకు పట్టించడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గుముఖం పడుతుందని వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ కాయగూర వివిధ రకాల జుట్టు సమస్యల్ని ఎలా దూరం చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### జుట్టు రాలుతోందా?

ఇందుకోసం అరకప్పు కాకర రసాన్ని తీసుకొని అందులో చెంచా కొబ్బరి నూనెను కలపాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని కుదుళ్లకు, జుట్టు మొత్తానికి బాగా పట్టించి.. పది నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. అరగంటయ్యాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా ఈ మిశ్రమాన్ని వారంలో రెండుసార్లు అప్లై చేసుకోవడం వల్ల జుట్టు రాలే సమస్య అదుపులోకి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. 2019లోలో ప్రచురితమైన అధ్యయనంలోనూ ఈ విషయం తేలింది.

### చివర్లు చిట్లితే

మనం ఉపయోగించే హెయిర్‌కేర్ ఉత్పత్తుల్లోని రసాయనాలు, బయట కాలుష్యం ప్రభావం కారణంగా చాలామందిలో జుట్టు చివర్లు చిట్లుతుంటాయి. అయితే, దీన్ని నివారించడానికి సరిపడినంత కాకరకాయ రసాన్ని తీసుకొని కురులకు పట్టించి వదిలేయాలి. సుమారు 40 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చొప్పున చేస్తే.. మూడు వారాల్లో మంచి ఫలితం కనిపిస్తుందని అంటున్నారు.

### చుండ్రు మాయం!

ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే కొద్దిగా జీలకర్ర తీసుకొని మెత్తటి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. అనంతరం దీన్ని కాకర రసంలో కలిపి కుదుళ్లకు పట్టించాలి. కాసేపు ఆరనిచ్చి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోవాలి. ఇలా వారానికి రెండు నుంచి మూడుసార్లు చేయడం వల్ల చుండ్రు సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెబుతున్నారు.

### తెల్లజుట్టు సమస్యకు

ఇందుకోసం కాకర రసాన్ని వెంట్రుకల కుదుళ్ల నుంచి చివర్ల దాకా పట్టించి గంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లటి నీటితో స్నానం చేయాలి. ఇలా క్రమం తప్పకుండా కొన్ని రోజుల పాటు చేయడం వల్ల ఫలితం కనిపిస్తుందని అంటున్నారు.

### పొడిబారిన జుట్టుకు

మనలో చాలా మంది జుట్టు పొడిబారిపోయి కనిపిస్తుంటుంది. ఇలాంటి వారు కాకర రసం, పెరుగు అరకప్పు చొప్పున తీసుకోవాలి. వీటికి రెండు చెంచాల నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో కొంత భాగాన్ని కుదుళ్లకు పట్టించి కాసేపు మునివేళ్లతో మృదువుగా మసాజ్ చేసుకోవాలి.

మిగిలిన భాగాన్ని వెంట్రుకలకు పట్టించి అరగంట పాటు ఆరనిచ్చి.. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే జుట్టు తేమను సంతరించుకుంటుందని చెబుతున్నారు.

## సెంథిల్ బాలాజీ మంత్రిగా కొనసాగాలా ?

### అఫిడవిట్ దాఖలు చేయాలన్న సుప్రీం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(సాక్ష్యం): సెంథిల్ బాలాజీ మంత్రిగా కొనసాగాలా అనే విషయమై అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. చట్టవ్యతిరేకంగా నగదు బట్వాడా కేసులో ఈడీ అరెస్ట్ చేసిన సెంథిల్ బాలాజి, 417 రోజుల అనంతరం బెయిలుపై విడుదలయ్యారు. విడుదలై మరుసటిరోజే ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మంత్రిగా సెంథిల్ బాలాజి బాధ్యతలు చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ చెన్నైకి చెందిన విద్యాకుమార్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. మంత్రి పదవిలో లేనని కారణంతో బెయిలు పొందిన ఆయన, మరుసటిరోజే మంత్రిగా బాధ్యతలు చేపట్టారని, దిగువ కోర్టులో ఈ కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో, విచారణకు అడ్డంకులు సృష్టించే అవకాశముందని, అందువల్ల ఆయన బెయిలు రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్ గతంలో విచారించిన న్యాయమూర్తులు, సెంథిల్ బాలాజీకి వ్యతిరేకంగా ప్రశ్నలు వేశారు. ఈ క్రమంలో, ఈ పిటిషన్ బుధవారం మళ్లీ విచారణకు రాగా... సెంథిల్ బాలాజీకి బెయిలు రాక ముందు ఈ కేసులో విచారణ జరిపిన ఫోరెన్సిక్ నిపుణుడు ఇప్పుడు గైర్హాజర య్యారని, ప్రస్తుతం ఆయన మంత్రిగా ఉండడంతో నిపుణుడు భయంతో విచారణకు హాజరుకాలేదని, అందువల్ల సెంథిల్ బాలాజీ బెయిలు రద్దు చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం న్యాయవాది వాదించారు. సెంథిల్ బాలాజి మంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు అంత అవసరం ఎందుకని న్యాయమూర్తులు ప్రశ్నించారు. 200 మంది ప్రభుత్వ ఉద్యోగులు సాక్ష్యులుగా ఉన్న నేపథ్యంలో, ఆయన మంత్రిగా ఉంటే ఏం జరుగుతుంది? సెంథిల్ బాలాజి మంత్రిగా కొనసాగాలా? అనే విషయం ఆయన తరఫు వివరణ చెప్పండి. అలా ఆయన మంత్రిగా కొనసాగే పక్షంలో, ప్రాధాన్యత ఆధారంగా విచారణ జరిపించవచ్చుంటూ, తదుపరి విచారణ మార్చి 4వ తేదీకి వాయిదావేశారు.

## వర్క్ ఫ్రమ్ కారు... టెక్కీకి వేయి జరిమానా

### బెంగళూరులో సంచలన కేసు

బెంగళూరు,ఫిబ్రవరి13(సాక్ష్యం): వర్క్‌ఫ్రమ్ హోమ్ అంటే కారులో డ్రైవ్ చేస్తూ..చేసే పనికాదని బెంగళూరు పోలీసులు గట్టి షాక్ ఇచ్చారు. రైళ్లు, బస్సుల్లో ప్రయాణిస్తూనే ఐటీ ఉద్యోగులు కొందరు ల్యాప్‌టాప్‌లో వర్క్ చేస్తూ ఉండటం మనం అప్పుడప్పుడు గమనిస్తున్నాం. అలా బెంగళూరుకు చెందిన ఓ మహిళ కూడా ప్రయాణవేళల్లో వర్క్ చేసింది. అయితే ఆ సమయంలో ఆమె కారు నడుపుతూ ల్యాప్‌టాప్‌లో వర్క్ చేయడం వివాదాస్పదమైంది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కాగా.. దీనిపై పోలీసులు చర్యలు చేపట్టారు. బెంగళూరులోని ఆర్టీ నగర్ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళ కారు డ్రైవ్ చేస్తూనే ల్యాప్‌టాప్‌లో వర్క్ చేస్తుంది. దీన్ని ఎవరో వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేశారు. అదికాస్తా వైరల్‌గా మారి ట్రాఫిక్ పోలీసుల కంట పడింది. దీంతో ఆమెను ట్రాక్ చేసిన పోలీసులు వెయ్యి రూపాయిలు జరిమానా విధించారు. అంతేకాక.. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆ మహిళ వీడియోతో పాటు అదుపులోకి తీసుకున్న ఫొటోను ట్రాఫిక్ డీసీపీ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'వర్క్ ఫ్రమ్ హోమ్ అనేది ఇంటి నుంచి చేసేది. కారు డ్రైవ్ చేస్తూ కాదు' అని రాసుకొచ్చారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ.. పోలీసుల చర్యకు అభినందనలు తెలుపుతున్నారు. మరోవైపు ఆ మహిళ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ కామెంట్లు పెడుతున్నారు. అలాగే పోలీసులను అభినందిస్తున్నారు.

## సర్వే పేరుతో ఇంటికొచ్చి పట్టపగలే దోచుకెళ్లారు..

**ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని కట్టేసి..**

**18 తులాల బంగారం అపహరణ**

**ఖమ్మంలో ఘటనల.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

హైదరాబాద్,ఫిబ్రవరి13(సాక్ష్యం):
ఇంట్లో ఒంటరిగా ఉంటున్నారా.. అయితే తస్మాత్ జాగ్రత్త.. సర్వే పేరుతో, ఇంకా ఏ ఇతర అవసరాల కోసమే తలుపు కొడితే ఒక్క క్షణం ఆలోచించండి. తలుపు తీశారో.. మీ ఇల్లు గుల్లవుతుంది. ప్రతిఘటిస్తే.. మీ ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. తాజాగా అలాంటి ఘటనే ఖమ్మం జిల్లాలో వెలుగుచూసింది. వైరా మున్సిపాలిటీ సుందరయ్య నగర్‌లో శీలం యుగంధర్ రెడ్డి ఇంటి వద్దకు పట్టపగలే కారులో నలుగురు దుండగులు వచ్చారు.. సర్వేకి వచ్చామంటూ తలుపు కొట్టారు. ఆపై నలుగురు దుండగులు ఇంట్లోకి ప్రవేశించారు. ఒంటరిగా ఉన్న వృద్ధురాలు వెంకట రావమ్మ (65)ను సర్వే పేరుతో వివరాలు అడుగసాగారు. బయట ఎవరూ లేరని నిర్ధారించుకుని ఒక్కసారిగా దాడి చేసి కాళ్లు, చేతులు కట్టేసి..నోటికి ప్లాస్టర్ వేశారు. అనంతరం చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో బీరువాలో దాచి ఉంచిన 15 లక్షల రూపాయల విలువైన 18 తులాల బంగారు నగలు చోరీ చేసి కారులో పరారయ్యారని బాధితురాలు తెలిపింది. కుమారుడు శీలం యుగంధర్ రెడ్డి ఉద్యోగరీత్యా కొత్తగూడెం వెళ్లాడు. కోడలు ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలని టార్గెట్ చేసిన దొంగలు సర్వే పేరుతో ఇంట్లోకి వచ్చి చోరీకి తెగబడ్డారు. మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చిన కోడలకు చోరీ సంఘటన తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని ఏసిపి రహమాన్ సిఐ సాగర్ ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరించిన దుండగులు.. దొంగల కోసం గాలింపు చేపట్టారు.

## మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట

### ముందస్తు బెయిల్ మంజూరు

హైదరాబాద్,ఫిబ్రవరి13(సాక్ష్యం): సినీ నటుడు మోహన్‌బాబుకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. జర్నలిస్టు పై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన సుప్రీంకోర్టులో ఫిటీషన్ వేశారు. దీనిపై గురువారం విచారణ జరిపిన న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసును జస్టిస్ సుదాంశ్ దులియా ధర్మాసనం విచారణ జరిపింది. గత విచారణ సందర్భంగా మోహన్‌బాబుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు తెలంగాణ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా జర్నలిస్ట్‌పై జరిగిన దాడికి తాను బహిరంగంగా క్షమాపణ చెప్పానని.. నష్ట పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానని మోహన్ బాబు ధర్మాసనానికి చెప్పారు. కాగా జర్నలిస్టుపై దాడి కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ సినీ నటుడు మోహన్‌బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు.



మోహన్‌బాబు ఆయన కుమారుడు మంచు మనోజ్ మధ్య ఘర్షణల నేపథ్యంలో జల్‌పల్లిలో ఉన్న మోహన్‌బాబు ఇంటికి వార్తల కవరేజీ కోసం వెళ్లిన తనపై మోహన్‌బాబు దాడి చేశారని పేర్కొంటూ జర్నలిస్టు రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పహాడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మోహన్‌బాబు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు కొట్టివేసింది. గత ఏడాది డిసెంబరు 10న మోహన్ బాబు తనయుడు మంచుమనోజ్ విజ్ఞప్తి మేరకు ఆయన వెంట మీడియా మోహన్‌బాబు ఇంటికి రాగా ఆయన ఒక విలేకరి దగ్గరున్న మైక్‌ను లాక్కొని తల మీద కొట్టారు. తీవ్ర గాయాల పాలైన విలేకరిని ఆస్పత్రిలో చేర్చారు. రాచకొండ పోలీసులు మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసుకుసంబంధించి కోర్టులో వాదనల సందర్భంగా జర్నలిస్టు రంజిత్ తరఫు న్యాయవాది వాదిస్తూ, మోహన్‌బాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వరాదని కోరారు. జర్నలిస్టుపై దాడి చేయడమే కాకుండా గొంతు పట్టి నులిమారని చెప్పారు. ఈ మేరకు ఇరు వర్గాలు అఫిడవిట్లు దాఖలు చేశాయి. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. క్రిమినల్ కేసు కావడంతో డివిజన్ బెంచ్‌కు అప్పీలు చేసే అవకాశం లేదు. దీంతో ముందస్తు బెయిలు కోసం మోహన్‌బాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలి: సి అండ్ ఎండి బలరాం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 13 ,(సాక్ష్యం న్యూస్ ) రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ .బలరాం ఐ.ఆర్.యస్ అన్నారు. గురువారం నూతనముగా పదవి భాధ్యతలు చేపట్టిన ఎల్.వి సూర్యనారాయణ డైరెక్టర్ ఆపరేషన్స్ కె వెంకటేశ్వర్లు డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ రామగుండం ఏరియాలోని జిడికె 11 ఇంక్లైన్ జిడికె ఓసి.5 ఉపరితర గనులలో ఉద్యోగులతో ముఖా ముఖి కార్యక్రమం ఆర్జీ. 1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరు తమకు కేటాయించిన విధులను తప్పని సరిగా ఎనిమిది గంటల సమయంలో పూర్తిగా నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలని, సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా విధులకు హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే పనిచేస్తున్న సూపర్వైజర్లు, మైనింగ్ సిబ్బంది, కోల్ కట్టర్, సపోర్ట్ మెన్ , వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులతో చైర్మన్ ముఖాముఖీతో మాట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. జిడికె 11 ఇంక్లైన్ గనిలో మరియు జిడికె ఓసి-5 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న ఉద్యోగులు చైర్మన్ తో మాట్లాడుతూ వివిధ రకాల యంత్రాలు విడిభాగాలు బాగా పాతదైనప్పటికీ వీటితోనే పనులు వేల్లదీస్తున్నమని ఇట్టి వాటి స్థానంలో నూతన మేషినరిలను ప్రవేశపెట్టడం వలన పనులు పురోగతిలో కొనసాగుతాయని ఇట్టి వాటిని వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. చైర్మన్ ఉద్యోగుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి త్వరలోనే నిజ నిర్దారణ చేసి వీటికి సంబంధించిన పనులను త్వరగా చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల ఉత్పత్తి దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. భూగర్భ గనిలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత దిశగా పని చేయాలనీ, తప్పనిసరిగా గని నిర్దేశిత వార్షిక లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం డా.బి.ఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ , రక్షణ జియం కే.హెచ్ యన్ గుప్త, క్వాలిటి జియం డి. బైద్య ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఓసిఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ కే. చంద్రశేఖర్, ఎసియంవో కిరణ్ రాజ్ కుమార్, డిజీ.ఎం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు డి.వి రావు, అంజనేయ ప్రసాద్, ఆంజనేయులు, వర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, మేనేజర్లు రమేష్ బాబు అనిల్ గబాలే, బి. మల్లేష్, గుర్తింపు సంఘం యూనియన్ నాయకులు, స్వామీ, మడ్డి ఎల్లయ్య, అరెల్లి పోషం, సీనియర్ పి.వో హన్మంతరావు , సంక్షేమ అధికారులు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు, పాల్గొన్నారు.







## ఆర్ట్ ఆఫ్ లివింగ్ అంతర్జాతీయ మహిళా సదస్సుకు హాజరుకానున్న భారత రాష్ట్రపతి

హైదరాబాద్(సాక్ష్యం):
ఆర్ట్ ఆఫ్ లివింగ్ నిర్వహించే 10వ అంతర్జాతీయ మహిళా సదస్సుకు భారత రాష్ట్రపతి హాజరుకానున్నారు
10వ అంతర్జాతీయ మహిళా కాన్ఫరెన్స్ గౌరవనీయులైన భారత రాష్ట్రపతి, శ్రీమతి, ద్రౌపది ముర్ము గారితో పాటు రాజకీయాలు, వ్యాపారం, కళలు మరియు సామాజిక రంగాలలో అత్యంత ప్రభావవంతమైన మహిళల ఉనికికి సాక్షిగా ఉండబోతోంది. ఫిబ్రవరి 14 నుండి 16 వరకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా నిర్వహించబడుతున్న ఈ చారిత్రాత్మక సమావేశంలో 60ం స్పీకర్లు మరియు 500ం మంది ప్రతినిధులు పాల్గొంటారు.
దాదాపు రెండు దశాబ్దాలుగా, అంతర్జాతీయ మహిళా సదస్సు 115 దేశాల నుండి 463 మంది ప్రముఖ వక్తలను మరియు 6,000 మంది ప్రతినిధులను ఒకచోట చేర్చింది. ఈ సంవత్సరం, భారత రాష్ట్రపతి కాకుండా, గౌరవనీయమైన లైనప్లో కర్ణాటక గవర్నర్ గౌరవనీయులు శ్రీ థావర్ చంద్ గెహ్లాట్, గౌరవనీయులు కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవిబీ గౌరవనీయులు పార్లమెంటు సభ్యురాలు శోభా కరందాజేబీ శ్రీమతి మీనాక్షి లేఖి, భారత విదేశీ వ్యవహారాలు మరియు సంస్కృతికి మాజీ మంత్రిబీ గౌరవ శ్రీమతి, శోభా కరందాజే, కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ మరియు సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రిబీ %ౖ%.
గౌరవనీయులు శ్రీమతి ప్యాట్రిసియా స్కాట్లాండ్, కామన్వెల్త్ సెక్రటరీ జనరల్‌బీ శ్రీమతి అకీ అబే, జపాన్ మాజీ ప్రధాన మంత్రి భార్యబీ చిత్ర దర్శకుడు అశ్వినీ అయ్యర్ తివారీబీ పురాణ నటీమణులు హేమ మాలిని మరియు షర్మిలా ఠాగూర్, బాలీవుడ్ దిగ్గజాలు సారా అలీ ఖాన్ మరియు సోనాక్షి సిన్హాబీ మరియు రాధికా గుప్తా మరియు కనికా టేక్రివాల్ వంటి అగ్ర వ్యాపార నాయకులు ఉంటారు.
అంతర్జాతీయ మహిళా సదస్సుకు అధ్యక్షురాలు శ్రీమతి. భానుమతి నరసింహన్, గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ సోదరి, ఒత్తిడి-రహిత, హింస- రహిత ప్రపంచం కోసం గురుదేవ్ దృష్టిని పంచుకుంటూ, ఆమె 180 దేశాలలో పనిచేస్తున్న లాభాపేక్ష లేని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కింద మహిళల సంక్షేమం మరియు పిల్లల సంరక్షణ కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తుంది. ఆధ్యాత్మికతలో లోతైన మూలాలు మరియు మానవతా సేవ కోసం విశాల దృష్టితో, శ్రీమతి భానుమతి గారు నాలుగు దశాబ్దాలుగా విద్య, పర్యావరణ సుస్థిరత మరియు మహిళా సాధికారత వంటి కార్యక్రమాల ద్వారా సానుకూల సామాజిక పరివర్తనను పెంపొందించడానికి అంకితమయ్యారు.
గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ కవిత నుండి ప్రేరణ పొందిన "జస్ట్ బి" అనే థీమ్ తో, ఈ సమావేశంలో నాయకత్వం, స్వీయ-ఆవిష్కరణ మరియు సాధికారతపై లోతైన చర్చలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ఆహారోత్సవం మరియు సంగీత ప్రదర్శన, సీతా చరితం వంటి సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉంటాయి. సీతా చరితం, 500 మంది ప్రతిభావంతులైన కళాకారులు మరియు అంకితమైన సాంకేతిక సిబ్బందిని కలిగి, రాముడు మరియు సీత యొక్క ప్రియమైన ఇతిహాసానికి తాజా దృక్పథాన్ని అందిస్తుంది. ఈ క్లాసిక్ కథ యొక్క డ్రామా మరియు భావోద్వేగాలు ఆంగ్ల సంభాషణలు మరియు అసలైన సంగీత కూర్పుల ద్వారా జీవం పోసాయి, ఇది ఆధునిక ప్రేక్షకులకు లీనమయ్యే అనుభూతిని కలిగిస్తుంది.
ఈ సంవత్సరం కాన్ఫరెన్స్ ఒక ప్రత్యేక విభాగాన్ని కూడా కలిగి ఉంది: " లోపల బయట స్టైలిష్ : ఒక కారణం కోరకు ఫ్యాషన్ ", సబ్యసాచి, రాహుల్ మిశ్రా, మనీష్ మల్హోత్రా మరియు రా మ్యాంగో వంటి మరెన్నో ప్రముఖ భారతీయ డిజైనర్ల నుండి డిజైన్లను కలిగి ఉంది. ఈ డిజైన్లు వేలం వేయబడతాయి మరియు ఆదాయం ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫ్రీ స్కూల్స్కు మద్దతు ఇవ్వడానికి వెళుతుంది.
నాయకత్వం మరియు లింగ పాత్రలలో తీవ్ర



మార్పులను ప్రపంచం చూస్తున్న తరుణంలో, ఇంటర్నేషన్ ఉమెన్స్ కాన్ఫరెన్స్లో ప్రెసిడెంట్ ముర్ము హాజరు కావడం ఈ పరివర్తనాత్మక సమావేశం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. కాన్ఫరెన్స్ ద్వారా వచ్చే ఆదాయం ఆడపిల్లల చదువుల కోసం వెళుతుంది. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఉచిత పాఠశాలలు దేశవ్యాప్తంగా 1,300ం పాఠశాలలను నిర్వహిస్తాయి, ఇది 100,000 మంది విద్యార్థుల జీవితాలపై ప్రభావం చూపుతుంది. సాంప్రదాయిక నాయకత్వ శిఖరాగ్ర సమావేశాల మాదిరిగా కాకుండా, ఈ సమావేశం ఆధ్యాత్మిక అభ్యాసాలు, సాంస్కృతిక వ్యక్తీకరణలు మరియు సేవా-ఆధారిత సామాజిక కార్యక్రమాలతో మేధోపరమైన చర్చలను మిళితం చేయడం ద్వారా సంపూర్ణ అనుభవాన్ని అందిస్తుంది. ఈ కాన్ఫరెన్స్ పట్టణ మరియు గ్రామీణ మహిళల మధ్య అనుబంధం మరియు సాధికారతను పెంపొందించే వారధిగా కూడా పనిచేస్తుంది. 22 రాష్ట్రాలలోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఉచిత పాఠశాలల నుండి ఉపాధ్యాయులు హాజరవుతారు, ప్రపంచ వేదికపై అట్టడుగు దృక్కోణాలను తీసుకువస్తారు. ఈ సదస్సు కేవలం సంభాషణ మాత్రమే కాదు ఇది మహిళా నాయకత్వం మరియు 'కేవలంఉండడం ' అనే అంతర్గత ప్రయాణ ప్రారంభ గుర్తుగా జరుపుకునే వేడుక,

## సరిహద్దుల్లో స్థిరంగానే పరిస్థితులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(సాక్ష్యం): భారత్-పాక్ సరిహద్దుల్లో పరిస్థితి నిలకడగానే ఉందని భారత సైన్యం ప్రకటించింది. తాజాగా నేడు పాక్ కవ్వింపులకు గట్టిగా బుద్ధి చెప్పిన నేపథ్యంలో ఆర్మీ స్పందించింది. ఇక్కడ అస్థిర పరిస్థితులు నెలకొన్నట్లు వచ్చిన వార్తలను ఖండించింది. కాల్పుల విరమణ స్థిరంగా కొనసాగుతోందని పేర్కొంది. జమ్మూకశ్మీర్‌లో పూంఛ్ జిల్లా కృష్ణ ఘాటి సెక్టార్‌లో బుధవారం రాత్రి కాల్పుల విరమణ ఉల్లంఘన చోటుచేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి తార్కుండి ప్రాంతంలో ఉన్న ఫార్వర్డ్ పోస్ట్‌పై పాక్ సైన్యం కాల్పులను భారత బలగాలు తిప్పికొట్టాయి. వీటిల్లో శత్రువుల వైపు 'భారీగా ప్రాణనష్టం' జరిగిందని భద్రతా అధికారులు వెల్లడించారు. అయితే, మృతుల సంఖ్య వివరాలను మాత్రం స్పష్టంగా చెప్పలేదు. కాల్పుల విరమణ ఉల్లంఘనకు సంబంధించి ఈ ఏడాదిలో ఇదే తొలి ఘటన. అయితే, గత కొన్ని రోజులుగా వివిధ మార్గాల్లో పాక్ కవ్వింపులకు పాల్పడుతూనే ఉంది. ఫిబ్రవరి 4, 5 తేదీల మధ్య అర్ధరాత్రి కొంతమంది చొరబాటుదారులు భారత భూభాగంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా భారత సైన్యం వారిపై కాల్పులు జరిపింది. ఈ ఘటనలో ఏడుగురు హతమయ్యారు. వీరిలో కొందరు పాక్ భద్రతా సిబ్బంది ఉన్నట్లు సమాచారం. ఇక, ఫిబ్రవరి 8న రాజౌరీ సెక్టార్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఓ సైనికుడికి గాయాలయ్యాయి. జమ్మూ కశ్మీర్‌లోని అఖ్నూర్ సెక్టార్ సమీపంలో నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) వద్ద మంగళవారం జరిగిన బాంబు పేలుడులో ఇద్దరు సైనికులు మరణించారు. మరొకరు గాయపడ్డారు. మృతుల్లో ఒకరు కెప్టెన్. 'భారత్-పాక్ సైన్యాల మధ్య పరస్పర అవగాహనతో కాల్పుల విరమణ ఒప్పందం చెక్కుచెదరకుండా కొనసాగుతోంది. సరిహద్దుల వద్ద కాల్పులు, ఐఈడీ పేలుడు వంటి ఘటనలతో కొంత కలకలం రేగింది. కానీ, ఇప్పటికే ఉద్రిక్తతలు తగ్గించేందుకు ఏర్పాటుచేసిన వ్యవస్థతో పరిస్థితిని అదుపు చేశాము. ఎటువంటి భారీ క్యాలిబర్ ఆయుధాలతో కాల్పులు జరగలేదని భారత సైన్యం ఓ ప్రకటనలో వెల్లడించింది. చెదురుమదురు ఘటనలు మాత్రమే చోటు చేసుకొన్నాయన్న సైన్యం.. అసాధారణ పరిస్థితి నెలకొందన్న ప్రచారాన్ని తోసిపుచ్చింది. చిన్న ఘటనలు ఇక్కడ అసాధారణమేమీ కాదని తెలిపింది. భారత్ ఆందోళనలను పాక్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొంది. ప్రస్తుతం పరిస్థితి స్థిరంగా ఉందని పేర్కొంది. నియంత్రణ రేఖ వద్ద భారత సైన్యం పూర్తి అప్రమత్తతో ఉన్నట్లు వెల్లడించింది. నియంత్రణ రేఖ వద్ద పాకిస్థాన్ మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ వద్ద బుధవారం సాయంత్రం పాకిస్తాన్ సైన్యం కాల్పుల విరమణను ఉల్లంఘించింది. పాకిస్తాన్ సైన్యం వరసగా అనేక రౌండ్ల కాల్పులు జరుపుతూ కవ్వింపు చర్యలకు పాల్పడటంతో.. భారత బలగాలు కూడా అందుకు ధీటుగా బదులిచ్చాయి. మన దేశ సైన్యం శత్రువుల కాల్పులను సమర్థంగా తిప్పికొట్టంతో దాయాది సైన్యం నుంచి కాల్పులు ఆగిపోయాయి. శత్రుసైన్యం తోకముడుచుకుని పారిపోయింది. భారత సైనికులను లక్ష్యంగా చేసుకోవడానికి ఉగ్రవాదులు ముళ్ల తీగల కంచె దగ్గర ఐఈడీని అమర్చారని వర్గాలు తెలిపాయి. పూంచ్ సెక్టార్‌లోని ఎల్‌ఓసీ వద్ద జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో ఒక సైనికుడు గాయపడ్డాడని వర్గాలు తెలిపాయి. తాజాగా పాక్ బలగాలకు దుశ్చర్యకు ప్రతిగా భారత సైన్యం బదులిచ్చి దాయాది సైన్యానికి భారీ నష్టం కలిగించి చెమటలు పట్టించింది. అంతేకాదు.. శత్రుసైన్యం వైపు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోనట్లు వార్తలు వస్తున్నాయి. జమ్మూలోని అఖ్నూర్ ఎల్‌ఓసీ సమీపంలో ఉగ్రవాదులు ఐఈడీని అమర్చి పేల్చారు. ఈ దాడిలో ఒక భారత కెప్టెన్ సహా ఇద్దరు సైనికులు అమరులయ్యారు. ఒక సైనికుడు గాయపడ్డాడు. ఒక పక్క పాకీ ఆర్మీ వరస దాడులు చేస్తుంటే.. మరో పక్క ఉగ్రవాదులు చొరబాటు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పాకిస్థాన్ కుట్రలను నిలువరించేందుకు భారతసైనికులు నిఘా కఠినతరం చేశారు.


## ఢిల్లీలో అత్యాధునికంగా కేశవ్ కుంజ్

**ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సిద్ధం**

**త్వరలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు**

**19 నుంచి ప్రధాన కార్యాలయంలో కార్యకలపాలు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి13(సాక్ష్యం):
దేశ రాజధానిలో అత్యాధునికంగా నిర్మించిన ఆర్ఎస్ఎస్ కార్యాలయం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఎన్నో ఏళ్లుగా దీనిని పూర్త ఇచేసేందుకు శ్రమిస్తున్నారు. రూ.150 కోట్ల వ్యయంతో నిర్మించిన 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్' కార్యాలయ పనులు దాదాపు పూర్తికావడంతో కార్యకలాపాలను తిరిగి అక్కడకు మార్చారు. 3.75 ఎకరాల స్థలంలో ఉన్న పాత రెండంతస్తుల కార్యాలయం 'కేశవ్ కుంజ్' స్థానంలో అయిదు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో దీనిని నిర్మించారు. ఒక్కొక్కటి 13 అంతస్తుల్లో మూడు బ్లాకులు, 300 గదులు, కార్యాలయాలు, అధునాతన సమావేశ మందిరాలు దీనిలో ఉంటాయి. కరోనా అవాంతరాల వల్ల పనులు నిలిచిపోవడంతో ఇది పూర్తయ్యేందుకు ఎనిమిదేళ్ల సమయం పట్టింది. నూతన భవనం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 19న నిర్వహించబోయే కార్యకర్తల సమ్మేళనానికి సంఘ్ అగ్రనేతలు మోహన్ భాగవత్, దత్తాత్రేయ హాళసబలె హాజరవుతారు. గుజరాత్ ఆర్కిటెక్ట్ అనూప్ దేవ్ సారథ్యంలో రూపొందించిన ఈ అద్భుతమైన భవనం పేరు 'కేశవ్‌కుంజ్'. కొత్తగా నిర్మించిన ఈ భవనంలో అత్యాధునిక సదుపాయాలు, ఆకర్షణీయంగా నిర్మించిన మూడు 13 అంతస్తుల భవనంలో ఫిబ్రవరి 19 నుంచి పార్టీ కార్యకలాపాలు మొదలుకానున్నాయి. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కొత్త హెడ్ క్వార్టర్స్ పేరు 'కేశవ్ కుంజ్'. మూడు హై రైజ్ టవర్లకు సాధన, ప్రేరణ, అర్చన అని పేరు పెట్టారు. 13 అంతస్థులున్న ఈ బిల్డింగుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన 300లకు పైగా గదులున్నాయి. దాదాపు 8 ఏళ్ల నిర్మాణం అనంతరం మళ్లీ ఆర్ఎస్ఎస్ ఇందులోకి ప్రవేశించింది. ఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ భగత్ ఆధ్వర్యంలో ఈ నెల 19న కార్య సేవకుల సమావేశం అందులో జరగబోతోంది. ఆఫీస్ కార్యకలాపాలకు సాధన బిల్డింగ్,10 వ అంతస్తులో 8,500 పుస్తకాలతో లైబ్రరీ. ప్రేరణ టవర్ లో మొదటి అంతస్తులో హనుమాన్ టెంపుల్



ఉండగా అర్చన టవర్ కార్యసేవకులకు ఉద్దేశించింది. కొత్త భవనంలో 3 పెద్ద ఆడిటోరియాలు ఏర్పాటుచేశారు. అందులో ఒకటి విశ్వ హిందూ పరిషత్ నాయకుడు అశోక్ శింఘాల్ పేరిట 450 సీట్లతో నెలకొల్పగా.. 650 సీట్లు, 250 సీట్లతో మరో రెండు ఆడిటోరియం లను నిర్మించారు. ఎకో ఫ్రెండ్లీ బిల్డింగ్‌లో సోలార్ విద్యుత్, వుడ్ బదులు గ్రానైట్ ఫ్రేంస్ ఏర్పాటు చేశారు. ప్రేరణ, అర్చన టవర్ల మధ్య ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెగ్డెవార్ విగ్రహం నెలకొల్పారు. బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ హెడ్ క్వార్టర్స్ 1939 లో నాగ్‌పూర్‌లో తన కార్యకలాపాలను ప్రారంభించింది. 1961 లో దేశరాజధాని ఢిల్లీలోని చిన్న ఇంటికి మార్చింది. 1969, 1980లో ఒకటి, రెండు అస్తులను నిర్మించుకొని అందులోనే కార్యకలాపాలను కొనసాగిస్తూ వచ్చింది. మారిన అవసరాలు, పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దాదాపు 4 ఎకరాల విస్తీర్ణంలో కొత్త భవనం నిర్మాణానికి 2018 లో మోహన్ భగత్ శంకుస్థాపన చేశారు. కేశవ్ కుంజ్ నిర్మాణానికి అయిన ఖర్చు అక్షరాలా రూ.150 కోట్లు. రూ.5 నుంచి మొదలుకుని 75వేల మంది ఈ నిర్మాణం కోసం విరాళాలు అందించారని సమాచారం.

## మా సమస్యలను పరిష్కరించండి

**124(ఇ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి**

**నితిన్ దక్రీకి లారీ ఓనర్స్ అసోసియేషన్ వినతి**

విజయవాడ,ఫిబ్రవరి13(సాక్ష్యం): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి లేఖ రాశారు. లారీలపై ఆధారపడి లక్షలాది మంది జీవిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలు అమలైతే దేశవ్యాప్తంగా వాహన యజమానులు, డ్రైవర్లకు తీవ్రమైన ఇబ్బందులను కలుగుతాయని ఈ నేపథ్యంలోనే కేంద్రం తీసుకొచ్చిన 124(ఇ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతు ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరి లేఖ రాశారు. ఈనెల 7న కేంద్ర ప్రభుత్వం 124(ఇ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంట్లో 12 సంవత్సరాల పైబడిన వాహనాలపై తీవ్రమైన పరిమితులు విధించబడ్డాయి. దీనివల్ల లారీలపై ఆధారపడి జీవిస్తున్న వారికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కేంద్రం తీసుకొచ్చిన 124(ఇ) డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వల్ల సంభవించే సమస్యల పరిష్కారానికై లారీ ఓనర్స్ లేవనెత్తిన డిమాండ్స్ చూసినట్లైతే.. లక్షలాది మంది ఓనర్-కమ్- డ్రైవర్లు తమ వాహనాలపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ నిబంధనలు అమలైతే వారు ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉంటుంది. వారి కుటుంబాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. పాత వాహనాలను నిషేధించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు రవాణా ఛార్జీలు పెరిగి ఆర్థిక భారం పడుతుంది. ముఖ్యంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ఖఆఃూ, ఇతర ప్రజా సేవలకు అంతరాయం కలుగుతుంది. అటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు ంఃూ పూర్తిగా రద్దు చేయాలి లేదా రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో నడిపేలా చూడాలి. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అప్పగించడం వాహన యజమానులపై ఆర్థిక దోపిడీకి దారితీస్తోంది. కొత్త నిబంధనల వల్ల లక్షలాది వాహన యజమానులు ఆర్థికంగా నష్టపోతారు, వారిపై అదనపు భారం పడుతుంది. వాహన యజమానులు ఇప్పటికే అతిగా వసూలు చేస్తున్న టోల్ చార్జీలపై అసంతృప్తిగా ఉన్నారు. కొత్త నిబంధనలు మరింత భారం పెంచి కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచే ప్రమాదం ఉంది. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ లో సంవత్సరముల వారీగా విధించిన అధిక ఫిట్నెస్ ఫీజులను పూర్తిగా తొలగించాలి. బదులుగా చిన్న, మీడియం వాహనాలకు 500లు, హెవీ గూడ్స్/ప్యాసింజర్ వాహనాలకు రూ.1,000లు ఫీజును మాత్రమే నిర్ణయించాలి. కేంద్ర ప్రభుత్వాన్ని ఈ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ను పూర్తిగా రద్దు చేయాలని లేదా వాహన యజమానులకు ఆర్థిక భారం పడకుండా సవరించాలని ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి విజ్ఞప్తి చేశారు. లక్షలాది మంది ప్రజల జీవనోపాధికి సంబంధించిన దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు వల్లభనేని వంశీ

విజయవాడ,ఫిబ్రవరి13(సాక్ష్యం): గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు విజయవాడ తీసుకొచ్చారు. గురువారం ఉదయం హైదరాబాద్‌లోని రాయదుర్గంలో ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తొలుత విజయవాడలోని భవానీపురం పీఎస్‌కు పోలీసులు తీసుకొచ్చారు. ఆ తర్వాత మరో వాహనంలో అక్కడి నుంచి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మరోవైపు నందిగామ వద్ద వంశీ భార్యను పోలీసులు అడ్డుకుని ఆమె వద్ద ఉన్న మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. వంశీ భార్యను ఎస్కార్ట్‌తో తిరిగి హైదరాబాద్‌కు పంపించారు. వల్లభనేని వంశీ అరెస్ట్ నేపథ్యంలో కృష్ణా జిల్లా వ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసులు మోహరించారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్, పోలీసు 30 చట్టం అమల్లో ఉన్నట్లు జిల్లా ఎస్పీ గంగాధర్ తెలిపారు. ర్యాలీలు, సభల నిర్వహణతో పాటు ప్రజలు గుమిగూడటం నిషేధమని చెప్పారు. ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వంశీ కాన్వాయ్‌ను అనుసరించిన భార్య

ఎస్కార్ట్‌తో తిప్పి పంపిన పోలీసులు

విజయవాడ,ఫిబ్రవరి13(సాక్ష్యం): నందిగామ వై జంక్షన్ వల్లభనేని వంశీ మోహన్ భార్యను పోలీసులు అడ్డుకున్నారు. ఆమె వద్ద సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను హైదరాబాద్‌కు పోలీసులు తరలించారు. వల్లభనేని వంశీ భార్యతో పాటు ఓ మహిళా కానిస్టేబుల్ ఉన్నారు. జగ్గయ్యపేట, నందిగామ, రూరల్ సీఐలు వంశీ మోహన్ భార్య ప్రయాణిస్తున్న కారును అడ్డుకున్నారు. వంశీతోపాటు హైదరాబాద్ నుంచి విజయవాడకు ఆమె బయలుదేరారు. ఆమెను నందిగామ వద్ద అడ్డుకుని వెనక్కు పోలీసులు పంపించారు. ఇప్పటికే పడమట పోలీస్ స్టేషన్‌కు స్పెషల్ పార్టీ పోలీసులు, ఎస్ బీ, ఇంటెలిజెన్స్, స్థానిక పోలీసులు చేరుకున్నారు. పడమట పోలీస్ స్టేషన్ ఇరువైపులా బార్ గేట్లను పోలీసులు ఏర్పాటు చేశారు. డీసీపీ పర్యవేక్షణలో ఏసీపీ, సీఐలు పోలీసులు మూడు గంటల నుంచి పోలీస్ స్టేషన్‌లో ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే సీఐడీ కస్టడీలో వంశీ ప్రధాన అనుచరులు ఉన్నారు.

## వంశీ ఓ విధ్వంసకారుడు

కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు

మచిలీపట్నం,ఫిబ్రవరి13(సాక్ష్యం): వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఓ విధ్వంసకారుడని ఆర్టీసీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు అన్నారు. వల్లభనేని వంశీ అరెస్ట్‌పై ఆయన స్పందించారు. గురువారం టీడీపీ కార్యాలయంలో కొనకళ్ల నారాయణరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... 2023లో గన్నవరం టీడీపీ కార్యాలయంపై వల్లభనేని వంశీ దాడి చేయించి విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. అనేక మంది టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టించి వేధించారని అన్నారు. టీడీపీ కార్యాలయంపై ఆయనే దాడి చేయించి టీడీపీ నేతలను అరెస్ట్ చేయించారని చెప్పారు. కొంతమంది తెలుగుదేశం పార్టీ మహిళా నేతలను కూడా జైలుకు పంపించారని మండిపడ్డారు. గన్నవరంలో వంశీ అరాచకాలు అన్నీ ఇన్నీ కావని చెప్పుకొచ్చారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి



కొన్ని వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు. వల్లభనేని వంశీపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించాడని ధ్వజమెత్తారు. సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లభనేని వంశీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు. ఒక నేరాన్ని కప్పిపుచ్చుకునేందుకు మరో నేరానికి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పాల్పడ్డారని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ విశాఖలో చెప్పారు.వంశీ గత చరిత్ర అంతా నేర మయమని ఆరోపించారు. జగన్ గ్యాంగ్‌లో చేరి అనేక అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. దళిత యువకుడు సత్యవర్ధన్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లభనేని వంశీ అరెస్టు జరిగిందన్నారు. ఈ అరెస్టును ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రణవ్ గోపాల్ చెప్పారు. వల్లభనేని వంశీ లాంటి వారిని వేటాడే ఆట మొదలైందని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం తెలిపారు. వంశీ , దేవినేని అవినాష్ , కొడాలి నాని చీడపురుగులు అని విమర్శించారు. కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై దుర్మార్గులు దాడి చేశారని మండిపడ్డారు. ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరిని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరిగిందని చెప్పారు. వంశీ అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు.నారా లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలుస్తుందని చెప్పారు. వంశీ, వంశీ అనుచరులు తన ఇంటిపైన దాడికి వచ్చిన సందర్భంలో ఆనాడు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలని నాదెండ్ల బ్రహ్మం కోరారు.

# మన్యంకొండ వాస గోవిందా.. గోవిందా..

–వైభవంగా మన్యంకొండ వెంకటేశ్వర స్వామి రథోత్సవం –హాజరైన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ,

దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 13
మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం గురువారం



తెల్లవారుజామున అంగరంగ వైభవంగా జరిగింది. తెలంగాణ తిరుపతిగా భాసిల్లుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈనెల 7 ప్రారంభమ య్యాయి. నిండు పౌర్ణమి వెన్నెల్లో స్వామివారి రథోత్సవం కనుల పండుగ జరిగింది. ఈ రథోత్సవానికి తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల నుండి భక్తులు అధిక సంఖ్యలో మన్యంకొండ కు తరలివచ్చారు. రథోత్సవం ఒక్కరోజే దాదాపు లక్షకు పైగా భక్తులు వచ్చి స్వామివారి దర్శించుకున్నట్లు దేవస్థానం అధికారుల అంచనా. రథోత్సవ సందర్భంగా మన్యం కొండ వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ పవిత్ర ఘట్టానికి భక్తులు వచ్చి నిరాజనాలు పలికారు. దేవస్థానం గర్భగుడి నుండి స్వామివారిని శోభాయ మానంగా అలంకరించిన గరుడవాహనంపై మెట్ల మార్గం గుండా తేరు మైదానానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం రకరకాల విద్యుత్ బల్బులు, మామిడి తోరణాలు, పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై స్వామివారిని ఉ ంచి రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా రథం ముందు సాంప్రదాయం ప్రకారం కుంభం పోసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారి రథోత్సవ ఘట్టం ప్రారంభమైంది.

వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారి రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. రథోత్సవం ఆనంతరం స్వామివారిని మళ్లీ గరుడవాహనం పై మెట్ల మార్గం గుండా గుట్టపైనున్న గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా రకరకాల పూలు, బంగారు ఆభరణాల మధ్య స్వామి వారు రథంపై ఊరేగుతు భక్త కోటికి దర్శనం ఇచ్చారు. స్వామి వారి





అపురూపాన్ని చూసి భక్తులు తన్మయం చెందారు. భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓ. శ్రీనివాసరాజు ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య పాలక మండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారిల తోపాటు దేవస్థానం సిబ్బంది, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన వేలాది



భక్తులు పాల్గొన్నారు.

-స్వామివారికి ఎమ్మెల్యే కలెక్టర్, ఎస్పీ పూజలు

మన్యంకొండలోని తేరు మైదానం వద్ద గురువారం తెల్లవారుజామున శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, హుడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ లతోపాటు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. మన్యంకొండకు వచ్చిన ఆహుతులకు దేవస్థానం తరపున స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు.

-దాసంగాలతో స్వామివారికి నైవేద్యాలు.

మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామి వారికి ప్రీతి పాత్రమైన దాసంగాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థానం కోనేరులో పుణ్య స్థానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని తరించారు. అలాగే దేవస్థానం పక్కన శివాలయంలో కూడా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువకొండ వద్ద ఉన్న శ్రీ అలివేలుమంగ తాయారు దేవస్థానంలో కూడా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గద్దెలపైకి చేరుకున్న వనదేవతలు..

సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న మంత్రిసీతక్క, పాయం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 13 ,(సాక్ష్యం న్యూస్ )
వనదేవతలు గద్దెల పైకి చేరుకున్నాయి.



గురువారం కరకగూడెం మండలంలోని చిరుమళ్ళ సమ్మక్క సారక్క జాతరకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ( సీతక్క) కు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చందా వంశస్థులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారక్క గద్దెలను ఆమె దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజనులతో నృత్యం చేశారు .అనంతరం మాట్లాడుతూ చిరుమళ్ళ గ్రామంలోజాతరకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఈ గుడిని మరింత అభివృద్ధి చేస్తామని,గుడికి కావలసిన రోడ్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. జాతరనుఎంతో ఘనంగా నిర్వహిస్తున్న చందా వంశస్తులకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు . వనదేవతల ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ కలగజేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చందా లింగయ్య , చందా సంతోష్ , కరకగూడెం మండల





కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ , మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు వదిలించడానికి నడుం బిగించిన మహిళలు

- మందు బాబులను పట్టిస్తే 10 వేల నజరానా
- మద్యం షాపులు నడిపిస్తే లక్ష రూపాయల జరిమానా
- ఏపూర్ లో మద్యపాన నిషేధంపై మహిళల ర్యాలీ

చిట్యాల ఫిబ్రవరి 13(సాక్ష్యం)
మద్యానికి బానిసవుతున్న యువతను కాపాడేందుకు చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో మహిళలు నడుం బిగించారు గ్రామానికి చెందిన ఒక యువకుడు ఇటీవల మద్యం మత్తులో రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. దీంతో గ్రామంలోని బెల్ట్ షాపులను మూసివేయాలని గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు వలిగొండ సునీత, ప్రధాన కార్యదర్శి బొంగు శ్రీలత,వివికే బండ అనురాధతో పాటు మహిళలు యువతీ యువకులు కలిసి గ్రామంలో మద్యం అమ్మకాలను



నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరము గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు గ్రామంలో బెల్టు షాపులు నడుపుతూ మద్యం అమ్మకాలు చేపడితే లక్ష రూపాయల జరిమానా మద్యం తాగిన వారికి 20 వేల జరిమానా బెల్టు షాపులలో మద్యము అమ్మకాలు చేపట్టిన వారి సమాచారం అందించిన వారికి 10 వేల రూపాయల బహుమతి అందజేస్తామని తీర్మానం చేయడం జరిగింది అనంతరం పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రాన్ని అందజేశారు తమ గ్రామంలో బెల్టు దుకాణాలు నిర్వహణను నిరోధించేందుకు గ్రామంలో ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , ఫిబ్రవరి 13 ,(సాక్ష్యం న్యూస్ )
ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు .





గురువారం చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. అనంతరం ఆసుపత్రిలో మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్, గర్భిణీ స్త్రీల వార్డ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపడుతున్న డయాలసిస్ సెంటర్ పనులను ఎంతవరకు వచ్చిందని ఆరా తీశారు. 5 డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు పనులను పురోగతిని అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భం వైద్యులు , సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సహాయం





అందించాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో త్రీఫేస్ విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీ ఎస్ ఎం ఐ డి సి డిఈ ను ఆదేశించారు. గిరిజనులు అధికంగా నివసించే ఈ ప్రాంతంలో డయాలసిస్ సేవలను ప్రారంభిం చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్థానికులు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో దంత వైద్యులు ఉ న్నప్పటికీ మెరుగైన వైద్యం అందించడానికి తగిన పరికరాలు లేవని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చుట్టుపక్కల గ్రామాల్లో సికిల్ సెల్ ఎనిమియా , తల సేమియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారు రక్తం మార్పిడి చేయించుకొనుటకు భద్రాచలం వెళ్లవలసి వస్తుందని, కావున రోగులకు ఇబ్బంది కలగకుండా బ్లడ్ బ్యాంకును ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.ఆసుపత్రికి కావలసిన సామాగ్రి కి సంబంధించిన ప్రతిపాదనలు పంపవలసిందిగా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందువలన ఎన్నికల అనంతరం ప్రతిపాదనలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఓ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపర్డెంట్ సాయి వర్ధన్, డాక్టర్లు కాంత్, జగన్, డయాలసిస్ ఆపరేషన్ మేనేజర్ భాస్కర్, టి ఎస్ ఎం ఐ టి సి ఇంజనీర్లు , సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టుకు నీటి విడుదల..

దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 13
మహబూబ్ నగర్ జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్ నుండి గురువారం ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. ఈ విధంగా ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం ఇది మూడవసారి. ప్రాజెక్టు పూర్తి నేటి స్తోమత 32.5 ఫీట్లు. అయితే గత రెండు విడుతలుగా ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తుండటంతో ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గుతూ వస్తుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం 25.11 ఫీట్లకు చేరింది. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టుకు నీటిని విడుదల చేయడంతో ముమ్మరంగా ఆయకట్టు రైతులు సేద్యం పనులు చేసుకుంటున్నారు.



## ఇసుక రీచ్ లను పరిశీలించిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 13 ,(సాక్ష్యం న్యూస్ )

ఇసుక రీచులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు .గురువారం చర్ల మండలం చింతకుంట, మొగళ్లపల్లి ఇసుక రీచ్ లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్ లలో స్టాక్





రిజిస్టర్లు స్టాక్ పాయింట్ ను పరిశీలించారు. ఇసుక రీచ్ లో లోడింగ్ చేస్తున్న ట్రాక్టర్, లారీల లోడింగ్ వివరాలను పని చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక రీచ్ లో రోజువారీ ఎన్ని లారీలు లోడింగ్ అవుతున్నాయి అని గ్రూప్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక రిచ్ లో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు. సొసైటీ సభ్యుల పని వేళలు మరియు వే బిల్లుల తనిఖీ సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అనుమతుల్లేకుండా ఇసుక ఎవరైనా తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల్లేకుండా ఇసుక తీసుకువెళ్లకూడదన్నారు. ఈ పరిశీలనలో చర్ల తహా సిల్దార్ ఎం శ్రీనివాస్ , సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ

### చదువు నేర్పిన గురువులకు శాలువతో సత్కరణ
### తన బర్త్ వేడుకలను పాఠశాల విద్యార్థులతో సెలబ్రేషన్ చేసుకున్న లోకేష్
### పోలీస్ కానిస్టేబుల్ కొమ్ము లోకేష్

సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి13 దంతాలపల్లి ప్రతినిధి:

స్థానిక మండల కేంద్రములో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పోలీస్ కానిస్టేబుల్ కొమ్ము లోకేష్ తన జన్మదిన సందర్భంగా 118 మంది పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశాడు.పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం పొందడానికి చదువులో ఎంతో సహాయ సహకారాలు అందించిన తన గురువులు తను విధులు





నిర్వర్తిస్తున్న మండల కేంద్రములో ఉపాధ్యాయులుగా బోధిస్తున్న జడ్పీ.హెచ్.ఎస్ దంతాలపల్లి పాఠశాలలో వారికి శాలువతో సత్కరించాడు.

భవిష్యత్తులో విద్యార్థులు అందరూ ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో దంతాలపల్లి జడ్పీ.హెచ్.ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు అలాగే ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రాజకీయ విలువలను కోల్పోయిన పాలక పార్టీలు

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :

ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను మభ్యపెట్టి తప్పుదోవ పట్టించి స్వార్థపూరిత విధానాలతో అధికారమే పరమావధిగా రాజకీయ విలువలను కోల్పోయి పాలక పార్టీలు ప్రజలను కష్టాలపాలు చేస్తున్నాయని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు.ఎం సి పి ఐ (యు) ఎస్ఆర్ఆర్ తోట ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం ఎగ్గని మల్లికార్జున్ అధ్యక్షతన స్థానిక పరపతి సంఘం భవనంలో జరిగింది. ఈసందర్భంగాపార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ అమరుడైన కామ్రేడ్ తాండ్ర కుమార్ మూడో వర్ధంతి ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం పెద్దారపు రమేష్ మాట్లాడుతూ తాండ్రకుమార్ మూడవ వర్ధంతి సందర్భంగా ఈనెల 14 నుంచి 21 వరకు భూమి-ఇండ్లు-ఇళ్ల స్థలాలు-ప్రభుత్వ విధానాలు-మన కర్తవ్యం అనే అంశంపై సదస్సులు సెమినార్లు రౌండ్ సమావేశాలు నిర్వహించాలని కోరారు. త్యాగాల పునాదులపై కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించేందుకు ఎర్రజెండా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో కార్పొరేట్ శక్తుల ఆస్తులు లక్షల కోట్ల రూపాయలు పెరుగుతుండగా శ్రమజీవుల నిత్యవసరాలు మాత్రం తీరటం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్ల బడ్జెట్ లు ప్రవేశపెట్టిన సగటు మనిషికి ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని బడ



బాబులకు మాత్రం సబ్సిడీలు రాయితీలు మాఫీలు చేస్తున్నారని కష్టానికి తగిన ప్రతిఫలం కనీస అవసరాల ఏర్పాటు అందరి ద్రాక్ష గానే మిగిలిందని ఈ క్రమంలో వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు ప్రజలకు అండగా పోరాటాలు చేసినప్పటికీ పార్లమెంటరీ రంగంలో ఓట్లు సీట్లు రాకపోవడంతో బలహీన పడ్డట్లు దోపిడి పాలకవర్గాలు తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయన్నారు. కమ్యూనిస్టులు ఓట్లు సీట్లు అధికారం లక్ష్యంగా కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాయని ఆ దిశలో ఎంసీపీఐయు త్యాగాల పునాదులపై అమరుల ఆశయాలను పునికి పుచ్చుకొని విలువలతో కూడిన రాజకీయాలను ప్రజా పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. వరంగల్ నగర సమస్యలపై పార్టీ కార్యకర్తలు ప్రజలను సమీకరించి ఎక్కడికి అక్కడ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ఎస్ ఆర్ ఆర్ తోట ఏరియా కార్యదర్శి ఐతం నాగేష్ నాయకులు కొమ్ముని రాజేందర్ శీను దొంత మార్కండేయ మాలి ప్రభాకర్ అప్పన్నపూర నరసయ్య రాయినేని ఐలయ్య జటబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా తులసి మొక్కలు నాటాలి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 13 ,(సాక్ష్యం న్యూస్ )

ఆలయ ప్రాంగణంలో విస్తృతంగా







తులసి మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు .గురువారం భద్రాచలం అనుబంధ ఆలయం అయిన పర్ణశాల ఆలయమును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం మొత్తం తులసి మొక్కలను విరివిగా నాటాలని, అందుకోసం దేవస్థానం వారు సూచించిన ప్రదేశమును పరిశీలించారు. స్థానిక పంచాయతీ అధికారుల సహకారంతో తులసి మొక్కలను వేయాలని, పర్ణశాల ఆలయం ప్రక్కన గల దారి మొత్తం షాపులతో క్రిక్కిరిసినందున ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఆ విధంగా ప్రణాళికను తయారు చేయవలసినదిగా, ఆలయ రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా షాపులను వేరొక చోటకు మార్చు విధంగా సరైన ప్రణాళికలు సిద్ధం చేయవలసినదిగా పంచాయతీ , దేవస్థానం అధికారులకు ఆదేశించారు. ఆలయం ఎదుట విప్ప పువ్వులు అమ్ముకునే వారి నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి , దేవస్థాన ఈ ఈ , పంచాయతీ సెక్రెటరీ, పర్ణశాల ఆలయ ఇన్చార్జి, తదితరులు, పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి , ఫిబ్రవరి 13,( సాక్ష్యం న్యూస్ )

గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా





నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని, కొత్తగూడెం లోని ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్ లో గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్ వన్



రిటర్నింగ్ అధికారులు , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారులందరూ శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించుకొని, ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు.జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ, మండల స్థాయిలో పిఓ లకు ఏపీవోలకు త్వరలోనే శిక్షణను అందిస్తామని, మండల స్థాయి అధికారులు అందరూ సంబంధిత శిక్షణను పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పంచాయతీ ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి నగిన సతీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్తగూడెం డివిజన్ భద్రాచలం డివిజన్ లో ఉన్న 409 మంది రిటర్నింగ్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ జరుగుతుందని, డివిజన్ వారీగా ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపులలో సంబంధిత ఆర్వోలు, ఏ ఆర్ ఓ లు జాయిన్ అయి, గ్రూపులో వారికి వచ్చేటువంటి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్, రమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, నాగరాజశేఖర్, మాస్టర్ ట్రైనీలు సాయి కృష్ణ, శ్రీనివాసరావు, చలపతి రాజు, దుర్గ శైలజ, స్వరూప్ కుమార్, బి.వి.ఎల్.కుమార్, ఆనంద్ కుమార్ స్వామి, వరప్రసాద్ ,తదితరులు , పాల్గొన్నారు.

## కుల గణన సర్వే లో పాల్గొనని వారు అవకాశాన్ని సద్వినియోగంచేసుకోండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
### ఌ16 నుండి ప్రజాపాలన సేవా కేంద్రాల్లో వివరాలు అందజేయాలి

వరంగల్ ( సాక్ష్యం న్యూస్ )13 ఫిబ్రవరి :

కుల గణన సర్వే లో పాల్గొనని వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని



వివరాలు అందజేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ప్రజలను కోరారు. బల్దియా పరిధి లోని ఖాజీపేట సర్కిల్ కార్యాలయం లో గురువారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశం మేరకు గతం లో కుల గణన సర్వే ను నిర్వహించడం జరిగిందని ఇందులో పాల్గొనకుండా వివరాలు సమర్పించని నగరవాసులు ఈనెల 16 నుండి నిర్వహించే గణన లో భాగం గా ప్రజా పాలన సేవ కేంద్రాలలో వారి వివరాలను సమర్పించాలని ఇందుకోసం ప్రజల సౌకర్యార్థం కావాల్సిన ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డులకు సంబంధించిన డేటా నమోదు శుక్రవారం (నేటి) లోగా పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి %ూ%1 జాబితాలో ఎంపికై అనర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలు నిర్ధారణ జరపాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు రవీందర్ ప్రసన్న రాణి ఐటి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## దాత దంపతులకు సన్మానం

కోదాడ ఫిబ్రవరి 13 (సాక్ష్యం)

శ్రీ వరవర రంగనాయక స్వామి దేవాలయ సిసి రోడ్లు కి అడ్వకేట్ సాధు, శరత్ కుమార్ శకుంతల దంపతులు 3,25,000, రూపాయలు విరాళం ఇచ్చారు. వారి యొక్క కుటుంబ సభ్యులకి గణపవరం గ్రామ ప్రజల దేవాలయ చైర్మన్, ధర్మకర్తల గ్రామ నాయకుల తరపున సాధు, శరత్ కుమార్ శకుంతల కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి



సన్మానం చేశారు. కోదాడ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామ రెడ్డి. దేవాలయం చైర్మన్ ఇర్ల లక్ష్మ రెడ్డి చిట్టా. వెంకట్రావమ్మ రాంరెడ్డి సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి ఇర్ల నారపరెడ్డి జాబిశెట్టి నాగప్రసాద్ బండి చిన కోటయ్య. కాసని సత్యం కొండా, నరసింహారావు. ఇర్ల శశి రెడ్డి. బండి సత్యం. సాయని, సీత్తయ్య. బండి వీరబాబు పాల్గొన్నారు

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 13 ,(సాక్ష్యం న్యూస్ )

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పుట్టినరోజు వేడుకలు తెలంగాణ రెవెన్యూ ,



గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు .గురువారం జిల్లా కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బ్రహ్మయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

## మీరు చేసి చేసినా చూస్తూ ఊరుకోవాలా..?

అమరావతి,ఫిబ్రవరి13(సాక్ష్యం):

దెందులూరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. వట్లూరులోని ఓ ఫంక్షన్ హాల్లో వీరి మధ్య రాజుకున్న వివాదం నియోజకవర్గ స్థాయి దాటి రాష్ట్రస్థాయిలో పొలిటికల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టు పెను సంచలనం సృష్టిస్తోంది. కాగా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో వైసీపీ, టీడీపీ నేతల మధ్య ఘర్షణ వాతావరణం సైతం ఉత్కంఠ రేకెత్తిస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ..కొంతమంది తమ ఉనికి కాపాడుకోవడానికి సంచలనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. వైసీపీ నేతలు చేసిన అరాచకాన్ని ఏపీ ప్రభుత్వం, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. చట్టం ప్రకారం కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఉద్దేశపూర్వకంగా నియోజకవర్గంలో గొడవలు సృష్టించేందుకు అబ్బయ్య చౌదరి ప్రయత్నించారని ఆరోపించారు. వైసీపీ నేతలు అలా చేస్తుంటే మేము చూస్తూ ఊరుకోనే పరిస్థితి లేదని తేల్చిచెప్పారు. ఘటనపై విచారణ చేపట్టి కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెప్పారని పేర్కొన్నారు. వాళ్లది దొంగల పార్టీ. మీకు సంస్కారం లేదు కాబట్టే సంస్కార హీనులుగా ప్రవర్తించారని దుయ్యబట్టారు.

## కాళికామాతకు దేవరకద్ర ఎమ్మెల్యే పూజలు..

దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 13

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి గురువారం కొత్తకోట మండలం నాటవెల్లి తండాలో కాళికామాత కు ప్రత్యేక పూజలు



నిర్వహించారు. కాళికామాత విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఎమ్మెల్యే ఆ గ్రామానికి వెళ్లి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాళికామాతకు నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు. అలాగే అజ్జకోలు గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు రాములు గౌడ్ మనవరాలి మొదటి జన్మదిన వేడుకల్లో కూడా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారికి ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నేరాలు అంతాఇంతా కావు

### వైసీపీ పాలనలో వంశీ అనేక దాడుల్లో నేరస్తుడు

### కొనకళ్ల నారాయణరావు


### వల్లభనేని చరిత్ర మొత్తం నేరమయం

### ఎంపీ ప్రణవ్‌గోపాల్

అమరావతి,ఫిబ్రవరి13(సాక్ష్యం): వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఓ విధ్వంసకారుడని ఆర్టీసీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు అన్నారు. వల్లభనేని వంశీ అరెస్టు నేపథ్యంలో గురువారం టీడీపీ కార్యాలయంలో కొనకళ్ల నారాయణరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... 2023లో గన్నవరం టీడీపీ కార్యాలయంపై వల్లభనేని వంశీ దాడి చేయించి విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. అనేక మంది టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టించి వేధించారని అన్నారు. టీడీపీ కార్యాలయంపై ఆయనే దాడి చేయించి టీడీపీ నేతలను అరెస్ట్ చేయించారని చెప్పారు. కొంతమంది తెలుగుదేశం పార్టీ మహిళా నేతలను కూడా జైలుకు పంపించారని మండిపడ్డారు. గన్నవరంలో వంశీ అరాచకాలు అన్నీ ఇన్నీ కావని చెప్పుకొచ్చారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి కొన్ని వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు. వల్లభనేని వంశీపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించాడని ధ్వజమెత్తారు. సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లభనేని వంశీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు. ఒక నేరాన్ని కప్పిపుచ్చుకునేందుకు మరో నేరానికి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పాల్పడ్డారని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంపీ ప్రణవ్ గోపాల్ చెప్పారు. వంశీ గత చరిత్ర అంతా నేర మయమని ఆరోపించారు. జగన్ గ్యాంగ్‌లో చేరి అనేక అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. దళిత యువకుడు సత్యవర్ధన్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వల్లభనేని వంశీ అరెస్టు జరిగిందన్నారు. ఈ అరెస్టును ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రణవ్ గోపాల్ చెప్పారు. వల్లభనేని వంశీ లాంటి వారిని వేటాడే ఆట మొదలైందని టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం తెలిపారు. వంశీ , దేవినేని అవినాష్ , కొడాలి నాని చీడపురుగులు అని విమర్శించారు. కన్నతల్లి లాంటి పార్టీ కార్యాలయంపై దుర్మార్గులు దాడి చేశారని మండిపడ్డారు. ఎన్టీఆర్ కుమార్తె నారా భువనేశ్వరిని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడిన వంశీకి తగిన శాస్తి జరిగిందని చెప్పారు. వంశీ అరెస్టుతో కూటమికి ఓటేసిన ప్రజలంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు.నారా లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ అయితే రిజల్ట్ ఎలా ఉంటుందో ఈరోజు నుంచి తెలుస్తుందని చెప్పారు. వంశీ, వంశీ అనుచరులు తన ఇంటిపైన దాడికి వచ్చిన సందర్భంలో ఆనాడు తాడేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని తెలిపారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలని నాదెండ్ల బ్రహ్మం కోరారు.

## ఒంగోలు గిత్తకు 41 కోట్లు...సిఎం చంద్రబాబు హర్షం

అమరావతి,ఫిబ్రవరి13(సాక్ష్యం): ప్రపంచ వేదికపై ఒంగోలు గిత్త తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒంగోలు గిత్త రూ.41కోట్లు పలకడం శుభపరిణామమన్నారు. రాష్ట్ర పశుసంవర్ధక వారసత్వం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు.



ఒంగోలు గిత్తలు ఉన్నత జన్యువులు, బలానికి ప్రసిద్ధి చెందాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతిని పరిరక్షిస్తూ పాడి రైతులను ఆదుకోవడానికి కృషి చేస్తోందని వెల్లడించారు. ఇది తెలుగువారికి గర్వకారణమని సిఎం అన్నారు. ఈ జాతి పరిరోణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మిలమిల మెరిసే తెల్లటి శరీరం.. చలి, వేడిని తట్టుకునే శరీరతత్వం.. చూపరులను ఆకట్టుకునే మూపురం.. రంకెల్లో రాజసం.. ఒంగోలు జాతి పశువుల పేరెత్తగానే జంతు ప్రేమికుల కళ్లెదుట కదలాడే దృశ్యాలివి. అటువంటి వాటికి పుట్టినిల్లు ప్రకాశం జిల్లా. బ్రెజిల్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ఒంగోలు జాతి గిత్త ఏకంగా రూ.41 కోట్ల ధర పలికింది.

## స్మార్ట్‌మీటర్లపై వివరణ ఇవ్వండి

### ఎస్పీడీసీఎల్ ఎండీకి మంత్రి గొట్టిపాటి ఆదేశాలు

అమరావతి,ఫిబ్రవరి13(సాక్ష్యం): నిబంధనలకు విరుద్ధంగా స్మార్ట్ మీటర్ల పరికరాల బిల్లులు చెల్లింపుపై ఎస్పీడీసీఎల్ ఎండీ సంతోష్‌రావును విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరణ కోరారు. మీడియాలో వరుస కథనాలపై ముఖ్యమంత్రికి ఉన్న అసంతృప్తిని ఎండీకి వివరించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా కాకుండా, ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో మంత్రిని ఎస్పీడీసీఎల్ ఎండీ కలిశారు. గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాలు తగ్గాలని మంత్రి ఆదేశించారు. వేసవిలో విద్యుత్ కోతలు ఉండరాదన్నారు. కూటమి ప్రభుత్వం హామీ మేరకు రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ అందాలని ఆదేశించారు.

## ఎన్నాళ్లకెళ్లకు..

### గ్రూప్2 మెయిన్ పరీక్షపై ఏపీపీఎస్సీ కీలక ప్రకటన

అమరావతి,ఫిబ్రవరి13(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) జారీ చేసింది. త్వరలో నిర్వహించనున్న గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను గురువారం (ఫిబ్రవరి 13) విడుదల చేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను అభ్యర్థులు ముందుగానే డౌన్‌లోడ్ చేసుకుని అందులోని సూచనలను పాటించాలని పేర్కొంది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష జనవరి 5వ తేదీన నిర్వహించవల్సి ఉంది. కానీ అప్పట్లో మెగా డీఎస్సీ హడావిడిలో ఈ పరీక్ష నిర్వహణ సాధ్యంకాదని కమిషన్ వాయిదా వేసింది. అయితే నాటకీయ పరిణామాల దృష్ట్యా మెగా డీఎస్సీ ప్రకటన వెలువడకపోగా మరింత ఆలస్యమైంది. ఇందుకోసం వాయిదా వేసిన గ్రూప్ పరీక్ష కూడా చాలా రోజుల వరకు వాయిదా పడింది. మరోవైపు టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాలన్నీ బిజీగా మారనున్నాయి. అందుకే ఈ పరీక్షలన్నింటికంటే ముందుగానే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని భావించిన కమిషన్.. ఆ మేరకు ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించాలని నిర్ణయించింది. గ్రూప్–2 మెయిన్స్ పరీక్షలు ఫిబ్రవరి 23న మొత్తం 13 జిల్లా కేంద్రాల్లో జరగనున్నాయి. పేపర్ 1 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, పేపర్ 2 పరీక్ష సాయంత్రం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనుంది. కాగా గత ప్రభుత్వ హాయంలో గతేడాది డిసెంబర్ 7న గ్రూప్ 2 నోటిఫికేషన్‌ను విడుదల చేయగా.. అనంతరం రెండు నెలల వ్యవధిలోనే అంటే ఈ ఏడాది ఫిబ్రవరి 25న ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షకు 4,83,535 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,04,037 మంది పరీక్షకు హాజరయ్యారు. ఏప్రిల్ 10న గ్రూప్ 2 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. ఇందులో 92, 250 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఇప్పటి వరకూ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష తేదీని రెండు సార్లు వాయిదా పడింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 23వ తేదీన మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. కాగా మొత్తం 905 పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే.

# వల్లభనేని అరెస్ట్ కక్షపూరిత చర్చ

## రాజకీయాల్లో ఇలాంటివి పనికిరావు

## మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

విశాఖపట్టణం,ఫిబ్రవరి13(సాక్ష్యం): వల్లభనేని వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.కేసు వెనక్కు తీసుకుంటే మళ్ళీ అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. కక్ష పూరిత రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని.. ఇలాంటివి రాజకీయాలలో సరికాదని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నేత వల్లభనేని వంశీ పై మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ స్పందించారు . గురువారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. ఋషికొండ భవనాలు ప్రభుత్వ కట్టడాలు.,. నిర్మాణాలలో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను మండలిలో ప్రశ్నిస్తామని.. శాసనసభ విషయంలో పార్టీ వైఖరిని తమ వాళ్ళను అడిగి చెప్తానని.. తనకు తెలియని విషయాన్ని తెలుసుకొని చెప్తానని అనడంలో తప్పు లేదు కదా అని బొత్స అన్నారు. రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోతున్నాయని, పండగ కూడా బాగా చేసుకోలేకపోయారని బొత్స సత్యనారాయణ అన్నారు. ఇంకా వేసవి రాకుండానే పవర్ కట్స్ విధిస్తున్నారని, వైసీపీ హయంలో స్కూల్స్ మూసేసారని దుష్ప్రచారం చేశారని అన్నారు. ఇప్పుడు ÷ల్స్ క్లియరింగ్ ఎందుకు ఆలస్యం అవుతుందని స్వయంగా సీఎం చంద్రబాబు చెప్పారు కదా అని బొత్స ప్రశ్నించారు. ఇప్పటికీ ఒక సిలెండర్ మాత్రమే ఇచ్చారని...తల్లి కి వందనం ఇస్తామని అంటున్నారని.. రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవడం లేదని, నిరుద్యోగ భృతి ఏమైందని నిలదీశారు. గత 5 ఏళ్లలో జరిగిన దాని కంటే..ఈ 9 నెలల్లో ఎక్కువ జరిగాయని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం తప్ప,.. చేతల ప్రభుత్వం కాదని విమర్శించారు. మండలిలో ప్రభుత్వ



వైఫల్యాలను ప్రశ్నిస్తామన్నారు. గత టీడీపీ, వైసీపీ హయంలో భూకుంభకోణంపై వేసిన సిట్ నివేదికను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కృష్ణాజిల్లా, మచిలీపట్నంలో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. వల్లభనేని వంశీ అరెస్ట్ నేపథ్యంలో డీఎస్పీ రాజా పేర్ని నాని ఇంటికి వెళ్లారు. శాంతి భద్రతల నేపథ్యంలో ఇంట్లో నుంచి బయటకు రావద్దని ఆయనకు విజ్ఞప్తి చేశారు. పేర్ని నాని హౌస్ అరెస్ట్ విషయం తెలుసుకున్న ఆయన అనుచరులు, వైసీపీ శ్రేణులు నాని ఇంటికి భారీగా చేరుకున్నారు. ఈ క్రమంలో పేర్ని నాని ఇంటి వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వల్లభనేని వంశీని హైదరాబాద్‌లో అరెస్టు చేసిన విజయవాడ పోలీసులు కృష్ణా జిల్లాకు తీసుకువచ్చారు. వంశీపై పటమట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. కృష్ణా జిల్లా నుంచి వంశీని పడమట పోలీస్ స్టేషన్‌కు తీసుకురానున్నారు. కాగా ఇప్పటికే స్పెషల్ పార్టీ పోలీసులు, ఎస్‌బీ, ఇంటెలిజెన్స్, స్థానిక పోలీసులు పడమట పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పడమట పోలీస్ స్టేషన్ ఇరువైపులా బార్ గేట్లను ఏర్పాటు చేశారు. డీసీపీ పర్యవేక్షణలో ఏసిపి, సిఐలు పోలీసులు అక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రంగం సిద్ధం చేశారు. మరోవైపు ఇప్పటికే వంశీ ప్రధాన అనుచరులు సిఐడి కస్టడీలో ఉన్నారు.

# వల్లభనేనిని వంశీని ఎందుకు అరెస్ట్ చేశారో?

## ఆయనపై ఏ కేసుందో అర్థంకావడం లేదు

## మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శలు

గుంటూరు,ఫిబ్రవరి13(సాక్ష్యం): గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని



పోలీసులు ఎందుకు అరెస్టు చేశారో అర్థం కాలేదు అని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. వంశీ టీడీపీ కార్యాలయ దాడి ఘటనలో బెయిలుపై ఉన్నారు.. ఆయన అరెస్టు పట్ల అందరం దిగ్భ్రాంతి చెందాం.. టీడీపీ దాడి ఘటనలో ఫిర్యాదు చేసిన వ్యక్తి మెజిస్ట్రేట్ వద్దకు వెళ్ళి తాను అసలు ఫిర్యాదు చేయలేదని చెప్పారు.. టీడీపీ వాళ్ళు దొంగ కేసు పెట్టించారని తెలుసుకున్నారు.. ఇది ఒక ఫాల్స్ కేసు అని ప్రపంచానికి తెలిసిందని ఆయన పేర్కొన్నారు. వెంటనే వాళ్ళ సోదరుడిని బెదిరించి మరో తప్పుడు కేసు పెట్టించారు.. వంశీ టీడీపీ నేతలను దూషించటం ఏంటని వాళ్ళు కక్ష్య కట్టారు.. ఎన్నోసార్లు న్యాయస్థానాలకు వెళ్లిన వంశీ బెయిలు తెచ్చుకోగలిగారు.. టీడీపీ వాళ్ళు పోలీసులతో కుమ్మక్కై ఇదంతా చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఇక, పోలీసులు వల్లభనేని వంశీని కలవకుండా అతడి భార్యను అనుమతించడం లేదని మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. మేము మా రిప్రెసెంటేషన్ ఇవ్వటానికి అపాయింట్మెంట్ తీసుకుని వచ్చాం.. టైం ఇచ్చిన డీజీపీ మమ్మల్ని కలవలేదన్నారు. అలాగే, మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి కారు డ్రైవర్ ని తిట్టి ఆయన మీదే కేసు పెట్టాలని చింతమనేని ప్రభాకర్ చూస్తున్నారని పేర్కొన్నారు. డ్రైవర్ ను చింతమనేని తిట్టిన వీడియోలు రాష్ట్రం మొత్తం చూశారు.. అయినా తిరిగి ఆయన మీదే కేసులు పెట్టాలని ప్రయత్నిస్తున్నారు.. టైం ఇచ్చిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మా రెప్రజెంటేషన్ తీసుకోకుండా వెళ్ళిపోయారు.. కార్యాలయంలో ఎవరినైనా మా రెప్రజెంటేషన్ తీసుకోమని కోరాం.. ఏ అధికారి కూడా మా రెప్రజెంటేషన్ తీసుకోలేదు.. పోలీసుల వ్యవహారం మరీ దుర్మార్గంగా ఉంది అని అంబటి రాంబాబు విమర్శించారు. అయితే, ప్రజాస్వామ్యంలో పోలీసులు ఇలా వ్యవహరించటం దారుణం అని మాజీమంత్రి అంబటి అన్నారు. వంశీని ఉదయం 6 గంటలకు అరెస్టు రాత్రిలోపు కోర్టుకు హాజరు పరచాలి.. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఇలాంటి పరిస్థితి ఉండటం దారుణం.. వంశీ అంశంపై గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసే ప్రయత్నం చేస్తాం.. అందరి లెక్కలు సరైన సమయంలో సరి చేస్తాం.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పద్ధతి కరెక్ట్ కాదు అని అంబటి రాంబాబు వెల్లడించారు.

# వల్లభనేని వంశీ పాపం పండింది: ఎమ్మెల్యే యార్లగడ్డ

## వంశీ అక్రమాలపై సర్వత్రా చర్చ

అమరావతి,ఫిబ్రవరి13(సాక్ష్యం): గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైకాపా నేతలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని తెదేపా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ నేపథ్యంలో తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడారు.' నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకుంటారా.. ఏనాడైనా పాపం పండుతుంది. గ్రీవెన్స్‌లో వచ్చే సమస్యల్లో అధిక శాతం భూకబ్జాలే. సభ్య సమాజం తలదించుకునేలా వల్లభనేని వంశీ మాట్లాడారని గుర్తు చేశారు. జగన్‌కు అలాంటివారే నచ్చుతారు. వంశీ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా ఎందుకు వారించలేదు? ఇకనైనా జగన్ తన వైఖరి మార్చుకోవాలన్నారు. వైకాపా నేతలు గన్నవరంలో భూములు కబ్జా చేశారు. ఎవరైనా చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలని వెంకట్రావు అన్నారు. వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. పాపం పండింది అని తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు. సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరిపై ముందుగా నోరు పారేసుకుంది వంశీ అని టీడీపీ కార్యకర్తలు గుర్తు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అక్రమ కేసులు, దాడులు, కబ్జాలు, సెటిల్‌మెంట్లతో ప్రజలకు వంశీ అనుచరులు నరకం చూపించారని పోలీసులు చెబుతున్నారు. గన్నవరం పార్టీ కార్యాలయంపై దాడి వాహనాలు దగ్ధం, టీడీపీ కార్యకర్తలపై దాడి కేసులో ప్రధాన నిందితుడిగా వంశీ ఉన్నారు. నాటి



అధికారంతో బాధితులైన టీడీపీ కార్యకర్తలు, నేతలపైనే హత్యాయత్నం, అట్రాసిటీ కేసులు పెట్టి వంశీ అరెస్టు చేయించారని చెబుతున్నారు. పార్టీ కార్యాలయం దగ్ధం కేసులో వంశీ ముందస్తు బెయిల్ పొందాడని అంటున్నారు. దాడికి పాల్పడిన వారిలో ఇప్పటికే కొందరు అరెస్టు, రిమాండ్‌లో ఉన్నారని టీడీపీ నేతలు గుర్తుచేస్తున్నారు. తనపై కేసు పెట్టిన వారిని భయపెట్టి కేసే లేకుండా చేయాలని కొద్దిరోజులుగా వంశీ కుట్ర పన్నాడని టీడీపీ నేతలు చెబుతున్నారు. పార్టీ కార్యాలయం దగ్ధం కేసులో ఫిర్యాదు దారు సత్యవర్ధన్‌ను కిడ్నాప్, దాడి చేసి కేసు వెనక్కు తీసుకునేలా పన్నాగం పన్నాడని టీడీపీ నేతలు తెలిపారు. తనపై కేసే లేకుండా చేయాలనే కుట్రతో....కొత్త కేసులో మాజీ ఎమ్మెల్యే వంశీ ఇరుకున్నాడని చెప్పారు. పోలీసుల అభయంతో వాస్తవాలను ఫిర్యాదు దారుడు సత్యవర్ధన్ బయటపెట్టాడని... సాక్ష్యాలు, ఆధారాలు పక్కాగా సేకరించి వంశీని దర్యాప్తు అధికారులు అరెస్టు చేశారని టీడీపీ నేతలు తెలిపారు. కిడ్నాప్, అట్రాసిటీ కేసులో నేడు వంశీని దర్యాప్తు అధికారులు అరెస్టు చేశారని అన్నారు.

## వల్లభనేని వంశీని అరెస్టు చేసిన పోలీసులు

అమరావతి,ఫిబ్రవరి13(సాక్ష్యం): వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వల్లభనేని వంశీని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్‌లో ఆయన ఇంటికి చేరుకున్న పోలీసులు, నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు ఆయనను తరలించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గన్నవరం టీడీపీ ఆఫీసుపై వైసీపీ నేతలు దాడి చేశారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే వంశీ నిందితుడిగా ఉన్నారు. కొన్ని రోజుల కిందటే వంశీ అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పట్నుంచి వంశీ కోసం గాలి స్తున్నారు. వంశీ ఆచూకీ పోలీసులకే కాదు.. సొంత పార్టీ నేతలకు కూడా తెలియలేదు.



2023, ఫిబ్రవరి 20న గన్నవరం టీడీపీ కార్యాలయంపై అప్పటి ఎమ్మెల్యే వంశీ అనుచరులు దాడికి పాల్పడ్డారు. సుమారు 5 గంటలపాటు టీడీపీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించారు. దీనిపై అప్పట్లో టీడీపీ నాయకులు కేసులు పెట్టినా పోలీసులు విచారణను అటకెక్కించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడంతో మళ్లీ ఈ కేసు ఊపిరిపోసుకుంది. అప్పట్లో విధ్వంసం సృష్టించిన వారిలో 20 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

### బరిలో పదిమంది అభ్యర్థులు : కలెక్టర్

విశాఖపట్నం,ఫిబ్రవరి13(సాక్ష్యం): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 10వ తేదీ వరకు 20 నామినేషన్లు వచ్చాయని, అందులో పది మంది మాత్రమే అర్హత సాధించారని విశాఖ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎం.ఎన్.హరింద్ర ప్రసాద్ తెలిపారు. ఎవరూ నామినేషన్లు ఉపసంహరించుకోకపోవడంతో మొత్తం పది మంది బరిలో ఉన్నట్లు చెప్పారు. 'ఈనెల 27న పోలింగ్ నిర్వహిస్తాం. మొత్తం ఓటర్లలో 13,580 మంది పురుషులు, 8,985 మంది మహిళలు ఉన్నారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం జిల్లాల్లో పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికలకు ముందు ఓటర్లు స్లిప్‌లు అందిస్తున్నాం. మార్చి 3న ఏయూ ఇంజినీరింగ్ కాలేజీలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 11 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశాం. ప్రతి మండలంలో ఒక టీమ్ ఉంటుంది'అని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని విశాఖ డీసీపీ అజితా వేజెండ్ల తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని చెప్పారు.

## వైసిపి నేతల అరాచకాలు మితిమీరాయన్న చింతమనేని

ఏలూరు,ఫిబ్రవరి13(సాక్ష్యం): దెందులూరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. వట్లూరులోని ఓ ఫంక్షన్ హాల్లో వీరి మధ్య రాజుకున్న వివాదం నియోజకవర్గ స్థాయి దాటి రాష్ట్రస్థాయిలో పొలిటికల్ హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టు పెను సంచలనం సృష్టిస్తోంది. కాగా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో వైసీపీ, టీడీపీ నేతల మధ్య ఘర్షణ వాతావరణం సైతం ఉత్కంఠ రేకెత్తిస్తోంది. అయితే ఈ వివాదంపై ఎమ్మెల్యే చింతమనేని



మరోసారి స్పందించారు. దీంట్లో తమ తప్పేమీ లేదంటూ వైసీపీ నేత అబ్బయ్య చౌదరిపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ..'కొంతమంది తమ ఉనికి కాపాడుకోవడానికి సంచలనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. వైసీపీ నేతలు చేసిన అరాచకాన్ని ఏపీ ప్రభుత్వం, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్తాను. చట్టం ప్రకారం కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. ఉద్దేశపూర్వకంగా నియోజకవర్గంలో గొడవలు సృష్టించేందుకు అబ్బయ్య చౌదరి ప్రయత్నించారు. వైసీపీ నేతలు అలా చేస్తుంటే మేము చూస్తూ ఊరుకోనే పరిస్థితి లేదు. ఘటనపై విచారణ చేపట్టి కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెప్పారు. నేను ఆగ్రహంతో బరస్ట్ అయిన మాట వాస్తవమే. మా కారుకు అబ్బయ్య చౌదరి డ్రైవర్ తమ కారును అడ్డంపెట్టి, నా డ్రైవర్‌ను, మా వాళ్లను తిడితే చూస్తూ కూర్చుంటామా?. నా కారుకు ఎందుకు అడ్డంపెట్టారు. మీ ఉద్దేశం ఏంటి?. వైసీపీ నేతలంతా ప్రజల సొమ్ముతో తిరుగుతున్నారు. వాళ్లది దొంగల పార్టీ. మీకు సంస్కారం లేదు కాబట్టే సంస్కార హీనులుగా ప్రవర్తించారు. ఇది ప్రజాస్వామ్యం.. ఖబడ్దార్. మీరు ఏం చేసినా మేము చూస్తూ కూర్చోవాలా?. నేను అబ్బయ్య చౌదరి డ్రైవర్‌ను మందలించిన తర్వాతే వారు కారు పక్కకు తీశారు. నేను దుర్భాషలు ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందని అన్నారు.

# ఆర్‌సీబీ కెప్టెన్‌గా రజత్ పటీదార్

## ప్రకటించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు
## పటీదార్ పూర్తి అవగాహన ఉన్న ఆటగాడు
## అందుకే రజత్ పటీదార్‌కు కెప్టెన్సీ

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) తమ నూతన సారథిగా టీమిండియా యువ బ్యాటర్ రజత్ పటీదార్‌ను ఎంపిక చేసింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీని రజత్ పటీదార్ నడిపిస్తాడని బుధవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ తిరిగి ఆర్‌సీబీ సారథ్య బాధ్యతలు చేపడుతాడని ప్రచారం జరిగినా.. మళ్లీ సారథిగా కొనసాగేందుకు అతను సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. దాంతోనే రజత్ పటీదార్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. విరాట్ కోహ్లీ అనంతరం ఫాఫ్ డుప్లెసిస్ ఆర్‌సీబీ సారథ్య బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. గత మూడు సీజన్లలో అతనే జట్టును నడిపించాడు. అయితే ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్‌సీబీ.. ఫాఫ్ డుప్లెసిస్‌ను రిటైన్ చేసుకోలేదు. వేలంలోనూ తిరిగి కొనుగోలు చేసే ప్రయత్నం చేయలేదు. దాంతో కొత్త సారథిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఆర్‌సీబీకి ఏర్పడింది. జట్టులో కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్ వంటి సీనియర్ ఆటగాళ్లున్నా.. ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ రజత్ పాటిదార్‌కే సారథ్య బాధ్యతలు అప్పగించింది. ఐపీఎల్ 2021 సీజన్‌లో ఆర్‌సీబీలోకి వచ్చిన రజత్ పాటిదార్ ఇప్పటి వరకు 27 మ్యాచ్‌లు ఆడి 34.74 సగటుతో 799 పరుగులు చేశాడు. గత సీజన్‌లో 15 మ్యాచ్‌ల్లో ఐదు హాఫ్ సెంచరీలతో 395 పరుగులు చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో మధ్యప్రదేశ్‌కు సారథిగా వ్యవహరిస్తున్న రజత్ పటీదార్.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 10 మ్యాచ్‌ల్లో 428 పరుగులు చేశాడు. రజత్ పటీదార్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేయడాన్ని విరాట్ కోహ్లీ సమర్థించాడు. గత కొన్నేళ్లుగా రజత్ పటీదార్ ఆటగాడిగా ఎంతో మెరుగయ్యాడని చెప్పాడు. దేశవాళీ క్రికెట్‌లో మధ్యప్రదేశ్ జట్టును రజత్ పటీదార్ అద్భుతంగా నడిపించాడని, ఆర్‌సీబీని నడిపించే నైపుణ్యం అతనికి ఉందని కోహ్లీ అభిప్రాయపడ్డాడు. 'గత రెండు-మూడేళ్లుగా రజత్ పటీదార్ ఆటగాడిగా ఎంతో మెరుగయ్యాడు. భారత్ తరఫున ఆడే అవకాశం కూడా అతనికి వచ్చింది. అన్ని లెవెల్స్‌లో అతని ఆట కూడా ఎంతో మెరుగైంది. తన రాష్ట్ర జట్టును రజత్ పటీదార్ నడిపించిన విధానం..కెప్టెన్‌గా అతను తీసుకున్న బాధ్యత ఫ్రాంచైజీ జట్టును నడిపించడానికి కావాల్సిన నైపుణ్యం ఉందనే విషయాన్ని తెలియజేస్తోంది.'అని విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు. భారత పిచ్‌లపై పూర్తి అవగాహన ఉన్న ఆటగాడనే రజత్ పటీదార్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నూతన సారథిగా ఎంపిక చేశామని ఆ జట్టు డైరెక్టర్ మో బోబట్ తెలిపాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కూడా ఓ ఆప్షన్‌గా ఉండటంతోనే ధైర్యంగా ఈ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీని రజత్ పటీదార్ నడిపిస్తాడని బుధవారం ఆ జట్టు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. విరాట్ కోహ్లీ అనంతరం సౌతాఫ్రికా దిగ్గజ బ్యాటర్ ఫాఫ్ డుప్లెసిస్ ఆర్‌సీబీ సారథ్య బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. గత మూడు సీజన్లలో అతనే జట్టును నడిపించాడు. అయితే ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ఆర్‌సీబీ.. ఫాఫ్ డుప్లెసిస్‌ను రిటైన్ చేసుకోలేదు. వేలంలోనూ తిరిగి కొనుగోలు చేసే ప్రయత్నం చేయలేదు. దాంతో కొత్త సారథిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఆర్‌సీబీకి ఏర్పడింది. అయితే జట్టులోని సీనియర్ ఆటగాళ్లను కాదని ఆర్‌సీబీ.. రజత్ పటీదార్‌ను ఎంపిక చేసింది. అందుకు గల కారణాలను ఆ జట్టు డైరెక్టర్ మో బోబట్ తెలియజేశాడు. విరాట్ కోహ్లీకి కెప్టెన్సీ అవసరం లేదని, లీడర్‌షిప్ గ్రూప్‌లో అతను ఓ మెంబర్ అని స్పష్టం చేశాడు. 'ఆర్‌సీబీ నూతన సారథిగా ఎవరిని నియమించాలనే విషయంపై తీవ్రంగా చర్చించాం. భారత్ క్రికెటర్ లేదా ఓవర్‌సీస్ ప్లేయర్ అనేది ప్రధానం అంశంగా మాట్లాడుకున్నాం. అయితే టీమిండియా ప్లేయర్ అయితేనే బాగుంటుందని రజత్ పటీదార్‌వైపు మొగ్గు చూపాం. అంతేకానీ, విదేశీ ఆటగాళ్లపై ఎలాంటి వ్యతిరేకత లేదు. భారత పిచ్‌లపై పూర్తి అవగాహన ఉన్న ఆటగాడైతే మంచిదని భావించాం. అందులో విరాట్ కోహ్లీ కూడా ఓ ఆప్షన్‌గా ఉన్నాడు. దాంతోనే ధైర్యంగా నిర్ణయం తీసుకున్నాం. లేకపోతే అభిమానుల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తాయని మాకు తెలుసు. విరాట్ కోహ్లీకి ప్రత్యేకంగా కెప్టెన్సీ అవసరం లేదు. జట్టును నడిపించడంలో సీనియర్ ఆటగాడిగా ఎప్పుడూ బాధ్యత తీసుకుంటాడు. గతేడాది ఫాఫ్ డుప్లెసిస్ కెప్టెన్‌గా ఉన్నప్పటికీ.. జట్టుకు అవసరమైనప్పుడు కోహ్లీ ముందుకొచ్చిన విషయం తెలిసిందే. మైదానంలోనూ రజత్ పటీదార్‌కు కోహ్లీ అండగా ఉంటాడు.'అని బోబట్ చెప్పుకొచ్చాడు.



ఆర్‌సీబీ డైరెక్టర్ మో బోబట్

# ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌కు రంగం సిద్ధం..
## నేటి నుంచి మొదలుకానున్న లీగ్

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మూడవ సీజన్ ప్రారంభం కానుంది. ఈసారి టోర్నమెంట్ ఫిబ్రవరి 14 నుంచి జరగనుంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కూడా టోర్నమెంట్‌లో సందడి చేయడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటివరకు టోర్నమెంట్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ మంచి ప్రదర్శన ఇచ్చినప్పటికీ, టైటిల్ గెలవలేకపోయింది. ఈసారి మెగ్ లానింగ్ కెప్టెన్సీలో తొలిసారిగా మహిళల ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను గెలుచుకోవడమే జట్టు ప్రయత్నం. ఇందుకోసం జట్టులో చాలా మంది అద్భుతమైన ఆటగాళ్ళు ఉన్నారు. ఆ జట్టు ఫిబ్రవరి 15న ముంబై ఇండియన్స్‌తో తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది. కాగా, డబ్ల్యూపీఎల్ తొలి మ్యాచ్‌లో జట్టు టాప్ ఆర్డర్‌లో ఇద్దరు అద్భుతమైన పవర్ హిట్టర్లు ఉన్నారు. కెప్టెన్ మెగ్ లానింగ్ తో కలిసి షెఫాలీ వర్మ ఇన్నింగ్స్‌ను



ప్రారంభిస్తుంది. షఫాలీ ఒంటి చేత్తో మ్యాచ్ గెలిపించగల సామర్థ్యం ఉన్న క్రీడాకారిణి. దీనితో పాటు, మెగ్ లానింగ్ ప్రత్యేకత ఏమిటంటే, ఆమె ఇన్నింగ్స్‌ను నిర్మించడమే కాకుండా, బలమైన షాట్లు కూడా ఆడగలదు. జట్టుకు మూడవ స్థానంలో జెమీమా రోడ్రిగ్స్ రూపంలో గొప్ప ఎంపిక కూడా ఉంది. ఇక మిడిల్ ఆర్డర్ గురించి మాట్లాడితే, దక్షిణాఫ్రికాకు చెందిన మారిజాన్ కాప్ పవర్ కనిపించనుంది. ఆమెకు చాలా మంచి అనుభవం ఉంది. కాగా, తానియా భాటియా వికెట్ కీపర్‌గా కనిపించనుంది. అన్నాబెల్ సదర్లాండ్ లోయర్ ఆర్డర్‌లో ఆడుతుంది. ఆమె బౌలింగ్, బ్యాటింగ్ రెండూ చేయగలదు. ఆమెకు లాంగ్ షాట్లు కొట్టే సామర్థ్యం ఉంది. అదే సమయంలో, భారత ఆల్ రౌండర్ శిఖా పాండే కూడా ప్లేయింగ్ ఎలెవన్‌లో భాగం కావచ్చు. ఆ తర్వాత, ఆస్ట్రేలియాకు చెందిన జెస్ జోనాసన్, భారతదేశానికి చెందిన రాధా యాదవ్ స్పిన్ బౌలర్లుగా కనిపించనున్నారు. రాధా యాదవ్ భారత పరిస్థితులలో చాలా ప్రభావవంతంగా నిరూపించుకోగలదు.

# ధోనీ రికార్డ్ బద్దలు కొట్టిన రోహిత్ శర్మ!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసిన తొలి భారత సారథిగా రోహిత్ శర్మ చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రికార్డ్‌ను అధిగమించాడు. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమిండియా 142 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా ఇప్పటి వరకు నాలుగు ద్వైపాక్షిక సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. వెస్టిండీస్, శ్రీలంక, న్యూజిలాండ్‌తో పాటు ఇంగ్లండ్‌పై సిరీస్‌లను రోహిత్ సేన క్లీన్ స్వీప్ చేసింది. గతంలో విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీల నాయకత్వంలో టీమిండియా మూడేసి సార్లు ప్రత్యర్థులను క్లీన్ స్వీప్ చేసింది. అంతేకాకుండా 4 వేర్వేరు దేశాలపై క్లీన్ స్వీప్ చేసిన తొలి కెప్టెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. వన్డే క్రికెట్‌లో 14 ఏళ్లలో అత్యధిక క్లీన్ స్వీప్‌లను సాధించిన జట్టుగా నిలిచింది. టీమిండియా గత 14 ఏళ్లలో 12 సార్లు వన్డే సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. భారత్ తర్వాత న్యూజిలాండ్ 10 క్లీన్ స్వీప్‌లతో రెండో స్థానంలో ఉంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ (102 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 112) శతకంతో చెలరేగగా.. విరాట్ కోహ్లీ(55 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 52), శ్రేయస్ అయ్యర్(64 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 78) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్(4/64) నాలుగు వికెట్లు తీసాడు. రెండో వన్డేలో విధ్వంసకర శతకంతో చెలరేగిన రోహిత్ శర్మ(1).. ఈ మ్యాచ్‌లో మాత్రం రెండో బంతికే ఔటయ్యాడు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన ఇంగ్లండ్ 34.2 ఓవర్లలో 214 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది. టామ్ బాంటన్(41 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38), గస్ అట్కిన్సన్(19 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 38) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు.




# నేనేంటో చూపిస్తా..
## సెంచరీ చేసినా కూడా జట్టులో చోటు కోల్పోయా
## వెటరన్ బ్యాటర్ అజంక్య రహానే

భారత క్రికెట్ లో ఎప్పటికప్పుడు బాగా ఆడుతూ ఉంటేనే జట్టులో చోటు ఉంటుంది.. వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడితే మాత్రం కొంతవరకూ చూసి తర్వాత పక్కన పెట్టేస్తారు. కానీ ఒక్కోసారి పోటీతత్వం ఎక్కువగా ఉంటే బాగా ఆడినా కూడా జట్టులో చోటు ఉండదు.. ప్రస్తుతం ఇలాంటి పరిస్థితే ఎదుర్కొంటున్నాడు వెటరన్ బ్యాటర్ అజంక్య రహానే%ఔ% తాజాగా గతంలో తనకు ఎదురైన కొన్ని ఇబ్బందులను ఓపెన్ గా చెప్పేశాడు. ఎంత బాగా ఆడినా కూడా జట్టులో నుంచి పీకేస్తారన్నాడు. రహానే చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారాయి. టీమిండియాలో నిలకడకు మారుపేరైన రహానే ఒక్కసారిగా జట్టుకు దూరమయ్యాడు. ఆస్ట్రేలియా పర్యటనలో స్టాండిన్ కెప్టెన్‌గా వ్యవహరించి జట్టుకు విజయాన్ని కూడా అందించాడు. అయితే తాను జట్టుకు దూరమవడంపై రహానే సంచలన వ్యాఖ్యలు చేశాడు. 2023 డబ్ల్యూటీసీ ఫైనల్‌లో సెంచరీ చేసినా కూడా జట్టులో చోటు కోల్పోయానని చెప్పాడు. అలా ఎందుకు జరిగిందో తనకు ఇప్పటికీ అర్థం కావడం లేదన్నాడు. జట్టు ఎంపిక అనేది తన చేతుల్లో లేదని, అదంతా సెలక్టర్ల పని అంటూ చెప్పుకొచ్చాడు. తాను మాత్రం బాగానే ఆడానని అనుకుంటున్నట్టు సెలక్టర్లకు చురకలు అంటించాడు. జాతీయ జట్టులో అవకాశం కోల్పోయినప్పుడు దేశవాళీ క్రికెట్ తనను ఆదరించిందన్నాడు. కాబట్టి దాని కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనని స్పష్టం చేశాడు. ప్రస్తుతం రహానే రంజీ ట్రోఫీలో ముంబైకి సారథ్యం వహిస్తున్నాడు. ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడి ఒక సెంచరీ చేసి జట్టును సెమీస్‌కు చేర్చాడు. మూడుసార్లు 90కిపైగా, ఒకసారి 80కిపైగా పరుగులు చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో తన బ్యాటింగ్‌పై సంతృప్తికరంగానే ఉన్నానని, ముస్తాక్ అలీ ట్రోఫీతోపాటు రంజీల్లోనూ పరుగులు సాధించడం ఆనందంగా ఉందని చెప్పుకొచ్చాడు. తనలో ఇంకా చాలా క్రికెట్ మిగిలి ఉందని, ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు ఇంకా సమయం ఉంది కాబట్టి ఏమైనా జరగొచ్చన్నాడు. ఇప్పటికైతే రంజీ ట్రోఫీ సెమీస్‌పైనే దృష్టి సారించినట్టు వివరించాడు. రెడ్ బాల్ క్రికెట్ లో రహానేకు అద్భుతమైన బ్యాటర్ గా పేరుంది. క్లిష్ట సమయంలో ప్రత్యర్థి బౌలర్లకు కొరకరాని కొయ్యలాగా మారిన సందర్భాలు చాలానే ఉన్నాయి. క్రీజులో ఒక్కసారి కుదురుకున్నాడంటే రహానేను ఔట్ చేయడం ప్రత్యర్థి బౌలర్లకు తలనొప్పిగా మారేది. అలాంటి రహానే అవసరం ప్రస్తుతం టీమిండియాకు ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే ప్రస్తుతం జట్టులో ఉన్న యువ, సీనియర్ ఆటగాళ్ళు టెస్టుల్లో నిలకడగా రాణించలేకపోతున్నారు. టీ ట్వంటీలకు బాగా అలవాటు పడి టెస్టుల్లో ఓపిగ్గా ఆడలేకపోతున్నారు. ఐపీఎల్ తర్వాత ఇంగ్లాండ్ టూర్ కు వెళ్ళనున్న భారత జట్టు అక్కడ ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం రహానే లాంటి అనుభవజ్ఞుడైన ప్లేయర్ ఖచ్చితంగా టీమిండియాకు అవసరమని ఫ్యాన్స్ చెబుతున్నారు. మరి సెలక్టర్లు రహానేను పరిగణలోకి తీసుకుంటారో లేదో చూడాలి.

# భారత క్రికెటర్ గిల్ రికార్డుల మోత


అహ్మదాబాద్ క్రికెట్ స్టేడియం భారత స్టార్ బ్యాటర్ శుభమన్ గిల్ కు హెూంగ్రౌండ్ లా మారిపోయింది. టెస్ట్ , వన్డే, ఐపీఎల్%ఔ% ఇలా అన్ని ఫార్మాట్లలోనూ ఇక్కడ గిల్ పరుగుల వరద పారించాడు. తాజాగా ఇంగ్లాండ్ తో జరిగిన మూడో వన్డేలోనూ గిల్ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. 95 బంతుల్లో 14 ఫోర్లు, 2 సిక్స్ ల సాయంతో సెంచరీ బాదాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సూపర్ ఫామ్ తో దూసుకెళుతున్నాడు. తొలి రెండు వన్డేల్లో హాఫ్ సెంచరీలతో సత్తాచాటిన గిల్.. ఇప్పుడు అహ్మదాబాద్ వేదికగా అద్భుతమైన శతకంతో మెరిశాడు. ఒకే వేదికపై వన్డే, టెస్టు, టీ20 ఫార్మాట్లలో శతకం బాదిన క్రికెటర్ల జాబితాలో గిల్ ఐదో ఆటగాడిగా నిలిచాడు. అంతకుముందు డుప్లెసిస్ వాండరర్స్ స్టేడియంలోనూ, డేవిడ్ వార్నర్ అడిలైడ్ లోనూ, పాక్ క్రికెటర్ బాబర్ ఆజం కరాచిలోనూ , సఫారీ వికెట్ కీపర్ క్వింటన్ డికాక్ సెంచూరియన్ స్టేడియంలోనూ




ఈ అరుదైన ఫీట్ సాధించారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు గిల్ మరోసారి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. కెప్టెన్ రోహిత్ శర్మ ఆదిలోనే ఔటైనప్పటికి గిల్ మాత్రం కోహ్లితో కలిసి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలో గిల్ 92 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సలతో సాయంతో తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. గిల్‌కు ఇది ఏడో వన్డే సెంచరీ.తద్వారా తమ 50వ వన్డే మ్యాచ్ లో సెంచరీ బాదిన తొలి ప్లేయర్ గా ఘతన సాధించాడు. అలానే 50 ఇన్నింగ్స్ లో అత్యంత వేగంగా ఏడు వన్డే సెంచరీలు బాదిన తొలి క్రికెటర్ గానూ నిలిచాడు. వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 2,500 పరుగుల మైలు రాయిని అందుకున్న భారత క్రికెటర్‌గా గిల్ నిలిచాడు. గిల్ కేవలం 50 ఇన్నింగ్స్‌లలో ఈ రికార్డును అందుకున్నాడు. అంతకుముందు వన్డేల్లో అత్యంత వేగంగా 2500 పరుగులు సాధించిన బ్యాటర్ల జాబితాలో దక్షిణాఫ్రికా లెజెండరీ ప్లేయర్ హాషీమ్ ఆమ్లా అగ్రస్థానంలో నిలిచాడు. ఇప్పుడు అతడి రికార్డునే శుభమన్ గిల్ బ్రేక్ చేశాడు. గతంలో శ్రేయాస్ అయ్యర్, ధావన్ 59 ఇన్నింగ్స్‌లలో 2500 రన్స్ పూర్తి చేస్తే%ఔ% కేఎల్ రాహుల్-63 ఇన్నింగ్స్‌లలోనూ, కోహ్లీ, సిద్ధూ 64 ఇన్నింగ్స్‌లలోనూ ఈ ఘనతను అందుకున్నారు. మరోవైపు తన 50వ వన్డే మ్యాచ్‌లో సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా గిల్ చరిత్ర సృష్టించాడు. కాగా శుబ్‌మన్ గిల్ ఇప్పటివరకు 50 వన్డేలు ఆడి 60.83 సగటుతో 2535 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 7 సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ, 16 అర్ధశతకాలు ఉన్నాయి. మూడో వన్డేలో 51 బంతుల్లో అర్ధ శతకాన్ని బాదాడు గిల్. ఈ సిరీస్‌లో అతడికిది హ్యాట్రిక్ హాఫ్ సెంచరీ. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లోనూ హాఫ్ సెంచరీలు బాదిన ప్లేయర్ల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. గిల్ కన్నా ముందు దిలీప్ వెంగ్ సర్కార్ శ్రీకాంత్ , మహమ్మద్ అజారుద్దీన్ , ధోనీ, శ్రేయాస్ అయ్యర్ ,ఇషాన్ కిషన్ ఈ ఘతనకు అందుకున్నారు.

# పాత బాల్‌తో హర్షిత్ ఆట ప్రమాదకరం
## హర్షిత్ పెర్ఫామెన్స్‌పై మాజీ స్టార్ కీలక వ్యాఖ్యలు

ఇంగ్లాండ్‌తో తాజాగా జరిగిన సిరీస్‌లోనే వన్డేల్లోకి అరంగేట్రం చేశాడు యంగ్ బౌలర్ హర్షిత్ రాణా. తొలి ఆటలోనే బెస్ట్ పెర్ఫామెన్స్ ఇచ్చి అదరగొట్టాడు. దీంతో బుమ్రా స్థానంలో ఛాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌లో హర్షిత్ ఎంపిక చేసుకుంది మేనేజ్‌మెంట్. ఈ క్రమంలో అతడు సీనియర్ పేసర్ మహ్మద్ షమీతో కలిసి కొత్త బంతిని పంచుకోవాల్సి ఉంటుంది. అయితే, అతడు పాత బంతితో ప్రమాదకరంగా అనిపిస్తాడని, మొదటి స్పెల్‌లో మాత్రమే భారీగా పరుగులు ఇస్తున్నట్లు టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ అన్నాడు. అలాగే బుమ్రా ప్లేస్‌ను భర్తీ చేయడమనేది తేలికైన విషయం కాదని చెప్పుకొచ్చాడు. "కొత్త బంతితో హర్షిత్ బాగా పరుగులు ఇస్తున్నాడు. ఓపెనింగ్ స్పెల్‌లో కాస్త భిన్నమైన బౌలర్‌గానే అతడు కనిపిస్తున్నాడు. అయితే అతడు స్వింగ్ బౌలర్ కాదు. పిచ్‌పై బలంగా బంతిని విసిరే బౌలర్. అందుకే, బంతి పాతబడిన తర్వాతనే వికెట్లు తీయడం తనకు సులువైన పని . హార్దిక్ పాండ్యతోనూ మొదటి వన్డేలో కొత్త బంతితోనే బౌలింగ్ చేయించారు. అయితే రానున్న ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అదే పని చేస్తారా? అంటే కచ్చితంగా చెప్పలేం. రెండు లేదా మూడు ఓవర్లను నాణ్యంగా వేస్తేనే తనను కొనసాగించే అవకాశం ఉంటుంది. బుమ్రా ప్లేస్‌ను రాణాతో భర్తీ చేయడమనేది చాలా కష్టమైన పని. కొత్త బంతితో రాణా



ఎక్కువగా వికెట్లు తీయలేదు. అయితే, ఈ కేటగిరిలో అతడు కాస్త మెరుగైతే మాత్రం ఛాంపియన్స్ ట్రోఫీలో హర్షిత్‌ను ఎదుర్కోవడం ప్రత్యర్థులకు కష్టం అనే చెప్పాలి" అని పార్థివ్ పేర్కొన్నాడు. "గతంలో శ్రేయస్ షార్ట్ పిచ్ బంతులను ఆడటంలో చాలా ఇబ్బంది పడేవాడు. కానీ ఇప్పుడు మాత్రం ప్రతి బాల్‌ను సరిగ్గా అంచనా వేసి మరీ ఆడేందుకు ట్రై చేస్తున్నాడు. అటువంటి బంతిని విసిరినప్పుడు కాస్త వెనక్కి వెళ్లి మరీ ఆఫ్‌సైడ్ దిశగా కొట్టిన తీరు అద్భుతంగా అనిపించింది. ఏ బంతిని కూడా వదిలేద్దామని అనుకోలేదు. గతంలో చేసిన తప్పిదాలను రిపీట్ చేయకుండా బాగా ఆడాడు. షార్ట్ పిచ్ బంతులు వచ్చినప్పుడు లెగ్‌సైడ్ అడుగు వేయకుండానే క్రీజ్‌లోనే కాస్త వెనక్కి వెళ్లి మరీ ఆడేశాడు. తన గేమ్ కూడా చాలా బాగుంది. గతంతో పోలిస్తే అతడి బాడీ లాంగ్వేజ్ ఇప్పుడు కాస్త మెరుగ్గా అనిపించింది" అని మాజీ క్రికెటర్ సంజయ్ బంగార్ అన్నాడు.

# ఇద్దరు వికెట్ కీపర్లతో ఆడలేం
## కేఎల్ రాహులే ఫస్ట్ ఛాయిస్
## టీమ్ఇండియా హెడ్ కోచ్ గంభీర్

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ చివరి వన్డే సిరీస్‌లో అదరగొట్టింది. అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన ఆఖరి వన్డేలో 142 పరుగుల తేడాతో గెలిచి సిరీస్ 3- 0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇక భారత్ ఛాంపియన్స్ ట్రోఫీపై దృష్టి పెట్టింది. టైటిల్ ఫేవరెట్‌గా బరిలో దిగనుంది. ఈ క్రమంలో రెండు రోజుల్లో ఈ టోర్నీ కోసం భారత జట్టు దుబాయ్ వెళ్లనుంది. అయితే టీమ్ఇండియా తుది జట్టు ఎలా ఉండనుంది? అని అభిమానుల్లో ఆసక్తి కలిగిస్తోంది. ముఖ్యంగా వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గా యంగ్ సెన్సేషన్ రిషభ్ పంత్‌కు జట్టులో చోటు ఉంటుందా? లేదా ఇంగ్లాండ్ సిరీస్‌లో రాణించిన కేఎల్ రాహుల్‌ను బరిలోకి దించుతుందా? అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. దీనిపై టీమ్ఇండియా హెడ్ కోచ్ గంభీర్ క్లారిటీ ఇచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియాకు వికెట్ కీపర్‌గా కేఎల్ రాహులే ఫస్ట్ ఛాయిస్ అని గంభీర్ తెలిపాడు. 'కేఎల్ రాహుల్ ఇప్పుడు మా నంబర్ వన్ వికెట్ కీపర్. ఇప్పటికైతే ఇదే చెప్పగలను. రిషభ్ పంత్ ఏ క్షణంలోనైనా అవకాశం రావచ్చు. కేఎల్ రాహుల్ రాణిస్తున్నాడు. అయితే, ఒకే మ్యాచ్‌లో ఇద్దరు వికెట్ కీపర్ కమ్ బ్యాటర్లతో ఆడలేం. ఐదో స్థానంలోనే రాహుల్‌ను ఆడిస్తారా? అంటే అదీ కూడా స్పష్టంగా చెప్పలేం. ఏ ప్లేయర్ అయినా ఐదో స్థానంలో ఆడొచ్చు. ఆటగాడికన్నా జట్టు ప్రయోజనాలే ముఖ్యం. ఆ సమయంలో రికార్డులు చూడం. ఏ ఆటగాడు బాగా రాణించగలడో మాత్రమే చూస్తాం' అని గంభీర్ చెప్పుకొచ్చాడు. అలాగే ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు నుంచి టీమ్ఇండియా ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌ను తప్పించడాన్ని గంభీర్ సమర్థించుకున్నాడు. 'జైస్వాల్ బదులుగా వరుణ్ చక్రవర్తిని తీసుకున్నాం. దీనికి ఏకైక కారణం ఏమిటంటే బ్యాటర్ బదులుగా బౌలర్‌ను ఎంచుకున్నాం. జైస్వాల్‌కు ఇంకా చాలా భవిష్యత్ ఉంది. జట్టుకు 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపికచేయగలం' అని గంభీర్ అభిప్రాయపడ్డాడు.





# బుక్ మై షోలో తల మూవీ టికెట్ ను కొన్న కింగ్ నాగార్జున

## టీమ్ కు ఆల్ ద బెస్ట్ చెప్పిన అక్కినేని

దీపా ఆర్ట్స్ బ్యానర్ పై శ్రీనివాస్ గౌడ్ నిర్మాతగా అమ్మ రాజశేఖర్ దర్శకత్వం వహించిన సినిమా'తల'. ఈ చిత్రంతో అమ్మ రాజశేఖర్ తనయుడు అమ్మ రాగిన్ రాజ్ ఈ హీరోగా పరిచయం అవుతున్నాడు. అంకిత నస్కర్ హీరోయిన్. రోహిత్, ఎస్తేర్ నోరన్హ,ముక్కు అవినాష్, సత్యం రాజేష్, అజయ్, విజ్జి చంద్రశేఖర్, రాజీవ్ కనకాల, ఇంద్రజ ఇతర కీలక పాత్రల్లో నటించారు. శ్యామ్ కే నాయుడు సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి ధర్మతేజ సంగీత దర్శకుడు. తల సినిమా ఈ 14న విడుదల కాబోతోంది. ఇప్పటికే తలపై భారీ అంచనా లున్నాయి. ప్రమోషనల్ కంటెంట్ చూసిన వాళ్లంతా ప్రామిసింగ్ గా ఉందని మెచ్చుకుంటున్నారు.

ఇక తాజాగా కింగ్ నాగార్జున బుక్ మై షోలో ఈ మూవీ ఫస్ట్ టికెట్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఈ చిత్ర ట్రైలర్ ను చూసి చాలా మెచ్చుకున్నారు. రాగిన్ రాజ్ పెద్ద హీరో అవుతాడని ఆశీర్వ దించారు. అమ్మ రాజశేఖర్ డైరెక్షన్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉందని కితాబునిచ్చారు. అమ్మ రాజశేఖర్ తో తన మొదటి పరిచయాన్ని గుర్తు చేసుకుని ఈ సినిమా తప్పకుండా మంచి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ.. నిర్మాత శ్రీనివాస్ గౌడ్ కు ఆల్ ద బెస్ట్ చెప్పారు.

బుక్ మై షోలో నాగార్జున తల మూవీ ఫస్ట్ టికెట్ ను కొనడం ఈ సినిమా సాధించబో తోన్న పెద్ద విజయానికి చిహ్నం అని దర్శకుడు అమ్మ రాజశేఖర్ ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేశారు.


# రాక్షస టైటిల్ సాంగ్ లాంచ్..

## ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు రానున్న రాక్షస

కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం రాక్షస. ఈ చిత్రం ఫిబ్రవరి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ అదేరోజు విడుదలవుతోంది. . గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ రాక్షస తెలుగు రైట్స్ ను దక్కించుకు న్నారు. కంచి కామాక్షి కోల్ కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్ పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. "కాంతారా", "విరూపాక్ష" లాంటి థ్రిల్లర్స్ కు సూపర్ హిట్ సంగీతం అందించిన అజనీష్ లోక్ నాథ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. తాజాగా గురువారం ఈ మూవీ టైటిల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. సినిమా కాన్సెప్ట్ ను తెలియజే



సేలా సాగిన ఈ పాట అందర్నీ ఆకట్టుకుంటుంది. అజనీష్ లోక్ నాథ్ కంపోజ్ చేసిన ఈ పాటలో సౌండ్ ట్రాక్స్, బ్యాగ్రౌండ్ స్కోర్ హైలైట్ గా నిలుస్తున్నాయి. "మాయలో మాయకి చిక్కినాక.. దారిలో కానరాక చొచ్చుకెళ్లాక.. రూపమే అదృశ్యం అయ్యాక.. నా నీడే వెచ్చగా తగిలాక.. వెళ్లే దారిలో..తిరిగే సుడిగుండంలా మొత్తం అంతా మాయే.. కలయో నిజమో అసలేమీ తెలియదే.. భయంతో గట్టిగా పిలిచే నువ్వెవరే..రా రా రాక్షస" అంటూ సాగిన పాటకు ప్రేమ్ బి ఎస్ అర్థవంతమైన లిరిక్స్ ను అందించగా, సాయి చరణ్ వాయిస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ.." ప్రజ్వల్ దేవరాజ్ ఫస్ట్ లుక్ పోస్టర్ కు, ట్రైలర్ కు మంచి ఆదరణ దక్కింది. ఈరోజు విడుదల చేసిన పాట కూడా ప్రతి ఒక్కరూ బాగుందని చెబుతాన్నారు. ముఖ్యంగా "కాంతారా" ఫేం అజనీష్ లోక్ నాథ్ మ్యూజిక్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలుస్తుంది. ఆయన అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్పీరియన్స్ ను అందిస్తుంది. ఈ పాట తరహాలోనే సినిమా కూడా అందరూ ఇష్టపడేలా ఉంటుంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. బాగా ఈ చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కుతుందని నమ్మకం ఉంది" అని చెప్పారు. ఈ చిత్రంలో అరుణ్ రాథోడ్, శ్రీధర్, గౌతమ్, సోమశేఖర్, విహాన్ కృష్ణ తదితరులు నటిస్తున్నారు.



# ప్రభాస్ హను లో బాలీవుడ్ లెజెండ్ అనుపమ్ ఖేర్

మ్యాసీవ్ బ్లాక్‌బస్టర్స్ సలార్, కల్కి 2898 AD తర్వాత రెబెల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడితో ఓ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ కోసం కొలాబరేట్ అయ్యారు. ప్రముఖ పాన్-ఇండియా స్టూడియో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం లార్జర్ దెన్ లైఫ్ ఎలిమెంట్స్ తో విజువల్ వండర్ గా ఉండబోతోంది. లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఈ చిత్రంలో బాలీవుడ్ లెజెండ్ అనుపమ్ ఖేర్ చాలా ముఖ్యమైన పాత్ర కోసం ఎంపికయ్యారు. ఈ వార్తను ఆయన స్వయంగా షేర్ చేశారు. గొప్ప పాత్రలు చేయడంలో పేరుపొందిన అనుపమ్, ఈ సినిమా స్క్రిప్ట్‌ను "అద్భుతం" అని అన్నారు. ప్రభాస్‌తో స్క్రీన్ స్పేస్‌ను పంచుకోవడానికి ఉత్సాహంగా వున్నారు. దర్శకుడు హను రాఘవపూడి ప్రతిభను కూడా ఆయన ప్రశంసించారు. "అనౌన్స్‌మెంట్: #ఇండియన్ సినిమా బాహుబలి ప్రభాస్ తో నా 544వ చిత్రాన్ని ప్రకటించినందుకు ఆనందంగా ఉంది, #ఈ చిత్రానికి అద్భుతమైన ప్రతిభావంతులైన @హను రాఘవపూడి దర్శకత్వంవహిస్తున్నారు. @MythriOfficial అద్భుతంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రభాస్, హను రాఘవపూడి, మైత్రీ మూవీ మేకర్స్‌ల ఫస్ట్ కొలాబరేషన్. 1940 హిస్టారికల్ ఫిక్షన్ బ్యాక్ డ్రాప్ లో మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి పోరాటం చేసే ఓ యోధుడి కథగా ఉండబోతోంది. ఇమాన్వి ఈ చిత్రంలో ప్రభాస్ సరసన హీరోయిన్ గా నటిస్తుండగా, వెటరన్ యాక్టర్స్ మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అత్యున్నత నిర్మాణ విలువలు, ప్రపంచ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో హై బడ్జెట్‌తో నిర్మించనున్నారు. నవీన్ యెర్నేని , వై రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిమిస్తున్న ప్రాజెక్టు టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. సుదీప్ ఛటర్జీ ISC కెమెరామ్యాన్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. అనిల్ విలాస్ జాదవ్ ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తుండగా, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్.

# అద్భుతమైన కాన్సెప్ట్ తీసిన సినిమా 'నిదురించు జహాపన

## ఆడియన్స్ థియేటర్స్ కి వచ్చి సినిమాని ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను
## ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో హీరో ఆనంద్ వర్ధన్

ప్రేమించుకుందాం రా, సూర్యవంశం, మనసంతా నువ్వే లాంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో ప్రేక్షకులని అలరించిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్ ఆనంద్ వర్ధన్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ వర్ధన్ హీరోగా ప్రసన్న కుమార్ దేవరపల్లి దర్శకత్వంలో ఏఆర్ ఎంటర్ టైన్మెంట్స్, శ్రీజ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సామ్, వంశీ కృష్ణ వర్మ నిర్మిస్తున్న యూనిక్ ఎంటర్ టైనర్ 'నిదురించు జహాపన'. నవమి గయాక్, రోష్ని సాహోతా హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 14న ఈ మూవీ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రెస్ మీట్ లో హీరో ఆనంద్ వర్ధన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా మాకు చాలా స్పెషల్. ఈ సినిమాలో ఎంత గొప్ప కథ వుందో చేయడానికి కూడా అంత గొప్ప కథ వుంది. ప్రాణం పెట్టి ఈ సినిమా చేశాం. ఇది చాలా ఇంట్రస్టింగ్ జర్నీ. తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వాలని కొత్త కథ చెప్పాలనే లక్ష్యంతో చేసిన సినిమా. ఒక అద్భుతమైన కాన్సెప్ట్ మీరు చూస్తారని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. నేను ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో పెరిగాను. రెండు వందలమంది కలసి సినిమా చూడటం ఒక ఎమోషన్ నాకు. సినిమా అనేది అలాంటి ఎక్స్ పీరియన్స్. చిన్న సినిమాలకు ఆడియన్స్ రావడం తగ్గించారు. మీరు ఆదరిస్తేనే మేము అడుగు ముందరకి వేస్తాం. దయచేసిన అందరూ థియేటర్స్ కి వచ్చి సినిమా



చూడాలని కోరుతున్నాం. ఫెబ్రవరి 14న మా సినిమా రిలీజ్ కావడం మా టీం విజయం. వారి ప్రేమని మర్చిపోలేను. ఈ ప్రయాణంలో గొప్ప సపోర్ట్ ఇచ్చారు. అందరికీ థాంక్ యూ. ఈ సినిమా కథ మెయిన్ హైలెట్. ఒక లవ్ స్టోరీకి నిద్రకి ఏమిటి సబంధం అనేదే ఈ సినిమా. ఈ సినిమా లో మ్యూజిక్ సోల్. అనూప్ అద్భుతమైన ఆమ్ ఇచ్చారు. నాకు ఇంత మంచి కథాబలం వున్న సినిమా ఇచ్చిన డైరెక్టర్ గారికి, నిర్మాతలకు థాంక్ యూ. అందరూ థియేటర్స్ లో సినిమా చూడాలని కోరుకుంటు న్నాను'అన్నారు.

డైరెక్టర్ ప్రసన్న కుమార్ దేవరపల్లి మాట్లాడుతూ.. ముందుగా నా నిర్మాతలకు ధన్యవాదాలు. ఈ సినిమా మొత్తం నిద్ర చుట్టూ ఉటుంది. ఫెబ్రవరి 14న థియేటర్స్ లో వస్తుంది. అందరూ థియేటర్స్ లో ఎంజాయ్ చేయండి. ఈ సినిమా కోసం అందరం కష్టపడి పని చేశాం, అది మీకు బిగ్ స్క్రీన్ మీద కనిపిస్తుంది. కంటెంట్ నచ్చితే తప్పకుండా సపోర్ట్ చేయండి'అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ.. ఇది చాలా డిఫరెంట్ కథ.నిద్ర కాన్సెప్ట్ చుట్టూ కథ రన్ అవుతుంది. ప్రసన్న గారు ఆనంద చాలా హార్డ్ వర్క్ చేశారు. వారి కోసం ఈ సినిమా బాగా ఆడాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుం టున్నాను' అన్నారు. హీరోయిన్ రోష్ని సాహోతా మాట్లాడుతూ.. థియేటర్స్ లో రిలీజ్ అవుతున్న నా ఫస్ట్ సినిమా ఇది. ఇది గొప్ప లెర్నింగ్ ఎక్స్ పీరియన్స్. టీం అందరికీ థాంక్ యూ. మీ అందరు ఈ సినిమాని ఇష్టపడతారని భావిస్తున్నాను' అన్నారు.నిర్మాత సామ్ మాట్లాడుతూ.. ఆర్ ఎంటర్ టైన్మెంట్స్, శ్రీజ మూవీ మేకర్స్ బేనర్స్ కలసి ఈ సినిమా నిర్మించాం. తప్పకుండా మీ అందరికీ ఈ సినిమా నచుతుంది' అన్నారు. నిర్మాత వంశీ కృష్ణ వర్మ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. డైరెక్టర్ ప్రసన్న కుమార్, హీరో ఆనంద్ వర్ధన్, టీం అందరూ చాలా కష్టపడ్డారు, అనూప్ గారు చాలా మంచి మ్యూజిక్ అందించారు. సినిమా మీ అందరినీ అలరిస్తుంది' అన్నారు.

# అతడు నన్ను ఎంతో వేధించాడు

దక్షిణాది చిత్రపరిశ్రమలో కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. అచ్చ తెలుగు అమ్మాయి అయినప్పటికీ కోలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకున్న ముద్దుగుమ్మ. ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో తెలుగులో భారీ విజయాన్ని అందుకుంది. డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్ హీరోగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఐశ్వర్య తన సినీ కెరీర్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన తల్లి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని తెలిపింది. చిన్నతనంలోనే తన తండ్రి చనిపోయారని.. దీంతో అమ్మ ఒక్కరే ఎంతో కష్టపడి తమను పెంచిందని.. ఈ ప్రయాణంలో ఆమె మానసికంగా ఎన్నో ఇబ్బందులు పడిందని తెలిపింది. చిన్న వయసులోనే పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేశానని.. ఆ తర్వాత సినీరంగంలోకి అడుగుపెట్టినట్లు చెప్పుకొచ్చింది. రిలేషన్ షిప్ గురించి మాట్లాడుతూ.. లవ్ కంటే కూడా బ్రేకప్ అయినప్పుడు వచ్చే బాధ అంటే భయం. ప్రేమించే సమయం కంటే అది మిగిల్చిన బాధ నుంచి బయటకు రావడానికే ఎక్కువ సమయం తీసుకుంటాను. గతంలోనూ నేను రిలేషన్ లో ఉన్నానని తెలిపింది. సినిమాల్లోకి వచ్చిన కొత్తలో ఓ వ్యక్తిని ప్రేమించానని.. అతడు తనను ఎంతో వేధించాడని.. అంతకంటే ముందు కూడా అలాంటి ప్రేమనే చూశానని.. రిలేషన్ షిప్ లో ఎందుకు ఇలా జరుగుతుందని భయపడ్డానని.. ప్రస్తుతానికి ఎంతో సంతోషంగా ఉన్నట్లు చెప్పుకొచ్చింది.



# ఆయన నాకు దైవంతో సమానం

మెగాస్టార్ చిరంజీవి తనకు, తన కుటుంబానికి దైవంతో సమానం అని చెబుతోంది హీరోయిన్ ఊర్వశీ రౌతెల ఆయన మాకు ఏమీ కారు.. సినిమాలో నటించిన చిన్న పరిచయం అంతే. కానీ కష్టంలో ఎంతో అండగా నిలిచారు. అందుకే ఆయన్ను దైవంలా భావిస్తున్నామని, తమ బలానికి ఆయనొక లైట్ వ్హౌస్ లాంటి వారని



అంటోంది ఊర్వశీ. ఇంతకీ ఏం జరిగిందంటే. ఇటీవల ఊర్వశీ తల్లి మీను రౌతెల ఆస్పత్రి పాలైంది. ఆమె ఎడమ కాలిలో ఎముకలో ఇంట్రా ఆర్టిక్యూలర్ ఫ్రాక్చర్ అయింది. అదెంతో ప్రమాదకరమని వైద్యులు చెప్పగా ఊర్వశీ చిరంజీవిని సహాయం కోరింది. అందుకు స్పందించిన చిరంజీవి కోల్‌కత్తా అపోలో ఆస్పత్రి బృందంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చేశారు. డాక్టర్లు సర్జరీ చేయడంతో ఆమె ఆ సమస్య నుంచి గట్టెక్కింది. ఈ విషయమై తమ కుటుంబం చిరంజీవికి జీవిత కాలం రుణపడి ఉంటామని చెబుతోంది. "చిరంజీవిగారి సేవా కార్యక్రమాల గురించి ఎంతో విన్నాను. 'వాల్తేరు వీరయ్య' సాంగ్ షూటింగ్‌లో నేను ఆయన్ను ఎంతో గమనించాను. ఆపద అన్నవారికి నేను చూస్తుండగానే ఎంతో సాయం అందించారు. ఆ సాయం నా వరకూ కూడా వచ్చింది. అమ్మ ఎడమ కాలి ఎముకకు పెద్ద సమస్యే వచ్చింది. ట్రీట్‌మెంట్ విషయంలో ఎక్కడా సరైన సమాధానం దొరకలేదు. అప్పుడు చిరంజీవిగారి సాయం కోరాను. ఎంతో మొహమాటంగా అడిగాను.




# "కింగ్ డమ్" టీజర్ కు 29 మిలియన్ వ్యూస్

హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న "కింగ్ డమ్" సినిమా టీజర్ యూట్యూబ్ లో టాప్ లో ట్రెండ్ అవుతోంది. నిన్న సాయంత్రం రిలీజ్ అయిన ఈ టీజర్ ప్రేక్షకుల నుంచి హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది.24 గంటల్లో 29 మిలియన్ వ్యూస్ తో యూట్యూబ్ లో నెం.1 ప్లేస్ లో ఈ టీజర్ ట్రెండ్ అవుతోంది. "కింగ్ డమ్" సినిమా మీద ఆడియెన్స్ కు ఉన్న క్రేజ్ ను ఈ హ్యూజ్ రెస్పాన్స్ రిఫ్లెక్ట్ చేస్తోంది.

"కింగ్ డమ్" టీజర్ లో విజయ్ దేవరకొండ న్యూ లుక్, క్యారెక్టరైజేషన్, హై ఎండ్ పర్ ఫార్మెన్స్ హైలైట్ గా నిలుస్తున్నాయి. దీనికి తోడు ఎన్టీఆర్, సూర్య, రణ్ బీర్ ఇచ్చిన పవర్ ఫుల్ వాయిసెస్ "కింగ్ డమ్" టీజర్ కు అదనపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. యూట్యూబ్ తో పాటు అన్ని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో "కింగ్ డమ్" టీజర్ వైరల్ అవుతోంది. "కింగ్ డమ్" చిత్రాన్ని యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి రూపొందిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగవంశీ, సాయి సౌజన్య భారీ పాన్ ఇండియా చిత్రంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా మే 30న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

సోషల్ మీడియాలో సినీతారల చిన్ననాటి ఫోటోస్ తెగ వైరలవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో హీరోయిన్ చైల్డ్ హుడ్ పిక్ నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. పైన ఫోటోలో తన తండ్రితో కలిసి ఉన్న చిన్నారి ఎవరో తెలుసా.. ? తెలుగు సినీ పరిశ్రమలో నటిగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఎలాంటి ఫిల్మ్ బ్యాగ్రౌండ్ లేకుండానే సినిమాల్లోకి అడుగుపెట్టి సహజ నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస ఆఫర్స్ అందుకుంది. ఇప్పటివరకు ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది.



# బ్యాగ్రౌండ్ లేకున్నా... తనదైన శైలిలో సినిమాలు...

ఇటీవలే భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలోనూ కీలకపాత్ర పోషించింది. ఎలాంటి పాత్రలోనైనా అవలీలగా జీవించే అందమైన హీరోయిన్. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? తనే హీరోయిన్ అంజలి. ఏపీకి చెందిన ఈ అమ్మాయి.. జీవా నటించిన డేర్ సినిమాతో తెరంగేట్రం చేసింది. తర్వాత 2006లో ఫోటో సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. అయితే ఈ రెండు సినిమాలు అంజలికి అంతగా గుర్తింపు తీసుకురాలేదు. కానీ తమిళంలో సూపర్ హిట్ అయిన షాపింగ్ మాల్ సినిమాతో ఈ అమ్మడు క్రేజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఆ చిత్రాన్ని తెలుగులో డబ్ చేయగా.. అదే స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. డైరెక్టర్ మురుగదాస్ తెరకెక్కించిన జర్నీ సినిమాతో మరోసారి అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ రెండు సినిమాలు అంజలి కెరీర్ మలుపు తిప్పాయి. 2013లో వచ్చిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో కనిపించింది. అంజలి.. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించింది. గ్లామర్ షోలు కాకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంపిక చేసుకుంటూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అలాగే లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించిన అంజలి..

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756